RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 19 జూలై 2025 శనివారం | పేజీలు:12 | వెల రూ.2.00 | సంపుటి:21 | సంచిక:44

# సిద్దిపేట్ జిల్లాలో జర్నలిస్ట్‌లకు శిక్షణ తరగతులు

## అతిథులుగా మాజీ మంత్రి బీఆర్ఎస్ శాసన సభ్యులు

## టి. హరీష్ రావు,బీఆర్ఎస్ ఎమ్మెల్సి దేశపతి శ్రీనివాస్






**ప్రజాబలం స్టేట్‌బ్యూరో** సిద్దిపేట్‌జిల్లా కేంద్రమైన సిద్దిపేటలోని విపంచి ఆడిటోరియంలో, శుక్రవారం నాడు తెలంగాణ మీడియా అకాడమీ ఆధ్వర్యంలో జర్నలిస్ట్‌లకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులు విజయవంతంగా ప్రారంభం అయ్యాయి. ఈ కార్యక్రమాన్ని అకాడమీ చైర్మన్ కే. శ్రీనివాస్ రెడ్డి ప్రారంభించగా, కార్యక్రమానికి అతిథులుగా స్థానిక బీఆర్ఎస్ శాసన సభ్యులు, మాజీ మంత్రి టి. హరీష్ రావు, తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కే. విరాహత్ అలీ, స్థానిక బీఆర్ఎస్ ఎమ్మెల్సి దేశపతి శ్రీనివాస్, అకాడమీ కార్యదర్శి వెంకటేశ్వర్ రావులు పాల్గొన్నారు.

శిక్షణ తరగతుల కో-ఆర్డినేటర్ గా సీనియర్ జర్నలిస్ట్ కే. రంగాచారీ వ్యవహరించారు. మొదటి రోజు తరగతులకు సుప్రసిద్ధ పాత్రికేయులు ఆర్.దిలీప్ రెడ్డి (సమాచార హక్కు చట్టం మాజీ కమిషనర్), ఆర్.వి.రామారావు (విశాలాంధ్ర పత్రికా ఎడిటర్), మార్కండేయ (దిశ పత్రికా ఎడిటర్) లు ఉపన్యాసకులుగా గా హాజరయ్యారు. టీయూడబ్ల్యూజే రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు కే.రాజిరెడ్డి, సిద్దిపేట జిల్లా కార్యదర్శి అరుణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ ఏర్పాటు చేసిన ప్రభుత్వంలో పదవి పొంది నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ కార్యకర్తపై ఆడి చేసిన అనుక్షణం ముఖ్యమంత్రి పై అసత్య ఆరోపణలు చేస్తున్న ప్రతిపక్ష నాయకులతో కార్యక్రమాలు ని ర్వహించడాని కండిస్తున్న బద్దం సతీష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గోషామహల్ నియోజకవర్గం.



# అక్కడి సూర్యుడి ఇక్కడ పొడిచినా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి



వార్తా 2 లో



ప్రజాబలం

19 జూలై 2025 శనివారం

# గల్ఫ్ దేశాలలో ఘోష

పుట్టిన ఊరుతో మట్టి సంబంధం ఉంటుంది. పెరిగిన వాతావరణంలో అన్యోన్యత ఉంటుంది.. చుట్టుపక్కల వారితో అనుబంధం ఉంటుంది. ఇవన్నీ తెంచుకోవడం అంటే ఊపిరిని వదిలినట్టే.. మనదేశమే కాదు.. ఏ దేశాల్లో ఉన్న వారైనా సరే అంత సులువుగా ఈ బంధాలను వదులుకోలేరు.. అది అంత సులభం కూడా కాదు..ఉన్నత చదువులు చదివినప్పటికీ.. సరైన ఉద్యోగాలు రాక.. ఉద్యోగాల వల్ల వచ్చే వేతనాలు సరిపోక.. కుటుంబ అవసరాలు పెరిగిపోయి.. ఖర్చులు విపరీతం కావడంతో మనదేశంలో కేరళ రాష్ట్రానికి చెందిన కొందరు ఉద్యోగం కోసం.. మెరుగైన జీవితం కోసం.. సామాజికంగా హోదా కోసం.. గల్ఫ్ దేశాలకు వెళ్తున్నారు. కొందరైతే ఆఫ్రికా వంటి ఖండాలకు కూడా వెళ్తున్నారు.. మనదేశంలో గల్ఫ్ దేశాలకు వెళ్లే వారి కోసం ప్రత్యేకంగా ఒక కేంద్రం ఉందంటే అది కేరళ రాష్ట్రంలో మాత్రమే..కేరళ రాష్ట్రానికి చెందిన సినిమాలు మన దేశంతో సమాంతరంగా గల్ఫ్ దేశాలలో విడుదలవుతాయి.. మోహన్ లాల్, మమ్ముట్టి వంటి మలయాళ అగ్ర కథానాయకులు నుంచి మొదలు పెడితే చిన్న స్థాయి నటుల వరకు తమ సినిమాల ప్రమోషన్ల కోసం గల్ఫ్ దేశాలకు వెళ్లడం పరిపాటి. పైగా గల్ఫ్ దేశాలలో మలయాళీలు ఏకంగా సంఘాలు కూడా కొనసాగిస్తున్నారు. అక్కడ ఆలయాలు కూడా నిర్మిస్తున్నారు. ఇదంతా నాణేనికి ఒక కోణం మాత్రమే. మరో కోణంలో నిమిష లాంటి ఘటనలు కనిపిస్తూనే ఉంటాయి. అరదుగా మాత్రమే ఇటువంటి దారుణాలలో చిక్కుకున్నవారు బయటపడతారు. మిగతా మంది అక్కడ చట్టాలకు బలవుతుంటారు..కేరళ నుంచి ఎక్కువగా నర్సింగ్, నిర్మాణరంగం లో పనిచేయడానికి వెళుతుంటారు.. గల్ఫ్ దేశాలలో చట్టాలు చాలా విచిత్రంగా ఉంటాయి. అదే సమయంలో కఠినంగా కూడా ఉంటాయి. మన ప్రమేయం లేకపోయినప్పటికీ ఏదైనా జరిగితే దోషులుగా చిత్రీకరిస్తారు. పైగా అక్కడ మనకంటూ ఎవరూ ఉండకపోవడం వల్ల బాధను వినేవాడు ఉండడు.. అక్కడ న్యాయస్థానాలు కూడా పోలీసులు చెప్పింది గుడ్డిగా వింటాయి. మరో మాటకు తావు లేకుండా మరణశిక్షనే విధిస్తుంటాయి. ఇండియన్స్ అంటే అక్కడివారికి ఉండే చులకన భావం కూడా ఒక కారణం. అందువల్లే గల్ఫ్ దేశాలలో మనవాళ్లు చాలా ఇబ్బందికరమైన జీవితాన్ని గడుపుతుంటారు.అంత ఇబ్బందులు పడుకుంటూ అక్కడ ఉండడానికి ప్రధాన కారణం.. మన వాళ్ళ ఆర్థిక పరిస్థితులు స్వదేశంలో బాగో లేకపోవడమే.. పైగా అక్కడి కరెన్సీ కి విలువ ఎక్కువగా ఉంటుంది. స్వదేశంలో ఆర్థిక కష్టాలు.. కుటుంబ నిర్వహణ.. సామాజిక హోదా.. ఆర్థిక స్థిరత్వాన్ని సంపాదించడం.. ఇలాంటి అనేక కారణాలతో చాలామంది గల్ఫ్ దేశాలకు వెళుతుంటారు.. అక్కడ కరెన్సీకి విలువ అధికంగా ఉండడం.. ఉపాధి అవకాశాలు మెండుగా ఉండడం వల్ల కేరళ వాసులు గల్ఫ్ దేశాలకు ప్రయాణం సాగిస్తుంటారు.గల్ఫ్ దేశాలలో చెప్పుకున్నంత స్థాయిలో అవకాశాలు ఉండవు. అక్కడ నిబంధనలు, చట్టాలు అత్యంత దారుణంగా ఉంటాయి. అక్కడ ప్రభుత్వాలు వేసే శిక్షలు కూడా అదే స్థాయిలో ఉంటాయి.. మన ప్రమేయం లేకుండా జరిగిన ప్రమాదాలైనప్పటికీ దోషులుగానే చిత్రీకరిస్తారు. భారత దౌత్య విభాగం రంగ ప్రవేశం చేసేదాకా బయట ప్రపంచానికి ఈ విషయాలను చెప్పరు. పైగా జైళ్లల్లో అత్యంత కఠినంగా వ్యవహరిస్తుంటారు.. ఇవన్నీ కూడా సగటు భారతీయులను తీవ్రమైన ఇబ్బందులకు గురిచేస్తుంటాయి.. అన్ని ఇబ్బందులు పడుతూ కూడా మన వాళ్లు అక్కడ ఉండడానికి ప్రధాన కారణం సమస్యలే.ఇండియాలో అంతగా అవకాశాలు లేకపోవడం.. ఉన్న అవకాశాలలో వేతనాలు తక్కువగా ఉండడం.. కుటుంబ అవసరాలు విపరీతంగా ఉండడం.. ఇవన్నీ కూడా భారతీయులను గల్ఫ్ దేశాల నుంచి తిరిగి రానివ్వకుండా చేస్తున్నాయి.. నిమిష ప్రియ లాంటి ఉదంతాలు వెలుగులోకి వచ్చినప్పటికీ అరదుగా మాత్రమే ఉన్నత స్థాయిలో స్పందనలు ఉంటున్నాయి. అది కూడా అంతగా పరిష్కార మార్గాన్ని చూపడం లేదు.నిమిష ప్రియ ఉదంతాన్నే పరిశీలనకు తీసుకుంటే.. క్షమా ధనాన్ని ఇస్తామని చెప్పినప్పటికీ బాధిత కుటుంబ సభ్యులు ఒప్పుకోవడం లేదు. మరణ శిక్షణ విధించాలని పట్టుబడుతున్నారు. వాస్తవానికి నిమిష ప్రియ తాను వెళ్లిన దేశంలో క్లినిక్ ఏర్పాటు చేసింది. దాని భాగస్వామ్య వ్యవహరించిన యెమెన్ దేశపు వ్యక్తి ఆమెను ఇబ్బంది పెట్టసాగాడు. గత్యంతరం లేక ఆమె మత్తు ఇంజక్షన్ వేసి అతడి నుంచి తప్పించుకుంది. ఒకవేళ ఆమె గనుక ఆ చర్యకు పాల్పడకపోతే ఏమి ఉండేదో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అయితే ఆమె తన స్వీయ రక్షణా ర్థం చేసిన పనిని అక్కడి ప్రభుత్వం తప్పుగా భావిస్తోంది. పోలీసులు కూడా ఆమెను నిర్బంధంలోకి తీసుకొని దోషిగా చిత్రీకరించారు.. అక్కడి కోర్టు కూడా ఆమెకు మరణ దండన విధించింది.వాస్తవానికి గల్ఫ్ దేశాలలో చట్టాలు అక్కడి ప్రజలకు అనుకూలంగా ఉంటాయి. అక్కడ వారు తప్పు చేసినప్పటికీ రక్షించడానికి అనేక వ్యవస్థలు అండగా ఉంటాయి.యెమెన్‌లో భారతీయ నర్సు నిమిష ప్రియ మరణ శిక్ష వాయిదా పడినట్లు వార్తలు వచ్చిన తర్వాత.. 94 ఏళ్ల మతగురువు, గ్రాండ్ ముఫ్తీ ఏ.పీ అబూబకర్ ముస్లియార్ గురించి మీడియాలో పెద్ద ఎత్తున చర్చ జరుగుతోంది.యెమెన్‌కు చెందిన తలాల్ అబ్దో మహదీ హత్య కేసులో నిమిష ప్రియకు మరణ శిక్ష పడింది. ఈ శిక్ష నుంచి నిమిష ప్రియను కాపాడాలంటే.. మహదీ కుటుంబం ఇచ్చే క్షమాభిక్షే అత్యంత కీలకం.కేరళలో అత్యంత గౌరవప్రదమైన, పలుకుబడి ఉన్న ముస్లిం మతనాయకుడు అబూబకర్ ముస్లియార్ నిమిష ప్రియ కేసు గురించి జులై 14న యెమెన్‌లోని కొందరు షేక్‌లతో మాట్లాడినట్లు నిమిష ప్రియను కాపాడేందుకు ప్రయత్నిస్తున్న సేవ్ నిమిష ప్రియ ఇంటర్ యాక్షన్ కౌన్సిల్ క్యాంపెయిన్ తెలిపింది." సేవ్ నిమిష ప్రియ ఇంటర్నేషనల్ యాక్షన్ కౌన్సిల్ సభ్యులు గ్రాండ్ ముఫ్తీని కలిసి మాట్లాడారు. ఆ తర్వాత, ఆయన యెమెన్‌లోని కొందరు పలుకబడి గల షేక్‌లతో మాట్లాడారు." అని యాక్షన్ కౌన్సిల్ సభ్యుడు, సుప్రీంకోర్టు న్యాయవాది సుభాష్ చంద్ర బీబీసీకి చెప్పారు. మృతుడి బంధువులతో సహా అక్కడ పలుకుబడి ఉన్న వ్యక్తులతో సమావేశం జరిగినట్లు తమకు తెలిసిందని చంద్ర తెలిపారు.జులై 16న నిమిష ప్రియకు మరణ శిక్ష అమలు చేయాల్సి ఉంది. దానికి 48 గంటల ముందు ముస్లియార్ జోక్యం చేసుకోవడంతో, తలాల్ అబ్దో మహదీ కుటుంబంతో చర్చలు జరిపేందుకు సాధ్యమైంది. కానీ ఇతర దేశస్తులు ముఖ్యంగా భారతీయుల విషయంలో అక్కడి ప్రభుత్వాలు, అధికారులు దారుణంగా వ్యవహరిస్తారని అనేక ఉదంతాలు తెలియజేశాయి.. నిమిషప్రియ ఉదంతం నేపథ్యంలో ఓ ప్రఖ్యాత ఆంగ్ల పత్రికకు తిరువనంతపురం పార్లమెంట్ సభ్యుడు శశిధరూర్ ఒక సంపాదకీయ వ్యాసం రాశారు.. అందులో గల్ఫ్ దేశాలలో ఉండే బాధలను ఆయన ఏ కరువు పెట్టారు. ఒక పార్లమెంటు సభ్యుడు ఆ స్థాయిలో స్పందించి రాశాడు అంటే.. ఆ దేశాలలో పరిస్థితి ఎలా ఉంటుందో అర్థం చేసుకోవచ్చు.

# అక్కడి సూర్యుడి ఇక్కడ పొడిచినా ప్రాజెక్టులను పూర్తి చేస్తాం

## ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూలు జిల్లా ప్రజాబలం ప్రతినిధి:**తెలంగాణలో అత్యంత కీలకమైన పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకంతో పాటు డిండి, కల్వకుర్తి, భీమా, నెట్టెంపాడు, కోయిల్ సాగర్ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆంధ్రప్రదేశ్ కు విజ్ఞప్తి చేశారు. "తెలంగాణ ప్రాజెక్టులను అడ్డుకోవద్దని విజ్ఞప్తి చేస్తున్నాం. సహకరించాలని కోరుతున్నాం. మా విజ్ఞప్తులను వినకపోతే పోరాటం చేసి సాధించుకుంటాం. నాయకత్వం వహించే బాధ్యత నేను తీసుకుంటా.." అని స్పష్టం చేశారు.

ఉమ్మడి రాష్ట్రం ఉన్నప్పుడు పాలమూరును దత్తత తీసుకున్న నారా చంద్రబాబు నాయుడు కి ఇప్పుడు రెండు రాష్ట్రాలు సమంగా, తెలుగు వారు అభివృద్ధి సాధించాలన్న ఆలోచనే నిజమైతే రోజుకు 3 టీఎంసీల నీటిని తరలించే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టును రద్దు చేయాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు.

నాగర్‌కర్నూలు జిల్లా కొల్లపూర్, జటప్రోలులో ప్రతిపాదిత యంగ్ ఇండియా రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణానికి ముఖ్యమంత్రి శంకుస్థాపన చేశారు. ముందుగా అక్కడ మదనగోపాల స్వామి వారి ఆలయం చేరుకుని స్వామి వారి ఆశీర్వాదం తీసుకున్నారు.

రెసిడెన్షియల్ స్కూల్ శంకుస్థాపన అనంతరం, మంత్రులు దామోదర రాజనర్సింహ , జూపల్లి కృష్ణా రావు , వాకిటి శ్రీహరి , ఎంపీ మల్లు రవి , ఉమ్మడి జిల్లాకు చెందిన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజా ప్రతినిధులు సమక్షంలో జరిగిన "ప్రజా పాలన ప్రగతి బాట" బహిరంగ సభలో ముఖ్యమంత్రి ప్రసంగించారు.

రాష్ట్రంలోని ప్రతిపాదిత నీటి పారుదల ప్రాజెక్టులు, మహిళాభ్యున్నతికి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ఉద్యోగ నియామకాల వంటి అంశాలను రేవంత్ రెడ్డి ప్రధానంగా ప్రస్తావించారు. తెలంగాణ చేపట్టిన ప్రాజెక్టులను అడ్డుకోవద్దని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు కి విజ్ఞప్తి చేస్తూనే అడ్డుపడితే పోరాటం చేస్తామని స్పష్టం చేశారు.

"మా ప్రాజెక్టులను అడ్డుకోవద్దు. అక్కడి సూర్యుడి ఇక్కడ పొడిచినా ప్రాజెక్టులను పూర్తి చేసే బాధ్యత తీసుకుంటాం. పాలమూరు వలసల జిల్లా కాదు. పరిపాలన అందించే జిల్లాగా నిరూపిస్తాం. చంద్రబాబు నాయుడు కి మా విజ్ఞప్తి. వారు బాధ్యతగా వ్యవహరించాలి. సహకరించి ఉదారతను చాటుకోవాలి.

పాలమూరు – రంగారెడ్డి, డిండి, కల్వకుర్తి, భీమా కోయిల్ సాగర్, నెట్టెంపాడు అన్ని సాగునీటి ప్రాజెక్టుల భూ సేకరణ ప్రక్రియను ఈ ఏడాది డిసెంబర్ 9 నాటికి పూర్తి చేసి అందరికీ నష్ట పరిహారం చెల్లిస్తాం. రాబోయే రెండేండ్లలో ప్రాజెక్టులను పూర్తి చేయాలని లక్ష్యంగా పని చేస్తాం. అలాగే, తుమ్మిడిహెట్టి నుంచి వికారాబాద్, తాండూరు, చేవెళ్ల వరకు నీరు తీసుకొచ్చే బాధ్యతను తీసుకుంటాం.

అధికారం చేపట్టిన మొదటి సంవత్సరంలోనే 60 వేల ఉద్యోగాలు భర్తీ చేశాం. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు దేశంలోనే ఎస్సీ ఉప కులాల వర్గీకరణ పూర్తి చేసిన మొదటి రాష్ట్రం తెలంగాణ. ఎస్సీ ఉపకులాలకు నష్టం వాటిల్లకూడదని వర్గీకరణ ప్రక్రియ పూర్తయ్యాక భర్తీ చేయాలన్న ఉద్దేశంతో కొంతకాలం ఆపి ఇప్పుడు పూర్తి చేయబోతున్నాం.

ప్రజా ప్రభుత్వం అధికారం చేపట్టి రెండున్నర సంవత్సరాల కాలం పూర్తయ్యే లోపు మరో 40 వేల ఉద్యోగాలను భర్తీ చేస్తాం. మొత్తంగా లక్ష ఉద్యోగాలను భర్తీ చేసి దేశానికే ఆదర్శంగా, తెలంగాణ మాడల్ ను ఆవిష్కరిస్తాం. విదేశీ పర్యటనల సందర్భంగా దాదాపు 3 లక్షల కోట్ల మేరకు పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా ప్రైవేటు రంగంలో లక్ష ఉద్యోగావకాశాలు కల్పించాం.

అధికారం చేపట్టిన 18 నెలల కాలంలో దేశంలో ఏ రాష్ట్రం చేయలేనన్ని సంక్షేమ పథకాలు మహిళలకు అందించాం. మహిళలను చైతన్యవంతులను చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి దిశగా నడిపించాలని లక్ష్యంగా నిర్దేశించాం. తెలంగాణ 2035 నాటికి 1 ట్రిలియన్ డాలర్ ఆర్థిక శక్తిగా ఎదగాలంటే రాష్ట్రంలో కోటి మంది ఆడబిడ్డలను కోటీశ్వరులను చేయాలని సంకల్పించాం.."

వెనుకబడిన ప్రాంతమైన కొల్లాపూర్ అభివృద్ధికి సంబంధించి మంత్రి జూపల్లి విజ్ఞప్తులపై సమీక్షించి అవసరమైన నిర్ణయాలు తీసుకోవాలని జిల్లా ఇంచార్జీ మంత్రి దామోదర రాజనర్సింహ కి సూచించారు.

ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాల కింద 344 కోట్ల రూపాయల చెక్కును అందించారు. అలాగే బ్యాంక్ లింకేజీ, వడ్డీ లేని రుణాలు, ప్రమాద బీమా, లోన్ బీమాలకు సంబంధించిన చెక్కులను అందజేశారు. పలువురు లబ్దిదారులకు ఆహార భద్రత (రేషన్ కార్డులు) కార్డులను అందించారు.

# సమాచార భవన్ కార్యాలయంలో ఘనంగా బోనాల ఉత్సవాలు







హైదరాబాద్, జూలై 18 : సమాచార పౌర సంబంధాల శాఖ సమాచార భవన్ మాసబ్ ట్యాంక్ లో బోనాల ఉత్సవాలు శుక్రవారం ఘనంగా జరిగాయి. సమాచార శాఖ ఉద్యోగుల కల్చరల్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉత్సవ ఊరేగింపులు, బోనాల సమర్పణ తదితర కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. సమాచార భవన్ (FDC Complex) కార్యాలయ ప్రాంగణంలో ఉన్న శ్రీ కనకదుర్గ అమ్మవారి దేవాలయంలో బోనాల సంబరాలు జరిగాయి.

సమాచార శాఖ ప్రత్యేక కమీషనర్ శ్రీమతి సి.హెచ్.ప్రియాంక ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తదనంతరం ఊరేగింపులో డప్పు విన్యాసాలు, పోతరాజుల ప్రదర్శనలతో పలు కళారూపాలకు చెందిన కళాకారులు పాల్గొన్నారు. ఈ ఉత్సవాలలో సమాచార శాఖ సంచాలకులు ఎల్.ఎల్.ఆర్. కిషోర్ బాబు, అదనపు సంచాలకులు డి.ఎస్.జగన్, జాయింట్ డైరెక్టర్లు డి.శ్రీనివాస్, కె.వెంకటరమణ, సమాచార శాఖ మాజీ డైరెక్టర్ సుభాష్ గౌడ్, CIE రాధాకిషన్, డిప్యూటి డైరెక్టర్లు యం.మధుసూధన్, సి.రాజారెడ్డి, జి.ప్రసాద్ రావు, కె.వి.సురేష్, RIE జయ రామ్మూర్తి, సహాయ సంచాలకులు ప్రణీత్ కుమార్, సత్యనారాయణ రెడ్డి, బిమల్ దేవ్, Dy.I.E నర్సింహా గౌడ్, అకౌంట్స్ ఆఫీసర్లు పద్మ, హేమ, TNGOs నాయకులు అనిల్, జితేందర్ , దుర్గప్రసాద్ తదితరులు హాజరయ్యారు.

# గురుకుల విద్యార్థుల విషయంలో నిర్లక్ష్యం వహిస్తే సహించం

## – మంత్రి పొన్నం ప్రభాకర్ జూమ్ సమావేశం..



ఇటీవల గురుకులాల్లో జరుగుతున్న వరుస సంఘటన లపై మంత్రి పొన్నం ప్రభాకర్ విచారం వ్యక్తం చేశారు.

ప్రిన్సిపాల్ లు ,టీచర్ లు పిల్లలపై ఎప్పటికప్పుడు పర్యవేక్షణ చేయాలి

ఏదైనా సంఘటన జరిగినప్పుడు పై అధికారుల దృష్టికీ తీసుకురావాలి

పిల్లలకు నాణ్యమైన ఆహారం అందించడం లో రాజీపడద్దు..ఎవరైనా నిర్లక్ష్యం వహిస్తే కటిన చర్యలు తప్పవు

పిల్లలకు పోషకాలతో పౌష్టికాహారం అందించడంలో ప్రభుత్వం మెస్ చార్జీలు పెంచింది..మెనూ ప్రకారం విద్యార్థులకు భోజనం అందించాలి.

పాఠశాలలో శుభ్రత పాటించాలి..

విద్యార్థులకు ఎప్పటికప్పుడు వైద్య పరీక్షలు నిర్వహించాలి

గురుకులాల్లో ఏ సంఘటన జరిగిన అధికారులదే బాధ్యత ..

ప్రతి స్కూల్లో తప్పనిసరిగా ఫుడ్ సేఫ్టీ కమిటీలను ఏర్పాటు చేయాలి. ఇందులో విద్యార్థులు టీచర్లు ప్రిన్సిపల్ సభ్యులుగా ఉండాలి. ఈ కమిటీ సభ్యులు ఆహారాన్ని రుచి చూసిన తర్వాతే పిల్లలకు వడ్డించాలి.

విద్యార్థులకు సంబంధించి అన్ని రకాల పరిశుభ్రత ప్రమాణాలు పాటించాలి.

నైటీడ్యూటీ చేసే ఉపాధ్యాయులు స్కూల్లో విద్యార్థులందరికీ అందుబాటులో ఉండాలి. స్కూల్ పరిసరాలు అన్నీ కూడా పర్యవేక్షించాలి.

విద్యార్థులకు ఏదైనా అనారోగ్యం కలిగినప్పుడు వారికి ఇచ్చే మందులను ఒకటికి రెండుసార్లు ఎం ఎన్ ఎం పరిశీలించాలి. అవసరమైన మందులు మాత్రమే విద్యార్థులకు ఇవ్వాలి.

విద్యార్థులకు అందించే భోజనం తయారుచేయడంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. పరిసరాలు పరిశుభ్రంగా ఉండేలా చర్యలు తీసుకోవాలి. ఆహార పదార్థాలను నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ విద్యార్థులకు అందించాలి.

వర్షాకాలాన్ని దృష్టిలో ఉంచుకొని దోమలు రాకుండా అన్ని హాస్టల్స్ కి నెట్ ఏర్పాటు చేయాలి. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి.

– అకాడమి క్యాలెండర్ ను కచ్చితంగా పాటిస్తూ పదోతరగతి, ఇంటర్ లో మెరుగైన ఫలితాలు సాధించడానికి ఇప్పటినుంచే ఉపాధ్యాయులు ప్రణాళికలు సిద్ధం చేయాలి.

– చాలా విద్యాసంస్థలు ప్రైవేట్ బిల్డింగ్ లోనే ఉన్నాయి కాబట్టి వాటి నాణ్యతను ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలి.

ఈ జూమ్ మీటింగ్ లో బీసీ సంక్షేమ శాఖ సెక్రటరీ శ్రీధర్, ఎంజేపి గురుకుల సొసైటీ కార్యదర్శి సైదులు , జాయింట్ సెక్రెటరీ తిరుపతి, అన్నీ జిల్లాలో ఆర్ సి వో లు, గురుకులాల ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

# అమరావతి రోడ్డులో హైటెక్ సిటీ

అమరావతి, జూలై 18, ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం టాటా సన్స్ ఛైర్మన్ చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ కీలక సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీ ఏర్పాటు చేయాలని, కృత్రిమ మేధ, సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖ, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు, మెడిసిటీలను అభివృద్ధి చేయాలని పేర్కొంది. ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్, టూరిజం రంగాలపై దృష్టి సారించాలని తెలిపింది. పెట్టుబడులకు రాష్ట్రంలో అనేక అవకాశాలున్నాయని టాస్క్ ఫోర్స్ అభిప్రాయపడింది.ఆంధ్రప్రదేశ్‌లో కూడా హైటెక్ సిటీ ఏర్పాటు అంశంపై మరోసారి తెరపైకి వచ్చింది. రాష్ట్ర ప్రభుత్వం 'స్వర్ణాంధ్ర ప్రదేశ్-2047' లక్ష్యసాధన కోసం దేశంలో అగ్రశ్రేణి పారిశ్రామిక దిగ్గజాలతో టాస్క్‌ఫోర్స్ ఏర్పాటైన సంగతి తెలిసిందే. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ఆర్థికాభివృద్ధి కోసం ఒక టాస్క్‌ఫోర్స్ కొన్ని సిఫార్సులు చేసింది. అమరావతి రింగ్ రోడ్డులో హైటెక్ సిటీని ఏర్పాటు చేయాలని సూచించింది. కృత్రిమ మేధ (ఏఐ), సెమీ కండక్టర్ల వంటి అత్యాధునిక పరిశ్రమలను అభివృద్ధి చేయాలని సూచనలు చేసింది. టాటా సన్స్ ఎగ్జిక్యూటివ్ ఛైర్మన్ ఎన్.చంద్రశేఖరన్ నేతృత్వంలోని టాస్క్‌ఫోర్స్ ఈ నివేదికను రూపొందించగా.. ఢిల్లీలో విడుదల చేశారు. టాస్క్‌ఫోర్స్ 360 పేజీల నివేదికను తయారు చేసింది.ఎలక్ట్రానిక్స్, సెమీకండక్టర్స్, డ్రోన్స్ రంగాలపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని తెలిపింది. తిరుపతి జిల్లాలోని 'శ్రీ సిటీ' తరహాలో ఇతర ప్రాంతాల్లో కూడా అభివృద్ధి చేయాలని సూచించింది. విశాఖపట్నం, అనంతపురం, తిరుపతిలో ఐటీ పార్కులు ఏర్పాటు చేయాలని పేర్కొంది. పరిశోధన సంస్థలకు ప్రత్యేక రాయితీలు ఇవ్వాలని సిఫారసు చేసింది. అమరావతి చుట్టుపక్కల మెడిసిటీని అభివృద్ధి చేయాలని కూడా తెలిపింది. రాష్ట్రంలోని జిల్లాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచనలు చేసింది. విశాఖపట్నం, ఎన్టీఆర్, తిరుపతి వంటి జిల్లాల్లో ఫుడ్ ప్రాసెసింగ్, టూరిజం వంటి రంగాలపై దృష్టి పెట్టాలని సూచించారు.ఎలక్ట్రానిక్స్, ఆటోమోటివ్ అంటే ఎలక్ట్రానిక్ వస్తువులు, వాహనాలు తయారు చేసే పరిశ్రమలు.. వీటితో పాటు బ్లూ ఎకానమీ, రోబోటిక్స్, లైఫ్ సైన్సెస్, డేటా సెంటర్లు, లాజిస్టిక్స్, ఏఐ వంటి వాటిపై కూడా దృష్టి పెట్టాల్సి ఉంటుందని సూచనలు చేశారు. థీమ్ ఆధారిత పర్యాటకాన్ని అభివృద్ధి చేయడం.. నైపుణ్యాభివృద్ధి కూడా అవసరమన్నారు. పరిశ్రమల సమస్యలను పరిష్కరించడానికి ఒక ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేయాలంటున్నారు. చంద్రబాబు ప్రతిపాదించిన పీ4 విధానం రాష్ట్ర అభివృద్ధికి చాలా ఉపయోగపడుతుందని.. ఇలాంటి మంచి ఆలోచనలను రాష్ట్రం వెంటనే తీసుకోవాల్నారు.'ఆంధ్రప్రదేశ్ మెడికల్ టెక్నాలజీ జోన్ (ఏఎంటీజెడ్) ఆలోచనను ముందుకు తీసుకెళ్లాలి. లైఫ్‌సైన్సెస్, టెక్నాలజీ రంగాల్లో మంచి అవకాశాలను అందుకోవడానికి ప్రపంచ స్థాయి సెంటర్స్ ఆఫ్ ఎక్సలెన్స్‌ను ఏర్పాటు చేయాలి. సెమీకండక్టర్లు, ఫ్యాబ్స్, డిస్‌ప్లే యూనిట్‌లు, ఎనర్జీ స్టోరేజ్, సోలార్ సెల్స్ వంటి ఆధునిక ఎలక్ట్రానిక్ వస్తువుల తయారీ పరిశ్రమలను నెలకొల్పడంపై శ్రద్ధ పెట్టాలి. అప్పులు అభివృద్ధికి అడ్డు రాకుండా చూసుకోవాలి. ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులకు అనేక అవకాశాలు ఉన్నాయి. వ్యవసాయం, ఎలక్ట్రానిక్స్, జీవశాస్త్ర సాంకేతికత, లాజిస్టిక్స్, ఏరోస్పేస్, డిఫెన్స్, నీలి ఆర్థిక వ్యవస్థ వంటి రంగాల్లో పెట్టుబడులు పెట్టవచ్చు' అంటున్నారు. మరి ఏపీ ప్రభుత్వం హైటెక్ సిటీ ఏర్పాటు సూచనపై ఎలా స్పందిస్తుందన్నది చూడాలి.

# గ్రీన్ సిగ్నల్ కోసం వెయిటింగ్

విజయవాడ, జూలై 18, తెలుగుదేశం పార్టీ ఫుల్లు ప్యాకప్ అయింది. వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గాల సంఖ్య పెరుగుతున్నాయి. ప్రస్తుతం ఉన్న 175 నియోజకవర్గాల స్థానంలో 225 నియోజకవర్గాలకు చేరుకుంటాయి. అంటే దాదాపు యాభై నియోజకవర్గాలు పెరుగుతాయి. కానీ తెలుగుదేశం పార్టీని చూస్తే హౌస్ ఫుల్ అయింది. సైకిల్ ఎక్కినా ప్రయోజనం లేదు. ఇప్పటికే ఓడిపోయి కొందరు.. టిక్కెట్ రాక మరికొందరు వచ్చే ఎన్నికల్లోనైనా నియోజకవర్గాల సంఖ్య పెరగడంతో తమకు టిక్కెట్ దక్కుతుందేమోనన్న ఆశతో ఉన్నారు. దీనికి తోడు తెలుగుదేశం పార్టీలో కొత్త తరం వచ్చేస్తుంది. అంతేకాకుండా అనేక సమీకరణాలను తీసుకుని చంద్రబాబు టిక్కెట్ ఇచ్చే వీలుంది. చివర వరకూ టిక్కెట్ దక్కడం కష్టమే.. గత ఎన్నికల్లో సీనియర్ నేతలకు కూడా టిక్కెట్లు దక్కలేదు. దేవినేని ఉమ, జవహర్ లాంటి వాళ్లకే టిక్కెట్లు దక్కలేదు. ఇక్కడ కేవలం విధేయత మాత్రమే కారణం కాదన్నది తెలుగుదేశం పార్టీ నేతలకు అర్థమయింది. అక్కడ చివరి నిమిషంలో ఆర్థికంగా బలమైన వారు, ఎన్ఆర్ఐలు, సామాజికవర్గాల సమీకరణాలతో టిక్కెట్లు సొంతం చేసుకుంటారని గత ఎన్నికల సమయంలోనే స్పష్టమయింది. దీంతో జనసేన అయితే తమకు సేఫ్ ప్లేస్ అని చాలా మంది నమ్ముతున్నారట. ఎక్కువ మంది టీడీపీ, బీజేపీ నేతలు ఇప్పుడు జనసేన వైపు చూస్తున్నారట. వైసీపీ నేతలు ఎలాగూ చూస్తారు. కానీ కూటమి పార్టీలోని మిత్రపక్షాల నేతలే జనసేన వైపు చూస్తున్నారని సమాచారం. జనసేన పార్టీ అయితే రెండు అడ్వాంటేజీలున్నాయి. ఒకటి ఖచ్చితంగా తాము కోరుకున్న చోట టిక్కెట్ దక్కుతుంది. అక్కడ టీడీపీ నుంచి బలమైన నేత ఉన్నప్పటికీ పొత్తులో భాగంగా టిక్కెట్ పొందే వీలుందని అంచనా వేస్తున్నారు. గత ఎన్నికల్లో పొత్తులో భాగంగా సీట్లు దక్కకపోయిన తాము ఈసారి ఆ ఛాన్స్ మిస్ చేయదల్చుకోలేదు. అందుకే ఇప్పటికే కొందరు టీడీపీ నేతలు జనసేన అధినేత పవన్ కల్యాణ్ కు టచ్ లోకి వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. గత ఎన్నికల్లో చివరి నిమిషంలో టీడీపీ నుంచి వెళ్లి భీమవరం టిక్కెట్ సాధించుకున్న పులపర్తి రామాంజనేయులు ఎమ్మెల్యేగా గెలిచారు. అలాగే అనపర్తి నియోజకవర్గం నుంచి నల్లమిల్లి రామకృష్ణారెడ్డి ఆ నియోజకవర్గం బీజేపీకి కేటాయించడంతో అందులో చేరి ఎమ్మెల్యే అయిన విషయాన్ని గుర్తు చేసుకుంటున్నారు. అవనిగడ్డ నుంచి బుద్ధాప్రసాద్ కూడా చివరి నిమిషంలో టీడీపీ నుంచి జనసేనలో చేరి టిక్కెట్ తెచ్చుకున్నారు. అందుకే ఇప్పటి నుంచే జనసేన పార్టీలో చేరేందుకు కొందరు నేతలు సిద్ధమవుతున్నారని తెలిసింది.

కోస్తాంధ్ర ప్రాంతానికి చెందిన ఇద్దరు కమ్మ సామాజికవర్గం నేతలతో పాటు రాయలసీమలోని రెడ్డి సామాజికవర్గం నేతలతో పాటు ఉత్తరాంధ్రకు చెందని టీడీపీ సీనియర్ నేతలు ఇద్దరు జనసేనలో చేరేందుకు ప్రయత్నాలు మొదలుపెట్టారని తెలిసింది. వీరంతా టీడీపీకి సంబంధించిన సీనియర్ నేతలే కావడం విశేషం. వచ్చే ఎన్నికల్లో టిక్కెట్ దక్కుతుందో లేదో? తెలియక ముందే ఇప్పుడే చేరి ఆ నియోజకవర్గాన్ని ఫిక్స్ చేసుకుంటే మంచిదన్న ఆలోచనలో ఉన్నారు. మొత్తం మీద రానున్న కాలంలో జనసేన పార్టీలోకి నేతల తాకిడి పెరిగే అవకాశముంది. అయితే పవన్ కల్యాణ్ ఏ మేరకు వారి చేరికలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తారన్నది చూడాల్సి ఉంది.

# మంత్రుల పనితీరుపై అసంతృప్తి...

విజయవాడ, జూలై 18, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల చేసిన హెచ్చరికలు మంత్రులపైన బాగానే పనిచేస్తున్నట్లు కనిపిస్తుంది. మంత్రులు యాక్టివ్ అయ్యారు. ఇటీవల జరిగిన మంత్రి వర్గ సమావేశంలో మంత్రులు యాక్టివ్ గా లేకపోతే కొత్త వారు వస్తారని చేసిన హెచ్చరికలతో అమాత్యులు పరుగులు పెడుతున్నారు. మొన్నటి వరకూ అనావృష్టి ఇప్పుడు అతి వృష్టిలా మారిందన్న కామెంట్స్ సోషల్ మీడియాలో వినిపిస్తున్నాయి. విపక్షాలు చేసే విమర్శలకు సరైన సమాధానం చెప్పడం లేదని, కౌంటర్ ఇవ్వడానికి కూడా సమయం లేదా? అని మంత్రులను చంద్రబాబు ప్రశ్నించడంతో ఇక వేగంగా రియాక్ట్ అవుతున్నారు అమాత్యులు. చంద్రబాబు హెచ్చరికలతో తమ పదవి ఎక్కడ ఊడుతుందేమోనన్న భయం వారిని పరుగులు పెట్టిస్తుంది. జగన్ మీడియా సమావేశం తర్వాత... నిన్న వైసీపీ అధినేత వైఎస్ జగన్ అలా మీడియా సమావేశం పెట్టి ప్రభుత్వంపై విమర్శలు, హామీలు అమలు చేయలేదని, అధికారులకు, చంద్రబాబు వార్నింగ్ లు ఇస్తూ చేయడంపై వెనువెంటనే మంత్రులు రియాక్ట్ అయ్యారు. పోటీ పడి మరీ మీడియా సమావేశాలు పెట్టి జగన్ ను ఒక ఆటాడుకున్నారు. ఒకరు కాదు ఇద్దరు కాదు దాదాపు మంత్రులు ఎక్కడ పర్యటనలో ఉన్నప్పటికీ కొందరు హడావిడిగా అమరావతికి వచ్చి పార్టీ కేంద్ర కార్యాలయంలో మీడియా సమావేశాలు పెడితే మరికొందరు తమ జిల్లా కేంద్రం నుంచి మీడియా సమావేశం ఏర్పాటు చేసి జగన్ విమర్శలను తిప్పికొట్టే ప్రయత్నం చేశారు. ఇందుకోసం జగన్ మీడియా సమావేశాన్ని మొత్తం చూసి అందులో ప్రభుత్వంపైనా, చంద్రబాబుపైన చేసిన విమర్శలను ఖండించార. అయితే మంత్రుల విషయంలో ఇప్పటికే ఒక నిర్ణయానికి వచ్చిన చంద్రబాబు వారికి ఉద్వాసన తప్పదని మాత్రం పార్టీ వర్గాలు చెబుతున్నాయి. పార్టీలో అత్యధిక మంది గెలవడంతో అందరికీ అవకాశం ఇవ్వాల్సి ఉంటుందని, అందులో భాగంగా ఖచ్చితంగా మంత్రివర్గ విస్తరణ జరుపుతారని అంటున్నారు. అయితే అది ఎప్పుడనేది ఇప్పుడు చెప్పలేకపోయినా రెండేళ్లు కూటమి ప్రభుత్వం ఏర్పాటయిన తర్వాత మంత్రి వర్గ విస్తరణ చేస్తారా? లేదా ముందుగానే చేపడతారా? అన్నది మాత్రం తెలియక అమాత్యులు ఆందోళనలోనే ఉన్నారు. మూడు రోజుల క్రితం చంద్రబాబు రాజ్ భవన్ కు వెళ్లి గవర్నర్ ను కలిశారు. మర్యాదపూర్వకంగానే గవర్నర్ ను కలిసినా విస్తరణకు సంబంధించి అన్న అనుమానంతో మంత్రులు ఒకింత ఆందోళనకు గురయ్యారని తెలిసింది. కేవలం ప్రతిపక్ష పార్టీ విమర్శలకు మాత్రమే కౌంటర్ ఇచ్చి ఊరుకుంటే సరిపోదంటున్నారు. మంత్రుల బాధ్యతలు చాలా ఉన్నాయి. శాఖలపై పట్టు సంపాదించుకోవడంతో పాటు నిరంతరం ప్రజల్లో తిరుగుతూ తమ శాఖకు సంబంధించిన నిధులు ఏమేం ఖర్చు పెట్టారు? ప్రభుత్వం ఇప్పటి వరకూ ఏడాది కాలంలో చేసిన మంచిపనులు, అమలు చేసిన సంక్షేమ కార్యక్రమాలను కూడా వివరించాలి. దీనికి తోడు ముఖ్యమైనది కార్యర్తలను కలుపుకుని పోవడంతో పాటు తమకు కేటాయించిన జిల్లాల్లో కూటమి పార్టీలు, తెలుగుదేశం పార్టీ నేతల మధ్య విభేదాలను పరిష్కరించడంలో విఫలమవ్వడాన్ని కూడా చంద్రబాబు పరిగణనలోకి తీసుకుని మంత్రివర్గం నుంచి తప్పించే అవకాశాలున్నాయంటున్నారు. అందుకే మంత్రులు కేవలం కౌంటర్లు మాత్రమే కాదు...కాంట్రావర్సీ లు లేకుండా చేయడంలో కూడా సత్తా చూపాల్సి ఉంటుందట.

# వంశీకి జైలు భయం

విజయవాడ, జూలై 18,వల్లభనేని వంశీకి షాక్ తగిలింది. ఆయనకు మరోసారి అరెస్టు భయం వెంటాడుతోంది. హైకోర్టు ఆయనకు ఇచ్చిన బెయిల్ పై సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఆ బెయిల్ పిటిషన్ పై మరోసారి విచారణ చేపట్టాలని ఆదేశించింది. ఒకవేళ సుప్రీం ఆదేశాల మేరకు హైకోర్టు మరోసారి విచారణ చేపట్టి.. ముందస్తు బెయిల్ ఇవ్వలేమని తేల్చితే మాత్రం వల్లభనేని వంశీ మోహన్ కష్టాల్లో పడినట్టే. దాదాపు 5 నెలలపాటు జైల్లో గడిపారు వల్లభనేని వంశీ మోహన్. ఈనెల రెండున జైలు నుంచి విడుదలయ్యారు. అయితే హైకోర్టులో ముందస్తు బెయిల్ పిటిషన్ కు అనుకూలంగా తీర్పు రావడం పై సవాల్ చేసింది ఏపీ ప్రభుత్వం. ఈరోజు దానిపై సుప్రీంకోర్టు విచారణ జరిపింది. కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ ఏడాది ఫిబ్రవరి 17న హైదరాబాదులోఅరెస్ట్ అయ్యారు వల్లభనేని వంశీ మోహన్. ఆయనపై గతంలో నమోదైన కేసులతో పాటు కొత్త కేసులను సైతం పెట్టారు. ఆయన వేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై కూడా కోర్టులు సానుకూలంగా స్పందించలేదు. ఆయన వేసిన పిటిషన్లను రద్దు చేశాయి. దీంతో సుదీర్ఘకాలం రిమాండ్ ఖైదీగా వల్లభనేని వంశీ ఉండిపోవాల్సి వచ్చింది. ఆయన జైల్లో ఉన్నప్పుడు పలుమార్లు అస్వస్థతకు గురయ్యారు. ఆసుపత్రిలో చేరి చికిత్స పొందిన తర్వాత తిరిగి జైల్లోకి వెళ్లేవారు. అయితే దాదాపు 11 కేసులు ఆయనపై నమోదు కాగా.. పది కేసుల్లో ఆయనకు బెయిల్ లభించింది. చివరిగా మైనింగ్ కేసులో హైకోర్టు ముందస్తు బెయిల్ ఇచ్చింది. దీనిని సవాల్ చేస్తూ ఏపీ ప్రభుత్వం సుప్రీంకోర్టును ఆశ్రయించింది. అయితే వల్లభనేని వంశీ మోహన్ ముందస్తు బెయిల్ విషయంలో హైకోర్టు తీరును తప్పు పట్టింది సుప్రీంకోర్టు. మరోసారి విచారణ చేపట్టాలని ఆదేశించింది.

# వేటు పడాల్సిందే

అనంతపురం జూలై 18,వైసీపీ అధినేత వైఎస్ జగన్ తీసుకునే నిర్ణయాలతో పార్టీ సీనియర్లకు కూడా దడ పుట్టించేలా ఉన్నాయి. జగన్ పార్టీకి ఉపయోగపడని నేతలతో పాటు వ్యతిరేకించే నేతలను కూడా వదిలపెట్టబోనని ఇటీవల కాలంలో హెచ్చరికలు జారీ చేస్తుండటంతో పాటు చర్యలు కూడా తీసుకుంటుండటం పార్టీలో చర్చనీయాంశంగా మారింది. ఇంకా నాలుగేళ్లు ఎన్నికలకు సమయం ఉందని భావించిన అనేక మంది నేతలు తమ వ్యాపారాలను చూసుకుంటూ కాలం గడుపుతున్నారు. కార్యకర్తలను పట్టించుకోవడం లేదు. కొందరు నియోజకవర్గాలకు కూడా దూరంగానే ఉంటున్నారు. వారందరికీ ఇప్పుడు జగన్ తీసుకుంటున్న నిర్ణయాలతో పార్టీ సీనియర్ నేతల్లో కూడా భయం మొదలయింది.. టెక్కలి ఇన్ ఛార్జి, వైసీపీ నుంచి ఎమ్మెల్సీగా ఉన్న దువ్వాడ శ్రీనివాస్ ను పార్టీ నుంచి జగన్ సస్పెండ్ చేశారు. అయితే దువ్వాడ శ్రీనివాస్ యాక్టివ్ గా రాజకీయాల్లో ఉన్నప్పటికీ ఆయన వ్యక్తిగత జీవితంలో తీసుకున్న నిర్ణయంతో ఆయనను పార్టీ నుంచి పక్కకు తప్పించారు.

దువ్వాడ శ్రీనివాస్ జగన్ వీర భక్తుడు. జగన్ అంటే ఒకరకంగా ప్రాణం. అందుకే అధికారంలోకి రాగానే దువ్వాడ శ్రీనివాస్ కు ఎమ్మెల్సీ పదవి ఇవ్వడమే కాకుండా మొన్నటి ఎన్నికల్లో టెక్కలి టిక్కెట్ కూడా ఇచ్చారు. అయితే కూటమి ప్రభంజనంలో ఓటమి పాలయ్యారు. దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో తలెత్తిన పరిణామాల నేపథ్యంలో ఆయనను పార్టీ నుంచి సస్పెండ్ చేసినట్లు ప్రకటించారు. ఇక తాజాగా శ్రీసత్యసాయి జిల్లాలో వైసీపీ నుంచి సీనియర్ నేతలను సస్పెండ్ చేస్తూ తీసుకున్న నిర్ణయం కూడా సంచలనంగా మారింది. హిందూపురం నియోజకవర్గంలో టీడీపీ బలంగా ఉంది. అక్కడ వైసీపీ నేతలు నవీన్ నిశ్చల్ , వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. హిందూపురం వైసీపీ సీనియర్ నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేస్తూ ఆ పార్టీ కేంద్ర కార్యాలయం ప్రకటన విడుదల చేసింది. పార్టీకి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఫిర్యాదులపై పార్టీ అధినేత వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాలతో క్రమశిక్షణా చర్యలు తీసుకున్నట్లు పేర్కొంది. సీనియర్ నేతల సస్పెన్షన్ జిల్లా రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది. నిజానికి ఇద్దరినీ పిలిచి జగన్ మాట్లాడవచ్చు. కానీ అలాంటిదేమీ లేకుండానే మాటల్లేవు.. మాట్లాడుకోడాల్లేవ్.. అన్న రీతిలో సస్పెన్షన్ వేటు వేయడం జిల్లాలోనే కాదు రాష్ట్రంలోని వైసీపీలోనూ హాట్ టాపిక్ గా మారింది. వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి కీలక నిర్ణయం తీసుకున్నారు. వైసీపీకి చెందిన ఇద్దరు కీలక నేతలను పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. శ్రీసత్యసాయి జిల్లా హిందూపురం నియోజకవర్గానికి చెందిన వైసీపీ కీలక నేతలు నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని వైసీపీ సస్పెండ్ చేసింది. పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడ్డారని.. క్రమశిక్షణావళిని ఉల్లంఘించారనే ఆరోపణలు రావటంతో వైసీపీ ఈ నిర్ణయం తీసుకుంది. వైసీపీ క్రమశిక్షణా కమిటీ సిఫార్సుల మేరకు వైఎస్ జగన్ నవీన్ నిశ్చల్, కొండూరు వేణుగోపాల్ రెడ్డిని పార్టీ నుంచి సస్పెండ్ చేశారు.అయితే 2029 ఎన్నికల్లో హిందూపురం వైసీపీ అభ్యర్థిగా తనకే టికెట్ వస్తుందని ఇటీవల జరిగిన ఓ కార్యక్రమంలో నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటన చేశారు. నవీన్ నిశ్చల్ బహిరంగ ప్రకటనపై వైసీపీలోని మరోవర్గమైన దీపిక వర్గం అసంతృప్తి గురైనట్లు తెలిసింది. దీనిపై ప్రస్తుతం హిందూపురం నియోజకవర్గం వైసీపీ ఇంఛార్జిగా ఉన్న దీపిక ఫిర్యాదుతోనే నవీన్ నిశ్చల్ మీద సస్పెన్షన్ వేటు వేసినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో హిందూపురం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టీడీపీ నుంచి నందమూరి బాలకృష్ణ, వైసీపీ నుంచి దీపిక పోటీ చేయగా.. బాలయ్య వరుసగా మూడోసారి గెలుపొంది, హ్యాట్రిక్ కొట్టారు. అయితే నవీన్ నిశ్చల్, వేణుగోపాల్ రెడ్డి చాలా ఏళ్లుగా వైసీపీలో కొనసాగుతున్నారు. నవీన్ నిశ్చల్ హిందూపురంలో బలమైన నేతగా గుర్తింపు పొందారు.

అలాంటి వ్యక్తిని సస్పెండ్ చేయటం ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారిందిపార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడితే ఊరుకునేది లేదన్న హెచ్చరికలను జగన్ జారీ చేసినట్లయింది. అనేక జిల్లాల్లో వైసీపీ నేతలు అధికార టీడీపీ, జనసేన నేతల్లో కలసిపోయి తమ వ్యాపారాలను నిర్వహించుకుంటూ పార్టీ కార్యక్రమాలను పక్కన పెడుతున్నారని తెలిసింది. రాయలసీమలోనే కాకుండా కోస్తాంధ్ర, ఉత్తరాంధ్ర జిల్లాల్లో సయితం వైసీపీ నేతలు అధికార పార్టీ నేతలతో కలసి పోయి పార్టీ పిలుపు నిచ్చిన కార్యక్రమాలను చేయడం లేదన్న నివేదికలు అందుతుండటంతో ఇక స్పేర్ చేస్తే పార్టీకి ఇబ్బంది కలుగుతుందని భావించిన జగన్ యాక్షన్ కు దిగినట్లు తెలిసింది. అందులో భాగంగానే ఇకపై పార్టీ కోసం పనిచేయని వారిని, పార్టీ లైన్ కు వ్యతిరేకంగా పనిచేసిన వారిని తొలగించాలని జగన్ తీసుకున్న నిర్ణయం సంచలనమే కదా? ఇంకా ఎవరిపై వేటు పడుతుందోనన్న టెన్షన్ వైసీపీ నేతల్లో నెలకొంది

# వానాకాలంలోనూ... ఎండకాలం రేట్లేనా

కాకినాడ, జూలై 18, మండే ఎండాకాలం.. నెత్తిన సుర్రుమనిపిస్తున్న సూరీడు.. ఒంట్లో నుంచి నీరు అలా ఆవిరైపోతుంటే, మనకు ఠపీమని గుర్తొచ్చేది.. కొబ్బరి బొండాం. అదే కొన్ని ప్రాంతాల్లో టెంకాయలు అంటుంటారు. అందుకే సాధారణంగా ఎండాకాలంలో కొబ్బరి బొండాల రేట్లు కొండెక్కి కూర్చుంటాయి. అయితే ఎండాకాలం పూర్తైంది. వానాకాలం వచ్చేసింది.. కానీ ఆంధ్రప్రదేశ్‌లో మాత్రం కొబ్బరి బొండాల ధరలు కొండ దిగనంటున్నాయి. ఇప్పటికే అలాగే రేట్లు కొనసాగుతున్నాయి. వేడితో కూడిన వాతావరణ పరిస్థితులు, అలాగే కొబ్బరి బొండాల డిమాండ్, సరఫరా మధ్య ఉన్న తేడాతో ఏపీలోని పలుచోట్ల టెంకాయల ధరలు ఎక్కువగా ఉన్నాయని వ్యాపారులు చెప్తున్నారు. మరీ ముఖ్యంగా ఉత్తర కోస్తా ప్రాంతాల్లో కొబ్బరి బొండాల రేట్లు అధికంగా ఉన్నాయి. ఈ ప్రాంతాలలో కొబ్బరికాయ రూ.50 నుంచి రూ.60 వరకూ పలుకుతోంది.విశాఖపట్నానికి కొబ్బరి బొండాలు శ్రీకాకుళం, విజయనగరం, కాకినాడ, తూర్పు గోదావరి జిల్లా నుంచి ఎక్కువగా వస్తుంటాయి. శ్రీకాకుళం జిల్లాలోని ఉద్దానం ప్రాంతంలో 1.5 లక్షలకు పైగా కొబ్బరి రైతులు, కార్మికులు, వ్యాపారులు కొబ్బరి సాగుపై ఆధారపడి ఉన్నారు. ఈ ప్రాంతం నుంచి ఉత్తర కోస్తాంధ్రలోని వివిధ ప్రాంతాలకు, అలాగే ఒడిశా, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలకు కొబ్బరి బొండాలు సరఫరా అవుతుంటాయి. అయితే, ఇటీవలి సీజన్లలో వ్యాధుల కారణంగా కొబ్బరి బొండాల దిగుబడి తగ్గింది. దీంతో లేత కొబ్బరికి డిమాండ్ పెరిగింది. ఉత్పత్తి తగ్గడం డిమాండ్ పెరగటంతో కొబ్బరి రేట్లు పెరుగుతున్నాయి. మరోవైపు గత కొన్ని వారాలుగా రైతుల నుంచి డీలర్లకు కొబ్బరి బొండాల సరఫరా తగ్గిందని.. దీంతో తమకు కూడా కొబ్బరి బొండాలు తక్కువగా వస్తున్నాయని వ్యాపారులు చెప్తున్నారు. దీంతో రేట్లు పెరిగాయని.. లీటర్ కొబ్బరి నీటిని రూ. 150కి అమ్ముతున్నట్లు వ్యాపారులు చెప్తున్నారు.మరోవైపు తెగుళ్ల దాడుల కారణంగా ఆంధ్రప్రదేశ్ , తమిళనాడు, కర్ణాటకలోని కొన్ని ప్రాంతాల్లో కొబ్బరి దిగుబడి.. 30 నుంచి 40 శాతం వరకూ తగ్గిందని రైతులు చెప్తున్నారు. గతేడాదితో పోలిస్తే లేత కొబ్బరికాయలే కాకుండా, సాధారణ కొబ్బరికాయలు, కొబ్బరి నూనె ధరలు కూడా 100 శాతం నుంచి 200 శాతం పెరిగాయని చెప్తున్నారు. అయితే వచ్చే మూడు నెలల్లో కొబ్బరి నూనె ధరలు తగ్గుముఖం పడతాయని వివరిస్తున్నారు. అయితే ఎండాకాలంలో కొబ్బరి బొండాలు, కొబ్బరి నీళ్ల ధరలు ఎక్కువగా ఉండటం సహజమే కానీ.. జూలై నెలలోనూ ఈ రేట్లు ఏమిటని సగటు మధ్య తరగతి జీవి వాపోతున్నాడు.

# చిత్తూరు అభివృద్ధి మంత్రం...

తిరుపతి, జూలై 18, చిత్తూరు జిల్లారాజకీయ ముఖచిత్రం ఏంటి? ఇక్కడ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ యాక్టివ్ గా ఉండడానికి కారణం ఏంటి? మంచి విజయం సాధించిన టిడిపి కూటమి తన మార్కు చూపించడం లేదు ఎందుకు? పొలిటికల్ వర్గాల్లో ఇదే చర్చ నడుస్తోంది. ప్రస్తుతం చిత్తూరు జిల్లాలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి, మాజీ మంత్రి రోజా వంటి వారు యాక్టివ్ గా ఉన్నారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అవసరమైన ప్రతిసారి వారు బయటకు వస్తున్నారు. గట్టిగానే వాయిస్ వినిపిస్తున్నారు. అయితే వారిని నియంత్రించడంలో కూటమి ప్రభుత్వం ఫెయిల్ అయ్యిందా అన్న ప్రశ్న వినిపిస్తోంది. అయితే చిత్తూరు జిల్లా నాయకుల తీరు ప్రత్యేకం. వారు జగన్మోహన్ రెడ్డికి హార్డ్ కోర్ ఫ్యాన్స్. అందుకే అంతగా యాక్టివ్ గా ఉంటున్నారు.గత ఎన్నికల ఫలితాల తర్వాత చాలా జిల్లాల్లో వైయస్సార్ కాంగ్రెస్ వాయిస్ వినిపించడం లేదు. శ్రీకాకుళం,,విశాఖ, తూర్పుగోదావరి, పశ్చిమగోదావరి, ఎన్టీఆర్, ప్రకాశం, నెల్లూరు వంటి జిల్లాల్లో పూర్తిగా వైసిపి నేతలు సైలెంట్ అయ్యారు. బయటకు కూడా రావడం లేదు. కానీ చిత్తూరు జిల్లాలో మాత్రం భిన్నమైన పరిస్థితి కనిపిస్తోంది. మిగతా జిల్లాలతో పోల్చుకుంటే ఇక్కడ వైసిపి నాయకులు చాలా యాక్టివ్ గా ఉన్నారు. ఇటీవల జగన్ జిల్లాలో పర్యటించిన సమయంలో మొత్తం నేతలంతా ఏకతాటి పైకి వచ్చారు. అయితే సీఎం చంద్రబాబు సొంత జిల్లాలో ఆయనకు భయపడకుండా వైసిపి నేతలు గట్టి రాజకీయమే చేస్తున్నారు.చిత్తూరు జిల్లాలో బలమైన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డివర్గం ఉంది. ఆయన రాయలసీమనే శాసించారు. కుప్పంలో చంద్రబాబును ఓడించాలని ప్రయత్నం చేశారు. అంతెందుకు హిందూపురం లాంటి టిడిపి కంచుకోటలో వైసీపీకి మరల్చాలని భావించారు. ప్రస్తుతం పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నారు. ఆయన తమ్ముడు ద్వారకానాథ్ రెడ్డి ఎమ్మెల్యే గాను, కుమారుడు మిధున్ రెడ్డి రాజంపేట ఎంపీ గాను ఉన్నారు. దీంతో వారిని నియంత్రించాలన్న ప్రయత్నాలలో కూటమి ప్రభుత్వం ఉంది. కానీ అదేది సాధ్యం కాకపోతోంది. జగన్ అభిమాన నాయకులు ఈ జిల్లాలో అధికం. అందుకే వైసిపి నేతలను నిలువరించలేకపోతున్నారన్నది నిజం.పెద్ద ఎత్తున అభివృద్ధి చేసి చిత్తూరు జిల్లాలో మార్పు తీసుకురావాలన్నది చంద్రబాబులక్ష్యంగా కనిపిస్తోంది. 2014 ఎన్నికల్లో సైతం చిత్తూరు జిల్లాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ముద్ర చాటుకుంది. మెజారిటీ స్థానాలను దక్కించుకుంది. 2019లో అయితే ఒక్క కుప్పం మాత్రమే టిడిపి గెలుచుకుంది. 2024 ఎన్నికలు వచ్చేసరికి సీన్ మారింది. కానీ కూటమి ప్రభంజనంలో సైతం పెద్దిరెడ్డి కుటుంబం హవా చాటుకుంది. ఆ కుటుంబం నుంచి ముగ్గురు గెలిచారు. ఆ ముగ్గురితోనే జగన్ రాజకీయం నడిపిస్తున్నారు. కానీ చిత్తూరు జిల్లాను తన అదుపులోకి తెచ్చుకునే క్రమంలో చంద్రబాబు విఫ్లమవుతున్నారన్న విమర్శలు ఉన్నాయి. మరి దానిని ఆయన ఎలా అధిగమిస్తారో చూడాలి..

# హుస్నాబాద్ నియోజకవర్గంలో మంత్రి పొన్నం ప్రభాకర్ పర్యటన

సిద్దిపేట హుస్నాబాద్ పట్టణంలో ప్రజలతో కలిసి పొన్నం ప్రభాకర్ మార్నింగ్ వాక్ చేసారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్లాస్టిక్ వాడకం వల్ల ఎదురయ్యే సమస్యల పై మున్సిపల్ అధికారులు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో మంత్రి పాల్గొన్నారు. పట్టణంలో ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలని.. గ్రామగ్రామ స్టీల్ బ్యాంక్ పంపిణీ చేస్తున్నామని పెళ్ళిళ్ళు శుభకార్యాలకు సింగిల్ యూజ్ ప్లాస్టిక్ వాడవద్దని స్టీల్ సామాగ్రి వాడాలని సూచించారు. హుస్నాబాద్ సుందరీకరణ లో భాగంగా పొట్లపల్లి వెళ్ళే దారిలో ఆరేపల్లి చౌరస్తా వద్ద త్రిశూలం వాటర్ ఫౌంటెన్ ను ప్రారంభించారు. హుస్నాబాద్ ప్రభుత్వ ఆసుపత్రిని సందర్శించి, చికిత్స పొందుతున్న రోగులను పరామర్శించి, వైద్య సదుపాయాల గురించి అడిగి తెలుసుకున్నారు.

# అడ్డంగా ఇరుక్కున్న వినూత

తిరుపతి, జూలై 18, సూక్ష్మ పరిమాణంలో ఉండే చీమ? భారీగా ఉండే ఏనుగు.. గొప్పగా ఆలోచించే మనిషి.. ఎవరిదైనా ప్రాణమే. ఆ ప్రాణానికి ప్రమాదం ఏర్పడితే.. ఆ ప్రాణం గాలిలో కలిసిపోతే తిరిగి తీసుకురావడం కష్టం. ప్రమాదవశాత్తు ఏదైనా జరిగితేనే చాలా బాధపడిపోతాం.. ప్రాణం పోయిందని కన్నీరు పెడతాం. మనుషులే కాదు జంతువులు కూడా తమ తోటి జంతువుల ప్రాణాలు పోతే కన్నీరు పెడతాయి. గుండెలు అవిసే విధంగా రోదిస్తుంటాయి. ప్రమాదవశాత్తు ప్రాణాలు పోతేనే అలా ఉంటే.. కావాలని ప్రాణాలు తీస్తే ఎలా ఉంటుంది.. ప్రాణాలు కోల్పోతున్న వ్యక్తి బాధ ఎలా ఉంటుంది? వ్యక్తిని కోల్పోయిన ఆ కుటుంబం బాధ ఎలా ఉంటుంది? అలాంటి కష్టం పగవారికి కూడా రావద్దు అనిపిస్తుంది కదా..నమ్మిన పాపానికి.. ఇన్ని సంవత్సరాలపాటు నమ్మిన బంటుగా ఉన్న పాపానికి రాయుడు అనే యువకుడిని శ్రీకాళహస్తి గ్లాస్ పార్టీ మాజీ ఇంచార్జ్ కోట వినూత, ఆమె భర్త, ఇంకా కొంతమంది వ్యక్తులు అంతం చేశారు.. అంతేకాదు అతడి మృతదేహాన్ని చెన్నైలో పడేశారు. అతడిని అంతం చేసిన తర్వాత ఏదో ఘనకార్యం చేసినట్టు వినూత, ఆమె భర్త భారీ వాహన శ్రేణి మధ్య సొంత ప్రాంతానికి వచ్చారు. శ్రీనివాస రాయుడు చేతి మీద ఉన్న పచ్చబొట్టు ఆధారంగా చెన్నై పోలీసులు ఈ కేసును చేదించారు. ప్రస్తుతం పోలీసుల అదుపులో వినూత, ఆమె భర్త, ఇతర నిందితులు ఉన్నారు. పోలీసుల విచారణలో వారు చెబుతున్న విషయాలు సంచలనంగా మారుతున్నాయి. పనిలో పనిగా ఫ్యాన్ పార్టీ అనుకూల మీడియా మరిన్ని విషయాలను రాబట్టడానికి ప్రయత్నాలు చేస్తోంది. ఇప్పటికే శ్రీనివాసరాయుడు సోదరి, నానమ్మ, ఇతర కుటుంబ సభ్యులతో మాట్లాడి కొన్ని కీలక విషయాలను రాబట్టింది.శ్రీనివాస రాయుడు సోదరిని పోలీసులు విచారణ నిమిత్తం పిలిచారు. పోలీసులు కొన్ని ప్రశ్నలు అడిగారు. వాటికి ఆమె స్పష్టంగా సమాధానం చెప్పింది. తన వద్ద ఉన్న ఆధారాలు కూడా ఇచ్చింది. ఇదే క్రమంలో పోలీసుల విచారణ అనంతరం బయటికి వచ్చిన ఆమె విలేకరులు అడిగిన ప్రశ్నలకు సమాధానాలు చెప్పింది..” శ్రీనివాస రాయుడిని అంతం చేసిన తర్వాత ఈ విషయం మాకు తెలిసింది. మాకు కోట వినూత నుంచి ఫోన్ వచ్చింది. 30 లక్షలు ఇస్తాం.. ఈ విషయాన్ని మర్చిపో అన్నారు. దానికి మేము లొంగలేదు. మాకు డబ్బు అవసరం లేదు. వినూత చెప్పినట్టు మా సోదరుడు ప్రత్యర్థి పార్టీ వద్ద డబ్బు తీసుకొని ఉంటే.. అది ఎక్కడికి వెళ్ళింది? ఆ డబ్బు ఏ ఖాతాలో ఉంది? ఒకవేళ ఆయన డబ్బు ఇస్తే ఏ రూపంలో ఇచ్చాడు? ఇవన్నీ మాకు తెలియాలి. మా విషయంలో పవన్ కళ్యాణ్ జోక్యం చేసుకోవాలి. న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలి. మేము న్యాయం కోసం మాత్రమే పోరాడుతున్నాం.. సోదరుడి ప్రాణానికి వెల కడుతున్నారు. ఇటువంటి పద్ధతి మంచిది కాదని” శ్రీనివాస రాయుడు సోదరి విలేకరులతో పేర్కొంది. ఇక దీనికి సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో సంచలనం సృష్టిస్తోంది. మొత్తంగా ఈ వ్యవహారంలో వినూత, ఆమె భర్త మరింత ఇరుక్కుపోయే అవకాశం కనిపిస్తోంది.

రసిక రాజకీయం

ఇక ఇప్పటి సోషల్ మీడియా కాలంలో కొంతమంది రాజకీయ నాయకులు తాము చేసిన తప్పుల వల్ల తమ పొలిటికల్ లైఫ్ నే కోల్పోవలసిన పరిస్థితి ఏర్పడింది. ప్రస్తుతం శ్రీకాళహస్తి జనసేన మాజీ ఇంచార్జి కోటా వినూత తన వద్ద గతంలో పనిచేసిన మాజీ డ్రైవర్ ను అంతం చేశారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. వినూత పేరును శ్రీనివాసరాయుడు తన చేతి మీద పచ్చబొట్టు పొడిగించుకోవడం అనేక అనుమానాలకు తావిస్తోంది. ఆ పచ్చబొట్టు ఆధారంగానే చెన్నై పోలీసులు శ్రీనివాసరాయుడు కేసులో కీలక పురోగతి సాధించారు. ఆ తర్వాత ఏం జరిగిందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. కోటా వినూత చేసిన తప్పు వల్ల ఆమె రాజకీయ జీవితమే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది..గతంలో వైసిపిలో ఉన్న ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ కూడా దివ్వెల మాధురితో ఏర్పరచుకున్న సంబంధం వల్ల అభాసుపాలయ్యారు. ఆయన చేస్తున్న వ్యవహారాల వల్ల కుటుంబ సభ్యులు ఈసడించుకున్నారు. గొడవ కూడా పడ్డారు.. చివరికి దువ్వాడ శ్రీనివాస్ వారి మీద గొడవ కూడా దిగారు.. అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఈ పంచాయతీ జరగడంతో శ్రీనివాస్ రాజకీయ జీవితం ఒక్కసారిగా మారిపోయింది. ఇక ఇటీవల ఆయన కొనసాగుతున్న పార్టీ నుంచి సస్పెండ్ కావలసి వచ్చింది. దీంతో ఇప్పుడు ఆయన రాజకీయ జీవితం నాలుగు రోడ్ల కూడలిలో ఉంది. ఎప్పుడు ఎటువంటి మలుపు తీసుకుంటుందో తెలియడం లేదు..కోటా వినూత, దువ్వాడ శ్రీనివాస్ మాత్రమే కాదు.. ఇంకా చాలామంది రాజకీయ నాయకులు ఇటువంటి తెరచాటు బంధాల వల్ల తమ పొలిటికల్ లైఫ్ కోల్పోయారు. నాయకుల తెరచాటు సంబంధాలను వారి దగ్గర వ్యక్తులే బయటికి తెలిసేలా చేయడం విశేషం. ఆ వ్యవహారాలను వివిధ రూపాలలో ప్రత్యర్థులు బయట పెట్టడం గమనార్హం.

ఫైర్ బ్రాండ్ కు మరిన్ని కష్టాలు

కోట వినూత ఫైర్ బ్రాండ్ గా శ్రీకాళహస్తి ప్రజలకు సుపరిచితమే. పైగా వైసిపి అధికారంలో ఉన్నప్పుడు ఈమె ప్రభుత్వానికి వ్యతిరేకంగా చేసిన నిరసన కార్యక్రమాలు అప్పట్లో సెంటర్ ఆఫ్ అట్రాక్షన్ గా నిలిచాయి. ఏపీలో అప్పుడు మహిళలపై జరుగుతున్న అరాచకాలను నిరసిస్తూ వినూత వినూత్నమైన ఆందోళన కార్యక్రమాలు నిర్వహించారు. అప్పట్లో మహిళా మంత్రిగా ఉన్న రోజా దిష్టిబొమ్మను ఏర్పాటు చేసి చెప్పుతో కొట్టారు. కొట్టడమే కాదు, తీవ్రస్థాయిలో విమర్శలు చేశారు. ఒక మహిళ మంత్రివై ఉండి.. ఆడవాళ్ళపై దారుణాలు జరుగుతుంటే మాట్లాడకుండా ఉంటావా అంటూ వినూత ప్రశ్నించారు.తన డ్రైవర్ శ్రీనివాసరాయుడు కేసులో వినూత, ఆమె భర్త చంద్రబాబు జైలు పాలు కావడంతో.. వైసీపీ నాయకులు రెచ్చిపోతున్నారు. గతంలో రోజాను విమర్శిస్తూ వినూత చేసిన వీడియోను సోషల్ మీడియాలో పోస్ట్ చేస్తున్నారు. “ నాడు రోజాను విమర్శించింది. అడ్డగోలుగా మాట్లాడింది. ఇప్పుడు తను చేసింది ఏంటి? గొప్ప పని కాదు కదా.. ఏకంగా ఒక యువకుడి ఉసురు తీసుకుంది. తన దగ్గర పనిచేసిన వాడి ప్రాణాలను తీసింది. ఇంతకంటే దారుణం మరొకటి ఉండదు కదా. ఇలాంటి వ్యవహారాలకు పాల్పడే వ్యక్తులను ఉపేక్షించకూడదు. ఒకరి మీద విమర్శలు చేసేవారు.. ముందుగా తమ స్థాయి ఏమిటో తెలుసుకోవాలి. ఇప్పుడు వినూతకు తన స్థాయి ఏమిటో తెలిసి వచ్చింది. అయినప్పటికీ ఉపయోగం లేదు. ఎందుకంటే ఆమె రాజకీయ జీవితం దాదాపుగా ముగిసిపోయినట్టేనని” వైసిపి నాయకులు ఆరోపిస్తున్నారు..ఈ కేసులో పోలీసులు అత్యంత లోతుగా దర్యాప్తు చేస్తున్నారు. శ్రీనివాస రాయుడు కాల్ డాటా పరిశీలిస్తున్నారు. అతని బ్యాంకు వివరాలను కూడా గమనిస్తున్నారు. ఈ కేసులో ఇంకా కొన్ని కీలక విషయాలను రాబట్టాల్సి ఉన్నందున.. ఇప్పుడే తాము ఏమి చెప్పలేమని పోలీసులు అంటున్నారు. కాకపోతే మీడియా లీకుల వల్ల ఈ కేసులో ఉన్న సంచలన విషయాలు రోజుకొకటి చొప్పున బయటికి విడుదలవుతున్నాయి. దీంతో ఈ కేసులో ఇంకా ఏవో విషయాలు ఉన్నాయని ఆసక్తి ప్రజలలో ఏర్పడుతోంది.

# ఓఆర్ఆర్పై ఘోర ప్రమాదం ముగ్గురి మృతి



రంగారెడ్డి జిల్లా ఆదిభట్ల వద్ద ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. ఆదిభట్ల వద్ద ఓఆర్ఆర్పై ఆగి ఉన్న లారీని వెనుక నుంచి కారు ఢీకొట్టింది. దీంతో కారులో ప్రయాణిస్తున్న ముగ్గురు అక్కడికక్కడే మృతిచెందారు. మరోకరు తీవ్రంగా గాయపడ్డారు. మృతులను కావలి బాలరాజు, గుగులోత్ జనార్ధన్, మాలోత్ చందులాల్గా గుర్తించారు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనా స్థలానికి చేరుకున్నారు. క్షతగాత్రుడిని కారులోనుంచి అతికష్టంమీద బయటకు తీసి ఆసుపత్రికి తరలించారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉందని పోలీసులు వెల్లడించారు. ఈ ఘటనపై కేసు నమోదుచేసిన పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# తెరపైకి కచ్చా తీవు...

చెన్నై, జూలై 18, (న్యూస్ పల్స్) కచ్చతీవు ద్వీపం.. 2024 లోక్‌సభ ఎన్నికల సమయంలో.. ఇది చర్చనీయాంశమైంది. దీనిపై రాజకీయ రగడ జరిగింది. ఈ చిన్న ద్వీపం.. భారత్?శ్రీలంక మధ్య పాక్ జలసంధిలో ఉంది, తమిళనాడు జాలర్లకు జీవనాధారంగా ఉండడమే కాక, దశాబ్దాలుగా రాజకీయ వివాదంగా కొనసాగుతోంది. 1974లో కాంగ్రెస్ ప్రభుత్వం ఈ ద్వీపాన్ని శ్రీలంకకు అప్పగించడం తమిళనాడులో అసంతృప్తిని రేకెత్తించింది. ఇటీవల తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే.స్టాలిన్ ఈ అంశాన్ని మళ్లీ లేవనెత్తడం, కేంద్రం దీనిని రాజకీయం చేస్తోందని ఆరోపించడం ఈ సమస్య యొక్క సంక్లిష్టతను తెలియజేస్తుంది.కచ్చతీవు ద్వీపం తమిళనాడులోని రామేశ్వరం నుంచి 10 నాటికల్ మైళు, శ్రీలంకలోని జాఫ్నా నుంచి 10.5 నాటికల్ మైళ్ల దూరంలో పాక్ జలసంధిలో ఉంది. 1.7 కిలోమీటర్ల పొడవు, 300 మీటర్ల వెడల్పు కలిగిన ఈ ద్వీపంలో శాశ్వత నివాసితులు లేరు, కానీ సెయింట్ ఆంథోనీ చర్చి ఉంది, ఇక్కడ జరిగే వార్షిక ఉత్సవాలలో తమిళనాడు జాలర్లు పాల్గొంటారు. ఈ ద్వీపం చుట్టూ ఉన్న సముద్రంలో మత్స్య సంపద సమృద్ధిగా ఉండటంతో తమిళ జాలర్లకు ఇది ఆర్థికంగా కీలకమైన ప్రాంతం.1974లో భారత ప్రధాని ఇందిరా గాంధీ, శ్రీలంక అధ్యక్షురాలు సిరిమావో బండారనాయకే మధ్య జరిగిన ఒప్పందం ద్వారా కచ్చతీవు ద్వీపం శ్రీలంకకు అప్పగించబడింది. ఈ ఒప్పందం ప్రకారం, తమిళనాడు జాలర్లు ఈ ద్వీపంలో చేపలు పట్టడం, చర్చి ఉత్సవాలలో పాల్గొనడం కొనసాగించవచ్చని నిర్ధారించబడింది. అయితే, 1976లో శ్రీలంక మరో ఒప్పందం ద్వారా సముద్ర సరిహద్దులను విభజించి, తమ ప్రాంతంలో భారత జాలర్ల చేపల వేటను నిషేధించడం సమస్యలకు దారితీసింది. 1976 ఒప్పందం తర్వాత, శ్రీలంక నౌకాదళం తమిళ జాలర్లపై దాడులు, అరెస్టులు, వారి బోట్లను ధ్వంసం చేయడం వంటి చర్యలకు పాల్పడుతోంది. ఈ దాడుల వల్ల తమిళ జాలర్లు ఆర్థికంగా నష్టపోతున్నారు, రూ. లక్షల విలువైన పడవలు నాశనమవుతున్నాయి. ఈ పరిస్థితి తమిళనాడు జాలర్లలో అసంతృప్తిని పెంచింది, ఇది రాజకీయంగా సున్నితమైన అంశంగా మారింది. కచ్చతీవు ద్వీపం తమిళ జాలర్లకు కేవలం ఆర్థిక వనరు మాత్రమే కాదు, సాంస్కృతిక మరియు భావోద్వేగ సంబంధం కూడా కలిగి ఉంది.ప్రధాని నరేంద్ర మోదీ 1974లో కాంగ్రెస్ ప్రభుత్వం నిర్లక్ష్యంగా కచ్చతీవును శ్రీలంకకు అప్పగించిందని ఆరోపించారు. ఈ నిర్ణయం భారత జాలర్ల హక్కులను కాపాడలేకపోయిందని, దీని వల్ల తమిళనాడు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని విమర్శించారు. ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ కచ్చతీవును తిరిగి స్వాధీనం చేసుకోవాలని కేంద్రాన్ని కోరారు. గత పదేళ్లలో కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యను పరిష్కరించడానికి ఏమీ చేయలేదని, దీనిని రాజకీయ లబ్ధి కోసం ఉపయోగిస్తోందని ఆరోపించారు.న్యాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం, భారత భూభాగాన్ని పార్లమెంటు ఆమోదం లేకుండా అప్పగించడం చట్టవిరుద్ధం. ఈ వాదన కచ్చతీవు ఒప్పందం యొక్క చెల్లుబాటుపై ప్రశ్నలను లేవనెత్తుతుంది. కచ్చతీవును తిరిగి స్వాధీనం చేసుకోవడం భారత్?శ్రీలంక ద్వైపాక్షిక సంబంధాలను ఒత్తిడికి గురిచేయవచ్చు. శ్రీలంక ఈ ద్వీపాన్ని తమ భూభాగంగా పరిగణిస్తోంది, దీనిపై చర్చలు సంక్లిష్టంగా ఉంటాయి. తమిళ జాలర్లపై శ్రీలంక నౌకాదళ దాడులను నివారించడానికి ఉభయ దేశాల మధ్య సమన్వయం అవసరం. జాలర్ల ఆర్థిక నష్టాలను తగ్గించడానికి తక్షణ చర్యలు అవసరం. అయితే తమిళనాడులో ఈ అంశం ప్రతి ఎన్నికల్లో కీలకంగా మారుతోంది, ఇది కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతోంది.

# కిరిటీ డ్యాన్స్ కు మంచి మార్కులు

హైదరాబాద్, జూలై 18, ప్రముఖ పారిశ్రామికవేత్త, కర్ణాటక మాజీ మంత్రి గాలి జనార్ధన్ రెడ్డి కథానాయకుడిగా పరిచయమైన సినిమా ‘జూనియర్’. శ్రీ లీల హీరోయిన్. జెనీలియా కీలక పాత్ర చేశారు. కన్నడ స్టార్ రవిచంద్రన్, రావు రమేష్ తదితరులు నటించిన ఈ సినిమా వరల్డ్ వైడ్ రిలీజ్ అయింది’జూనియర్’ ప్రీమియర్ షోస్ చూసిన జనాలు అందరూ చెప్పే మాటలో కామన్ పాయింట్ ఒక్కటే... కిరీటి డ్యాన్సులు. మ్యాన్ ఆఫ్ మాసెస్ ఎన్టీఆర్ అంటే తనకు ఇష్టమని సినిమా విడుదలకు ముందు కిరీటి చెప్పారు. డ్యాన్సుల్లో తన ఫేవరెట్ హీరో స్టైల్ ఫాలో అయ్యారు కిరీటి. యాక్షన్ సీక్వెన్సులు కూడా బాగా చేశారని పేరు వచ్చింది. నటుడిగా, హీరోగా ఆయనకు మంచి డెబ్యూ అని టాక్ వచ్చిందికిరీటి రెడ్డి డ్యాన్సులకు మంచి మార్కులు పడ్డాయి కానీ సినిమాకు మాత్రం సూపర్ హిట్, యునానిమస్ పాజిటివ్ టాక్ రాలేదు. కమర్షియల్ టెంప్లేట్, రొటీన్ ఫార్ములా కథతో సాగే సినిమా అని ప్రీమియర్స్ చూసిన ఆడియన్స్ చెబుతున్నారు. ‘జూనియర్’ ఫస్టాఫ్ కమర్షియల్ అయితే సెకండాఫ్ అంతా ఎమోషనల్‌గా సాగిందట. ఎన్నో సినిమాల్లో చూసిన సన్నివేశాలు మళ్ళీ మళ్ళీ తెరపై వచ్చినట్టు ఉన్నాయని కొందరు విమర్శలు చేస్తున్నారు. విలన్ క్యారెక్టర్ వీక్ అని కూడా టాక్ వచ్చింది.రాక్ స్టార్ దేవి శ్రీ ప్రసాద్ పాటల్లో ‘వైరల్ వయ్యారి’ కొన్నాళ్లు వినిపించడం గ్యారెంటీ. ఆల్రెడీ విడుదలైన లిరికల్ వీడియోలో స్టెప్స్ సోషల్ మీడియాలో చక్కర్లు కొడుతున్నాయి. కిరీటి, శ్రీ లీల పెయిర్ డ్యాన్స్ బాగా చేయడం కూడా కలిసి వచ్చింది. సినిమా చూసిన జనాలు కిరీటి గురించి మాట్లాడుతున్నారు తప్ప హిట్ అని మాత్రం అనడం లేదు. సోషల్ మీడియాలో టాక్ ఎలా ఉంది? ట్విట్టర్‌లో ఎవరెవరు ఎలా వేశారు? అనేది ఒక్కసారి చూడండి.

# ప్రైవేటు హాస్టల్స్ పై ఫోకస్.. ప్రభుత్వం హాస్టల్స్ సంగతేంటీ

హైదరాబాద్, జూలై 18, ప్రైవేట్ హాస్టళ్లలో పరిస్థితి, వాటిలో విద్యార్థులు, ముఖ్యంగా అమ్మాయిలు ఎదుర్కొంటున్న సమస్యల విషయంలో ఎప్పటి నుంచో చర్చ నడుస్తోంది. అయితే కొన్ని కార్పొరేట్ విద్యా సంస్థలకు చెందిన హాస్టళ్లలో విద్యార్థులు అత్యంత దయనీయమైన పరిస్థితిని ఎదుర్కొంటున్నట్లు ప్రత్యక్షంగా కొత్తగా బాధ్యతలు చేపట్టిన తెలంగాణ వుమన్ అండ్ చైల్డ్ కమిషన్ చైర్పర్సన్ నేరెళ్ల శారద తనిఖీలు చేయడం వల్ల బట్టబయలయ్యాయి.తమ పిల్లలకు మెరుగైన విద్య అందించాలనే తపనతో లక్షల రుపాయాలు వెచ్చిస్తూ, సుదూర ప్రాంతాలకు చెందిన వారు సైతం కార్పొరేట్ విద్యా సంస్థలలో చేర్పిస్తున్నారు. కాని అందుకు తగిన విధంగా విద్యార్థులకు వసతులు కల్పించే విషయంలో యాజమాన్యాలు అనుసరిస్తున్న తీరు కళ్లారా చూస్తే తప్ప తెలియదు. ప్రధానంగా ఈ విద్యా సంస్థల వైపు అధికారులు కన్నెత్తి చూడరు. లోపల ఏం జరుగుతుందో బయటికి తెలియకుండా జాగ్రత్త పడతారు. అవసరమైతే విద్యార్థులపై కఠిన చర్యలు తీసుకునే విషయంలో వెనుకాడరనే విమర్శలున్నాయి. కనీసం తల్లిదండ్రులను కూడా లోపలికి అనుమతించకపోవడం. వారు ఏ పరిస్థితులలో హాస్టళ్లో ఉంటున్నారు. ఎలా, ఏం తింటున్నారు.. అనే విషయాలపై బయటికి ఎవరు చెప్పినా, వారిని మానసిక వేధించడం, పనిష్మెంట్ కింద సస్పెండ్ చేయడం లాంటి దుర్మార్గపు పోకడలను అనుసరిసరిస్తున్నట్లు కమిషన్ చైర్ పర్సన్ పరిశీలనలో బయటపడ్డాయి. కాని వారిపై చర్యలు తీసుకునే ధైర్యం గత ప్రభుత్వాలు చేయలేదు. ఈ ప్రభుత్వమైనా ఆ దిశలో అడుగులు వేయాలని కోరుకుంటున్నారు.అయితే ప్రైవేట్ హాస్టళ్లలో మాత్రమే ఈ తనిఖీలు నిర్వహిస్తున్నారని, ప్రభుత్వ హాస్టళ్లను తనిఖీ చేయడం లేదని, అక్కడి పరిస్థితి, అక్కడ ఉన్న విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకోవాలనే ప్రశ్న ఉదయించడం సర్వసాధారణమే. కాని అందుకు ఆమె ధీటైన సమాధానం చెప్పారు. కేవలం ప్రైవేట్ సంస్థలు కాకుండా ప్రభుత్వ హాస్టళ్లు విజిట్ చేసిన సందర్భాలను గుర్తు చేస్తూ ఒక ఇంటర్వ్యూలో యాంకర్ అడిగిన ప్రశ్నకు జవాబిచ్చారు. అయితే వాటి పరిస్థితి లక్షలు పెట్టి చదివిస్తున్న హాస్టళ్లతో పోల్చడం సమంజసం కాదు. ప్రభుత్వ హాస్టళ్లలో పరిస్థితి అనుకున్న స్థాయిలో మెరుగ్గా లేకపోయినా, ప్రైవేట్ హాస్టళ్లలలో పరిస్థితి మరీ దయనీయంగా కనిపిస్తోంది.కమిషన్ చైర్ పర్సన్ నేరెళ్ల శారద విషయానికి వస్తే, ఒక ఉన్నతాశయంతో జెడ్పీటీసీగా ఎన్నికై రాజకీయాల్లోకి వచ్చిన ఆమె కాంగ్రెస్ పార్టీలో దశాబ్దాలుగా సేవలందిస్తు వస్తున్నారు. రాజకీయ ఉద్దండులు మాజీ మంత్రి ఎమ్మెస్సార్ శిష్యురాలిగా, దివంగత రాజశేఖర్ రెడ్డి ఆశీస్సులతో మాట తప్పని, మడమ తిప్పని సిద్దాంతాన్ని పునికిపుచ్చుకున్ననేరెళ్ల శారద వేసే ప్రతి అడుగుకు సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు శ్రీధర్ బాబు, ఉత్తమ్ కుమార్ రెడ్డితో పాటు మంత్రులు బలమైన ప్రోత్సాహాన్ని అందిస్తున్నట్లు ఆమె ఒక ఇంటర్వ్యూలో తెలిపారు. ముక్కుసూటిగా మాట్లాడే తత్వం, అందరికీ అర్థమయ్యే రీతిలో వివరించడంతో పాటు సమస్యలను ఆకలింపు చేసుకొని వాటి పరిష్కారానికి ఎంతదూరమైన వెళ్లేందుకు వెనుకాడని మనస్తత్వం వుమన్ కమిషన్ చైర్ పర్సన్ పదవిలో రాణించేందుకు దోహదపడింది.ఏ సమస్యనైనా చెప్పుకోలేక, లోలోపల కుమిలిపోతూ బాధ అనుభవిస్తున్న విద్యార్థినుల సమస్యలను పట్టించుకోవడం, తామున్నామన్న భరోసా కల్పించే విషయంలో ఒక బలమైన అడుగు పడిందని భావించవచ్చు. అయితే ఒకేసారి పూర్తిగా ప్రక్షాళన సాధ్యం కాకున్నా, అంచెలంచెలుగా మార్పుకు ఈ అడుగు శ్రీకారం కావాలని, ఇలాంటి ప్రయత్నానికి అందరి మద్దతు ఉంటేనే పరిస్థితులు మారుతాయని పరిశీలకులు విశ్వసిస్తున్నారు.

# వెలవెలబోతున్న సోషల్ మీడియా

## పాఫం...రేవంత్

హైదరాబాద్, జూలై 18, మీ కష్టం పగోడికి కూడా రావద్దు సీఎం సార్.. ఎంత పాపం ఇదీ.. మరీ ఇంత ఘోరమా.. దేన్నైతే ఆయుధంగా మలిచి బీఆర్ఎస్ ను గద్దెదించాడో అదే ఆయుధంతో ఇప్పుడు బీఆర్ఎస్ కొడుతుంటే పాపం రేవంత్ రెడ్డి ఉక్కిరి బిక్కిరి అవుతున్నాడు.. తట్టుకోలేకపోతున్నాడు. వేదికలపై ఇదే చెప్పుకొని బాధపడుతున్నాడు.సాధారణంగా అధికారంలో ఉంటే కొండంత బలం ఉంటుంది. ఆ బలంతో ఏమైనా చేయవచ్చు. ఈ కారు రేసింగ్ లో కేటీఆర్ ను జైలుకు పంపే సదావకాశం వచ్చినా రేవంత్ ఆ ధైర్యం చేయలేదు. ఎందుకంటే దాని వల్ల నష్టమే తప్ప లాభం లేదని స్వయంగా జైలుకెళ్లి సీఎం అయిన రేవంత్ కు విషయం బాగా తెలుసు. సానుభూతితో కేటీఆర్ తన ప్రభుత్వానికి ఎసరు పెడుతాడని తెలుసు. అందుకే కేసీఆర్, కేటీఆర్ ల విషయంలో రేవంత్ రెడ్డి ధైర్యంగా ముందడుగు వేయడం లేదు.ఇక గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ వ్యూహకర్త ఐడియాలజీతో సోషల్ మీడియా ద్వారా యుద్ధం చేసి గెలిచాడు రేవంత్ రెడ్డి. కేసీఆర్ ను గద్దెదింపడంలో ఇదే సోషల్ మీడియా కాంగ్రెస్ కు పాశుపతాస్త్రమైంది. ఎంతలా అంటే.. ఇన్ని సంక్షేమ పథకాలు పంచే బదులు ఓ 30 యూట్యూబ్ చానెల్స్ ను, సోషల్ మీడియాలను పెట్టుకుంటే మేం గెలిచే వాళ్లం అని స్వయంగా కేటీఆర్ అన్నారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు.అందుకే ఓడిపోగానే కేసీఆర్ చేసిన మొదటి పని.. చిన్నా చితక జర్నలిస్టులందరినీ చేరదేరి వారితో సోషల్ మీడియా సైన్యాన్ని తయారు చేసి రేవంత్ రెడ్డి మీదకు వదిలారు. వారు తెలంగాణలో చీమ చిటుక్కుమన్నా.. రేవంత్ కు అంటగట్టి నానా యాగీ చేస్తున్నారు.ఎంత కంట్రోల్ చేద్దామన్నా ఇది రేవంత్ చేయి దాటిపోయింది. అప్పట్లో మహబూబ్ నగర్ లో రైతులపై అఘాయిత్యం కానీ.. హైడ్రా కూల్చివేతలు.. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో బుల్డోజర్ తవ్వకాలు ఇలా మొత్తం రేవంత్ ఇమేజ్ ను జాతీయ స్థాయిలో డ్యామేజ్ చేయించడంలో కేటీఆర్ సక్సెస్ అయ్యారు.ఇప్పుడు ఏకంగా తెలంగాణలోనే రేవంత్ రెడ్డి ప్రభుత్వం అధికారంలో ఉండగానే.. ఆయనకే వ్యతిరేకంగా రేవంత్ రెడ్డి ం-జి అవినీతి పేరిట హోర్డింగులు పెట్టించి కాంగ్రెస్ ప్రభుత్వం పరవు తీస్తున్నారంటే బీఆర్ఎస్ క్యాంపెయిన్ ఏ స్థాయిలో ఉందో అర్థం చేసుకోవచ్చు. బీఆర్ఎస్ సోషల్ దెబ్బకు కాంగ్రెస్ విలవిలలాడుతోంది. రేవంత్ రెడ్డికి తలబొప్పి కడుతోంది. ‘ఫాఫం రేవంత్ రెడ్డి’ అని బిత్తిరి సత్తి భాషలో వాపోవడం తప్ప మనం చేసేది ఏమీ లేదు..

# కన్నుల పండువగా ఊంజలి సేవోత్సవం

యాదగిరిగుట్ట జూలై 18 తెలంగాణ తిరుపతిగా... ఆధ్యాత్మిక కేంద్రంగా భాసిల్లుతున్న యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి దేవస్థానం సేవలకు ప్రసిద్ధి. శుక్రవారం కొండపైన శ్రీ స్వామివారి ఆలయంలో ఆండాళ్ అమ్మవారికి పాంచరాత్ర ఆగమ శాస్త్రం ప్రకారం ఊంజలి సేవొత్సవాన్ని ఆలయ అర్చకులు ఘనంగా ...శాస్త్రోక్తంగా నిర్వహించారు. సాయంత్రం వేళ అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి ఊరేగించారు. కన్నుల పండుగగా కొనసాగిన ఈ ఉత్సవంలో అమ్మవారికి మహిళలు మంగళ హారతులతో స్వాగతం పలికారు. ఈ సేవోత్సవాన్ని పురస్కరించుకొని అమ్మవారిని ఆలయంలో అధిష్టింపజేశారు.

# రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మూడు ఏనుగులు మృతి

ఖరగ్‌పూర్ జూలై 18 ఓ ఏనుగుల మంద రైల్వే ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొట్టడంతో మూడు ఏనుగులు మృతిచెందాయి. వాటిలో ఒక తల్లి ఏనుగు కాగా రెండు గున్న ఏనుగులు ఉన్నాయి. పశ్చిమబెంగాల్ రాష్ట్రంలోని బస్తోలా రైల్వేస్టేషన్ సమీపంలో ఈ ఘటన చోటుచేసుకుంది.ఖరగ్‌పూర్-టాటానగర్ రైల్వే మార్గంలో ఏడు ఏనుగులతో కూడిన ఓ మంద ట్రాక్ దాటుతుండగా రైలు ఢీకొట్టింది. ఈ ఘటనలో తల్లి ఏనుగు సహా దాని రెండు పిల్లలు అక్కడికక్కడే మరణించాయి. సమాచారం అందుకున్న రైల్వే పోలీసులు ఘటనా ప్రాంతానికి చేరుకుని రెస్క్యూ ఆపరేషన్ నిర్వహించారు.ఏనుగుల కళేబరాలను క్రేన్ సాయంతో ట్రాక్‌పై నుంచి తొలగించి రైళ్ల రాకపోకలను పునరుద్ధరించారు. కాగా రైలు ప్రమాదాల్లో ఏనుగులు మరణించడం ఇదే తొలిసారి కాదని, దేశవ్యాప్తంగా పలు సందర్భాల్లో రైళ్లు ఢీకొట్టడంతో ఏనుగులు మృతిచెందాయని జంతు ప్రేమికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు తగు చర్యలు తీసుకోవాలని అంటున్నారు.

# కేటీఆర్, లోకేష్ డిన్నర్ మీటింగ్ .



హైదరాబాద్, జూలై 18 తెలంగాణ రాజకీయాల్లో సంచలనం జరగబోతుందా? ఉప్పు, నిప్పులు కలవడానికి కారణాలేంటి? ఇదే ఇప్పుడు తెలంగాణలో హాట్ టాపిక్ గా మారింది. బీఆర్ఎస్, తెలుగుదేశం పార్టీ రెండూ ఒకరంటే ఒకరికి పడవు. అది జగమెరిగిన సత్యం. కేసీఆర్, జగన్ కు, చంద్రబాబు, రేవంత్ రెడ్డిలకు మధ్య ఉన్న కెమెస్ట్రీ అందరికీ తెలుసు. తెలుగుదేశం పార్టీ నుంచి వచ్చిన కేసీఆర్ వేరే పార్టీ పెట్టుకుని ముఖ్యమంత్రి అయినప్పటికీ చంద్రబాబును తొలి నుంచి వ్యతిరేకించడంలో ముందుంటారు. అందుకే జగన్ కు దగ్గరయ్యారు. జగన్, కేసీఆర్ లు రెండు రాష్ట్రాలకు ముఖ్యమంత్రులుగా ఉన్నప్పుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రుల మధ్య అనేక సార్లు చర్చలు జరిగాయి. ఒకరి వద్దకు మరొకరు వెళ్లి కలుసుకుని కష్టసుఖాలను మాట్లాడుకున్నారు. ఇప్పుడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కాంగ్రెస్ పార్టీలో ఉన్నారు. ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు ఎన్డీఏ కూటమిలో భాగస్వామిగా ఉన్నారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకు జాతీయ స్థాయిలో పడకపోయినా, వీరిద్దరి మధ్య సత్సంబంధాలున్నాయన్నది వాస్తవం. అందుకే ఇప్పటికే ఒకసారి హైదరాబాద్ లోని ప్రజాభవన్ లో సమావేశమై ఇరు రాష్ట్రాల మధ్య విభజన సందర్భంగా ఏర్పడిన సమస్యలను పరిష్కరించుకునే దిశగా చర్చలు జరిగాయి. తాజాగా ఢిల్లీలో గోదావరి, కృష్ణా నదీ జలాల వాటాపై కూడా ఇరు రాష్ట్రాల ముఖ్మమంత్రుల సమావేశం జరిగింది. ఎవరు అధికారంలో ఉన్నా రెండు తెలుగు రాష్ట్రాల మధ్య సయోధ్య కలిగి ఉండటం అందరూ హర్షించదగ్గ విషయమే. కానీ ఇక్కడ అర్థం కాని విషయమేంటంటే.. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సమావేశం అవ్వడంపైనే చర్చ జరుగుతుంది. ఇది అఫిషియల్ మీటింగ్ కాదు. డిన్నర్ మీటింగ్ అని సాక్షాత్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. ఇరువురు నేతలు యువ నేతలు కలవడంతో ఖచ్చితంగా తాజా రాజకీయాలపై చర్చ జరిగి ఉంటుందన్న అంచనాలు మాత్రం వినపడుతున్నాయి. అయితే ఏ అంశంపై చర్చించడానికి కేటీఆర్, లోకేశ్ కలిశారన్నది తెలంగాణ రాజకీయాల్లో హాట్ టాపిక్ గా మారింది. స్థానిక సంస్థల ఎన్నికలపై వీళ్లిద్దరూ మాట్లాడుకున్నారా? అంటే రెండు పార్టీలు కలసి పోటీ చేసే అవకాశం లేదు కాబట్టి ఆ విషయం మాత్రం కాదని అందరికీ తెలుసు. కాకుంటే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపైనే కేటీఆర్, లోకేశ్ చర్చించి ఉంటారని అంటున్నారు. జూబ్లీ హిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపీనాథ్ మృతి చెందినప్పుడు కుటుంబ సభ్యులను పరామర్శించడానికి వచ్చారు. మాగంటి గోపీనాథ్ 2014లో టీడీపీ గుర్తుపై గెలిచి తర్వాత బీఆర్ఎస్ లోకి మారారు. త్వరలో జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలోనే జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో మాట్లాడుకునేందుకు మాత్రమే ఈ ఇద్దరు నేతలు కలిసినట్లు ప్రచారం జరుగుతుంది. మాగంటి గోపీనాథ్ కుటుంబం నుంచి ఎవరినైనా పోటీకి దింపాలా? మరెవరైనా అభ్యర్థిని బరిలోకి దింపితే ఎలా ఉంటుందన్న దానిపై ఇద్దరి మధ్య చర్చ జరుగినట్లు తెలిసింది. కేటీఆర్, లోకేశ్ భేటీలో కేవలం జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక మీద మాత్రమే చర్చ జరిగి ఉండవచ్చన్న అభిప్రాయం వ్యక్తమవుతుంది. మొత్తం మీద ఇద్దరు యువనేతల కలయిక మాత్రం తెలంగాణ రాజకీయాల్లో కాక పుట్టిస్తుందనే చెప్పాలి.

# క్రెడిట్ వార్ షురూ

హైదరాబాద్, జూలై 18, తెలంగాణ వాటర్ వార్‌లో నయా ట్రెండ్ షురూ అయింది. ప్రాజెక్టులు, వాటి ఖర్చుల లెక్కలు, అవినీతి ఆరోపణలు, అంకెలు-రంకెలు పక్కకుపోయాయి. ప్రస్తుతం నీటి పారుదల రాజకీయం ప్రవహిస్తోంది. ప్రాజెక్టుల చుట్టూ లేటెస్ట్ పొలిటికల్ రౌండ్ షురూ అయింది. ప్రాజెక్టుల నుంచి నీటి విడుదల విషయంలో అధికార ప్రతిపక్షాల మధ్య మాటల తూటాలు పేలుతున్నాయి. గత బీఆర్ఎస్ సర్కార్?సాగునీటి ప్రాజెక్టులను నిర్లక్ష్యం చేసిందని అధికార కాంగ్రెస్ ఆరోపిస్తోంది. ప్రాజెక్టుల నుంచి కాంగ్రెస్ సర్కార్ విడుదల చేస్తున్న ప్రతి నీటిబొట్టు తమ కష్టమే అంటోంది గులాబీ పార్టీ. నీటి విడుదల తమ పుణ్యమే అంటూ క్లెయిమ్ చేసుకుంటోంది బీఆర్ఎస్..లేటెస్టుగా భద్రాద్రి సీతారామ ప్రాజెక్ట్ నుంచి గోదావరి జలాలను విడుదల చేశారు. అశ్వాపురం మండలం బీ.జీ. కొత్తూరు దగ్గర.. మొదటి లిఫ్ట్ పంప్ హౌస్ నుంచి గోదావరి జలాలు ప్రవహించాయి. సాగర్ ఆయకట్టుకు నీటి విడుదల ఆలస్యం కావడంతో.. పంటలు ఎండకుండా గోదావరి జలాలను విడుదల చేసినందుకు మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డికి మంత్రి తుమ్మల కృతజ్ఞతలు తెలిపారు.ఇదంతా తమ కష్టమే అంటోంది బీఆర్ఎస్. గతంలో కేసీఆర్ ముందుచూపుతో గోదావరి జలాలను ఖమ్మం జిల్లాకు తరలించి సస్యశ్యామలం చేయాలన్న సంకల్పంతో నిర్మించిన సీతారామ ప్రాజెక్టు ఫలాలు రైతులకు అందడం సంతోషంగా ఉందన్నారు మాజీ మంత్రి హరీష్ రావు. సీతారామ ప్రాజెక్టు మోటార్లు ఆన్ చేసినట్టే, కన్నెపల్లి పంప్ హౌస్ నుంచి మోటార్లు ఆన్ చేసి సాగు నీటి కోసం ఎదురుచూస్తున్న రైతాంగాన్ని ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని బీఆర్ఎస్ పక్షాన డిమాండ్ చేస్తున్నామన్నారు హరీష్. ఈమేరకు ఆయన చీలో పోస్ట్ చేశారు. సీతారామ ప్రాజెక్ట్ నుంచి జలాల విడుదల క్రెడిట్ తమదేనంటూ చెప్పకనే చెప్పారు హరీష్.ఇక కొద్ది రోజుల ముందు కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారు.

అప్పుడు కూడా ఇలాంటి ట్వీట్‌తోనే పొలిటికల్ హీట్ పెంచారు హరీష్. సాగునీరందక అవస్థపడుతున్న లక్షలాదిమంది రైతులతో తరలివచ్చి మోటార్లు ఆన్ చేస్తామంటేగాని ప్రభుత్వంలో చలనం రాలేదని, తాము ప్రశ్నించాకే.. కల్వకుర్తి ప్రాజెక్టు నీటిని విడుదల చేశారని మాజీ మంత్రి హరీశ్‌రావు ఎక్స్‌లో పోస్ట్ చేశారు. అది తమ విజయమే అంటూ తమ ఖాతాలో వేసేసుకున్నారు హరీష్‌రావు. బొట్టుబొట్టులో రాజకీయంతో తెలంగాణ పాలిటిక్స్ వేడెక్కాయి.

# ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతే తస్మాత్ జాగ్రత్త...

× తెలంగాణ సొమ్ము అంతా దోచుకున్నారు...
× ప్రజల సొమ్ముతో అమెరికాలో ఇండ్లు కొన్నావు...
× కేటీఆర్ థర్డ్ క్లాస్ పర్సంవి
× మేడీగడ్డ చర్చకు సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వస్తాడు....?
× నీ స్థాయికి ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ చాలు
× టీపీసీసీ జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం

హైదరాబాద్ జూలై 18ఇష్టం వచ్చినట్టు బూతులు మాట్లాడుతే తస్మాత్ జాగ్రత్త...అని టీపీసీసీ జనరల్ సెక్రటరీ గజ్జెల కాంతం హెచ్చరించారు.తెలంగాణ సొమ్ము అంతా దోచుకున్నారు... ప్రజల సొమ్ముతో అమెరికాలో ఇండ్లు కొన్నావు...కాని నీతి నిజాయితీగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారన్నారు.జలశక్తి మంత్రితో సీఎంల సమావేశం జరిగింది...ఆ విషయాన్ని స్పష్టంగా సీఎం రేవంత్ రెడ్డి క్లియర్ గా చెప్పిండు..చంద్రబాబుకు నీళ్ళు.... రాహుల్ గాంధీకి మూటలు...మాట్లాడటం విడ్డూరం..గౌరవ సోనియా కుటుంబం అంటేనే నీతి నిజాయితీ...ఈ దేశ ప్రజల కోసం పనిచేసిన నెహ్రూ కుటుంబం ఆస్తి అంతా పేద ప్రజలకు ఖర్చు చేశారు..సోనియమ్మ, రాహుల్ గాంధీకి స్వంతంగా ఇల్లు లేదు.. ఎంపీ క్వార్టర్స్ లో ఉంటున్నారు.దేశం కోసమే గాంధీకుటుంబం పనిచేస్తుంది.దేశం కోసం రాజీవ్ గాంధీ ప్రాణాలు అర్పించారు..నీతి నిజాయితీగా సీఎం రేవంత్ రెడ్డి పనిచేస్తున్నారు..రోజుకు 18 గంటలు పనిచేస్తున్న ఏకైక సీఎం రేవంత్ రెడ్డి..గోదావరి, కృష్ణ నీళ్ళ విషయంలో నాడు జగన్ తో ఇంట్లో కలిసి మెలిసి తినలేదా!??రోజా ఇంట్లో భోజనం చేసి రాయలసీమను రతనాల సీమగా చేస్తానని చెప్పలేదా ?మూడు వేల టీఎంసీల మిగులు జలాలున్నాయనీ కేసీఆర్ జగన్ తో చెప్పలేదా !???బిడ్డా కేటీఆర్ తస్మాత్ జాగ్రత్త... నువ్వు పెద్ద సంసారిలాగా మాట్లాడకు కేటీఆర్రెండు రాష్ట్రాల సీఎంలు,సీఎస్ అధికారులందరి సమక్షంలో బహిరంగంగా చర్చ జరిగింది..మీరు ప్రగతి భవన్ లో జగన్ తో... రోజా ఇంట్లో నీటి మీద చర్చ చేసి పంపకాలు చేసుకోలేదా?కేంద్ర ప్రభుత్వం పిలిస్తే పోకుండా హరీష్ రావును పంపించారు..ఆనాడు నీళ్ళ విషయంలో ఏమీ పీకారు..ఫాంహౌస్ లో 2012లో ఇదే జగన్ తో అర్ధరాత్రి కేసీఆర్ మాట్లాడలేదా ??ప్రతి డిపార్ట్మెంట్ లో ఆంధ్ర ఆఫీసర్లే ఉన్నారు కదాఆంధ్రా బడాబాబులతోనే దోచిపెట్టి ప్రభుత్వాన్ని నడిపించుకున్నారు....బీసీలకు 42% రిజర్వేషన్లు కల్పిస్తుంటే అరవడం ఎందుకు !?గతంలో మీరు బీసీలకు ఏమీ చేశారు....మేడీగడ్డ చర్చకు మా కరీంనగర్ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, రైతులు, అధికారులు వస్తారు..నీ స్థాయికి సీఎం రేవంత్ రెడ్డి ఎందుకు వస్తాడు....?థర్డ్ క్లాస్ పర్సన్ కేటీఆర్నీ అయ్య కేసీఆర్ ను అసెంబ్లీకి రమ్మను అక్కడ చర్చ చేస్తాడు.. మా సీఎం....ఫోన్ ట్యాపింగ్, ఈ కార్ రేస్ , కాళేశ్వరం కమిషన్ దోపిడీ ఇవన్నీ విచారణలు కొనసాగుతున్నాయి..కచ్చితంగా 43% రిజర్వేషన్లు అమలు చేసి చూపిస్తాంఎస్సీ వర్గీకరణ చేశాం...బడుగు బలహీన వర్గాల ప్రజలు బాగు కోసం పనిచేస్తాం...బీసీ బిడ్డా ఈటెల రాజేందర్ ను అవమానంగా పార్టీ నుంచి బయటకు పంపించారు..గతంలో డిప్యూటీ సీఎం రాజయ్యను బర్తరఫ్ చేసి అవమానించలేదా !?దళితులకు మూడు ఎకరాల భూమి, ఇంటికో ఉద్యోగం, నిరుద్యోగ భృతి, బీసీ బంద్,దళితుని సీఎం చేస్తాననీ మోసం చేయలేదా !?మేము దాడులు చేస్తే నువ్వు తట్టుకోలేవు....మేము స్టార్ట్ చేస్తే టీ న్యూస్ ఉంటదా..?కేటీఆర్ దొరంహకారం తగ్గించుకో బిడ్డా గతంలో నన్ను కూడా బెదిరించే ప్రయత్నం చేశావ్ ... తస్మాత్ జాగ్రత్త

# మహారాష్ట్రలోకి తెలంగాణ గ్రామాలు

అదిలాబాద్, జూలై 18, నీళ్లు, నిధులు, నియామకాల నినాదంతో దాదాపు 13 ఏళ్లు పోరాడిన తెలంగాణ సమాజం చివరకు 2014లో ప్రత్యేక రాష్ట్రం సాధించుకుంది. రాష్ట్ర విభజన సమయంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ఏడు గ్రామాలను ఏపీలో కలిపేశారు. 11 ఏళ్లు గడిచినా ఆ ఏడు గ్రామాల ప్రజలు ఇప్పటికీ తమను తెలంగాణలో విలీనం చేయాలని కోరుతున్నారు. తెలంగాణలో పదేళ్లు అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ఇందుకోసం ఎలాంటి ప్రయత్నం చేయలేదు. ఇప్పుడు అధికారం పోగానే మళ్లీ ఏడు గ్రామాలను తెలంగాణలో కలపాలని కోరుతోంది. ఇక ఇప్పుడు మరో 14 గ్రామాలను లాక్కునేందుకు మహారాష్ట్రలోని బీజేపీ సర్కార్ పావులు కదుపుతోంది.తెలంగాణలోని రజురా, జివాటి తాలూకాల్లో ఉన్న 14 గ్రామాలను మహారాష్ట్రలోని చంద్రపూర్ జిల్లాలో విలీనం చేసే ప్రక్రియను మహారాష్ట్ర ప్రభుత్వం ప్రారంభించింది. మహారాష్ట్ర రెవెన్యూ మంత్రి చంద్రశేఖర్ బవన్కులే ఈ విషయాన్ని వెల్లడించారు. ఈ గ్రామాలు దీర్ఘకాలంగా సరిహద్దు వివాదంలో ఉన్నాయి. ఈ నిర్ణయం ఈ సమస్యను పరిష్కరించడంలో కీలకమైన అడుగుగా భావిస్తున్నారు. ఈ 14 గ్రామాల ప్రజలు తమను ఎప్పటి నుంచో మహారాష్ట్రలో విలీనం చేయాలని కోరుతున్నారట. జమాబందీ రికార్డుల ప్రకారం, ఈ గ్రామాలు మహారాష్ట్ర భూభాగంలోనే ఉన్నట్లు చూపుతున్నాయని మహారాష్ట్ర మంత్రి బవన్కులే తెలిపారు. ఈ గ్రామాలు ప్రస్తుతం తెలంగాణ, మహారాష్ట్ర రెండు రాష్ట్రాల ఓటరు జాబితాలో ఉన్నాయి. దీని వల్ల గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచి ప్రయోజనాలు పొందుతున్నారు.ఈ గ్రామాలు 1956 నుంచి మహారాష్ట్ర, తెలంగాణ (గతంలో ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా) మధ్య 80 చదరపు కిలోమీటర్ల వివాదాస్పద భూభాగంలో ఉన్నాయి. ఈ సమస్య సుప్రీం కోర్టులో పెండింగ్‌లో ఉంది, కానీ గ్రామస్తులు రెండు రాష్ట్రాల నుంచి?ప్రయోజనాలు పొందుతూ రెండు రాష్ట్రాల గుర్తింపును కలిగి ఉన్నారు. మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్ ఈ విలీన నిర్ణయాన్ని సమర్థించారు. ఇది దీర్ఘకాల సమస్యకు పరిష్కారం కాగలదని భావిస్తున్నారు.ఈ గ్రామాల్లోని జనాభా ప్రధానంగా మరాఠీ మాట్లాడే ఎస్సీ సామాజిక వర్గాలవారు. 1970?71 నుంచి మహారాష్ట్రలోని నాందేడ్, పర్భణీ, జల్నా జిల్లాల నుంచి వలస వచ్చిన కొంతమంది ముస్లింలు ఉన్నారు. ఈ విలీనం వారి అడ్మినిస్ట్రేటివ్ సమస్యలను పరిష్కరించి, భూమి హక్కులను స్థిరీకరించడంతోపాటు రాజకీయ, ఆర్థిక స్థిరత్వాన్ని తీసుకురావాలని మహారాష్ట్ర ప్రభుత్వం భావిస్తోంది. అయితే తెలంగాణ ప్రజలు మాత్రం కేంద్రంలో, మహారాష్ట్రలో అధికారంలో ఉన్నామని మా గ్రామాలను లాక్కుంటారా.. ఏమిటీ అరాచకం అని ప్రశ్నిస్తున్నారు

# 50 ఉత్తమ జిల్లాల్లో జనగామ జిల్లాకు చోటు

వరంగల్, జూలై 18, దేశంలోనే 50 ఉత్తమ జిల్లాల్లో జనగామ జిల్లాకు చోటు దక్కించుకుంది. ఇక తెలుగు రాష్ట్రాల నుంచి ఈ జాబితాలోకి ఎక్కిన ఏకైక జిల్లా కూడా జనగామ మాత్రమే కావడం విశేషం. జనగామ జిల్లాకు దక్కిన ఈ ఘనత వెనుక ఉన్న కలెక్టర్‌పై ఇప్పుడు ప్రశంసల జల్లు కురుస్తోంది. జనగామ జిల్లా కలెక్టర్‌ను ఆదర్శంగా తీసుకోవాలని.. రాష్ట్రంలోని ఇతర జిల్లాల కలెక్టర్లకు సీఎం రేవంత్ రెడ్డి సూచించడం గమనార్హం. ఇంతకీ జాతీయ స్థాయిలో జనగామ జిల్లాకు దక్కిన గౌరవం ఏంటి. ఏ విషయంలో జనగామ జిల్లా.. దేశంలోనే పేరు తెచ్చుకుంది. దాని వెనుక కలెక్టర్ పాత్ర ఏంటి అనే వివరాలు ఈ స్టోరీలో చూద్దాం.'సదువు చారెడు.. బలపాలు దోసెడు' అనే సామెత మనం తరచూ వింటూనే ఉంటాం. అంటే చదివిన చదువు వల్ల వచ్చే జ్ఞానం కంటే అందుకు ఖర్చు పెట్టే డబ్బులే ఎక్కువ అని అర్థం. ప్రస్తుత సమాజంలో చదువుల సంగతి అలానే తయారైంది. యూనిఫామ్, బ్యాగు, పుస్తకాలు, షూ, టై, బెల్ట్ అన్నీ వేసుకున్ని టిప్ టాప్‌గా తయారై.. ఆటోలు, బస్సుల్లో స్కూలుకు వెళ్తు?న్న పిల్లలు.. చదువు వరకు వచ్చేసరికి మాత్రం అ, ఆలు.. ం, ః, అ, ఆ లు చెప్పడానికి కూడా కష్టపడుతున్నారు. ఇక పైతరగతులకు వెళ్లినా కనీస నాలెడ్జ్ లేకుండా ఏదో 'మమ' అంటూ నెట్టుకొస్తున్నారు. ఏటా వేలకు వేలు ఫీజు కట్టడం మాత్రమే కాకుండా.. ప్రాజెక్టులు, ఇతర ఖర్చులు అంటూ.. విద్యార్థుల తల్లిదండ్రుల రక్తాన్ని ప్రైవేటు స్కూళ్లు లాగేస్తున్న సంఘటనలు చూస్తూనే ఉన్నాం. సరే ఎంతైనా ఖర్చు పెట్టి పిల్లల్ని చదివిద్దామంటే వారికి సరైన చదువు రావడం లేదు. ప్రైవేటు స్కూళ్ల దందాతో చదువు సంగతి పక్కన పెడితే.. తల్లిదండ్రుల జేబులు గుల్ల అవుతున్నాయి. ఇలాంటి తరుణంలో కేంద్రం చేపట్టిన ఓ సర్వేలో తెలుగు రాష్ట్రాల నుంచి ఒకే జిల్లా ఎంపికైంది.కేంద్ర ప్రభుత్వం.. దేశవ్యాప్తంగా అనేక సర్వేలు నిర్వహిస్తూ ఉంటాయి. రకరకాల అంశాలపై సర్వేలు చేయించి.. అందులో ప్రతిభ కనబరిచిన రాష్ట్రాలు, జిల్లాలు, గ్రామాలకు అవార్డులు అందిస్తూ ఉంటాయి. తాజాగా కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన ఒక సర్వేలో జనగామ జిల్లా కు చోటు దక్కింది. జాతీయ స్థాయిలో జనగామ జిల్లాకు ఒక గొప్ప ఘనత దక్కింది. విద్యార్థుల్లో నేర్చుకునే సామర్థ్యం (అభ్యసన సామర్థ్యం) ఆధారంగా దేశవ్యాప్తంగా ఉత్తమంగా నిలిచిన తొలి 50 జిల్లాలను ఎంపిక చేయగా.. అందులో జనగామ జిల్లా కూడా ఉండటం విశేషం. అయితే తెలుగు రాష్ట్రాల్లో ఈ టాప్-50లో చోటు దక్కించుకున్న ఒకే ఒక్క జిల్లాగా జనగామ నిలిచింది. అయితే ఈ ఘనతకు ప్రధాన కారణం.. జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అని సంబంధిత అధికారులు వెల్లడించారు. జనగామ జిల్లా సాధించిన ఘనతపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. కలెక్టర్‌ను పొగడ్తలతో ముంచెత్తారు.దేశంలోని అందరు విద్యార్థులకు నాణ్యమైన, మెరుగైన విద్యను అందించాలి అనేది కేంద్ర ప్రభుత్వం లక్ష్యం. అయితే ఏ తరగతి విద్యార్థులు.. ఆ తరగతికి సంబంధించిన పూర్తి విషయాలు నేర్చుకోవాలి. కానీ విద్యార్థులు అలా నేర్చుకోవడం లేదని గుర్తించిన కేంద్రం.. పిల్లల అభ్యసన సామర్థ్యాలను పరీక్షించాలని నిర్ణయం తీసుకుంది. ఇందులో భాగంగానే గత కొన్నేళు ్లగా.. దేశంలోని అన్ని రాష్ట్రాల్లో పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్ (పీఆర్ఎస్) పేరుతో ఒక సర్వేను నిర్వహిస్తోంది. తాజాగా 2024 ఏడాదికి గానూ దేశవ్యాప్తంగా నిర్వహించిన పరఖ్ రాష్ట్రీయ సర్వేక్షణ్‌లో జనగామ జిల్లా ఎంపికైంది. అయితే రాష్ట్రం పరంగా చూస్తే మాత్రం తెలంగాణ కాస్త వెనకబడింది. తరగతికి తగిన అభ్యసన సామర్థ్యాల్లో తెలంగాణ.. 3, 6వ తరగతుల్లో 26వ స్థానం.. 9వ తరగతిలో 17వ స్థానంలో నిలిచింది.దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన కొన్ని ప్రభుత్వ, ప్రైవేట్, ఎయిడెడ్ స్కూళ్లలోని స్టూడెంట్స్‌కు గతేడాది డిసెంబర్ 4వ తేదీన పరీక్షలు నిర్వహించారు. మొత్తంగా 781 జిల్లాల నుంచి విద్యార్థులు ఈ సర్వేలో పాలు పంచుకున్నారు. ఆ పరీక్ష ఫలితాలను ఇటీవలే కేంద్ర విద్యాశాఖ విడుదల చేసింది. ఇందులో దేశంలోని అత్యుత్తమ 50 జిల్లాలను 3, 6, 9 తరగతుల వారీగా సెలెక్ట్ చేసింది. 3వ తరగతిలో 16వ స్థానంలో నిలిచిన జనగామ జిల్లా.. 6వ తరగతిలో 35వ స్థానం, 9వ తరగతిలో 33వ స్థానాన్ని దక్కించుకుని.. దేశంలోని ఉత్తమ 50 జిల్లాల్లో ఒక జిల్లాగా ఘనత సాధించింది. ఇక దక్షిణ భారత రాష్ట్రాల్లో కేరళలోని కొన్ని జిల్లాలు మినహా.. ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల్లో ఉన్న ఏ ఒక్క జిల్లా కూడా ఈ 50 ఉత్తమ జిల్లాల్లో లేకపోవడం గమనార్హం.ఇక అభ్యసన సామర్థ్యాల్లో జాతీయ స్థాయిలో ఈ ఘనత సాధించడం వెనుక జనగామ జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా కృషి ఎంతో ఉంది. 6 నెలల పాటు జిల్లావ్యాప్తంగా పలు కార్యక్రమాలను ఏర్పాటు చేసిన కలెక్టర్.. స్వయంగా వాటిని పర్యవేక్షించి.. చివరికి ఫలితం సాధించారు.గతేడాది జూన్‌లో అకడమిక్ ఇయర్ మొదలైనప్పటి నుంచే విద్యార్థుల్లో అభ్యసన సామర్థ్యాలపై కలెక్టర్ రిజ్వాన్ బాషా బాగా ఫోకస్ పెట్టారు. టీచర్లకు ట్రైనింగ్ ఇచ్చి.. ప్రశ్నలను తయారు చేయించారు. సర్వేపై స్పెషల్ క్లాసులు పెట్టి.. జిల్లా రిసోర్స్‌పర్సన్లతో ప్రత్యేక మెటీరియల్‌ను రూపొందించారు. సీనియర్ హెడ్‌మాస్టర్లు, జిల్లా రిసోర్స్‌పర్సన్లతో కమిటీలను ఏర్పాటు చేసి.. స్కూళ్లకు వెళ్లి మోడల్ ఎగ్జామ్స్ నిర్వహించారు. గూగుల్ మీట్ ద్వారా స్టూడెంట్స్‌తో కలెక్టర్ మాట్లాడారు. నవంబరు 15వ తేదీ నుంచి అన్ని స్కూళ్లలో స్పెషల్ స్టడీ అవర్ నిర్వహించి.. మొత్తంగా 25 రకాల కార్యక్రమాలు జరిపి చివరికి లక్ష్యాన్ని చేధించారు.జనగామ జిల్లా కలెక్టర్‌గా బాధ్యతలు చేపట్టకముందు.. రిజ్వాన్ బాషా 2020లో ఆదిలాబాద్ జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేశారు. 2017లో అభ్యసన సామర్థ్యాల్లో చిట్టచివరి స్థానంలో ఉన్న ఆదిలాబాద్.. 2021 సర్వే కోసం చేపట్టిన కొన్ని చర్యలతో గణనీయమైన అభివృద్ధి సాధించింది. ఆ తర్వాత జనగామ జిల్లాకు వచ్చిన రిజ్వాన్ బాషా.. ఆదిలాబాద్‌లో చేపట్టిన కార్యక్రమాలను ఇక్కడ కూడా అమలు చేయడంతో.. ఈ విజయం సాధ్యమైంది. పిల్లలకు అవగాహన కల్పించడమే కాకుండా.. టీచర్లలోనూ చైతన్యం తెచ్చి.. విభిన్నమైన ప్రశ్నలు తయారు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. ప్రశ్నను ఎలా మార్చి ఇచ్చినా.. సరైన జవాబు రాసేలా విద్యార్థులను తీర్చిదిద్దినట్లు చెప్పారు. దాని ఫలితమే జనగామ ఉత్తమ జిల్లాగా నిలిచేలా చేసిందని.. పదో తరగతిలోనూ జనగామ జిల్లా తెలంగాణలో రెండో స్థానంలో నిలిచిందని వెల్లడించారు.జనగామ జిల్లా సాధించిన ఘనతపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎక్స్ వేదికగా స్పందించారు. విద్యార్థుల అభ్యసన సామర్థ్యాల్లో దేశంలోని 50 అత్యుత్తమ జిల్లాల్లో తెలంగాణ నుంచి జనగామ చోటు సంపాదించడం హర్షించదగిన విషయమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా.. అధికార యంత్రాంగం పనిచేస్తే ఫలితాలు అద్భుతంగా ఉంటాయనడానికి ఇదే నిదర్శనమని చెప్పారు. ఈ విజయానికి కారణమైన కలెక్టర్ రిజ్వాన్ బాషా ఆదర్శనీయుడని కొనియాడారు. ఈ సందర్భంగా ఆయనకు ప్రత్యేక అభినందనలు తెలిపారు. జనగామ విజయం మిగతా జిల్లాల కలెక్టర్లకు స్ఫూర్తి కావాలని ఆశిస్తున్నానని సీఎం పేర్కొన్నారు.కలెక్టర్ రిజ్వాన్ బాషా లాగే మిగిలిన అధికారులు కూడా స్కూళ్లు, కాలేజీలపై కొంచెం ప్రత్యేక శ్రద్ధ పెట్టి.. అందుకు తగిన కార్యక్రమాలను చేపడితే విద్యార్థులు మరిన్ని మెరుగైన ఫలితాలు సాధిస్తారు అని చెప్పడానికి జనగామ సాధించిన విజయమే ఒక ఉదాహరణ.

# 2034 వరకు నేనే ముఖ్యమంత్రిని సీఎం రేవంత్ రెడ్డి

నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ మండలం జటప్రోలులో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేయడం తన బాధ్యత అంటూ స్పష్టం చేశారు. వెనుకబడిన కొల్లాపూర్ ప్రాంతానికి ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. పాలమూరు ప్రాజెక్టులను రెండేళ్లలో పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు. డిసెంబర్లోగా భూసేకరణ పూర్తి చేసి, కృష్ణా జలాలను పొలాలకు తీసుకొస్తామని భరోసా ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తొలి ఏడాదిలోనే రూ.21వేల కోట్ల రైతు రుణమాఫీ చేసినట్లు గుర్తు చేసారు. పాలమూరు పచ్చగా మారాలని, కాంగ్రెస్ ప్రభుత్వం ఈ లక్ష్యం కోసం కృషి చేస్తోందని సీఎం స్పష్టం చేశారు. రేవంత్ తన ప్రసంగంలో కేసీఆర్, కేటీఆర్ లపై వరుస విమర్శలు చేసారు. కేసీఆర్ హయంలో రూ.25వేల కోట్లు ఖర్చు చేసి ఉంటే పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ఇప్పటికే పూర్తయ్యేదన్నారు. . జిల్లాకు చెందిన వివిధ ప్రాజెక్టులను పక్కన పెట్టారని ఆరోపించారు. తెలంగాణకు ఉమ్మడి రాష్ట్రంలో కంటే కేసీఆర్ హయాంలోనే ఎక్కువ అన్యాయం జరిగిందని ముఖ్యమంత్రి విమర్శించారు. కేసీఆర్ హయాంలో ఎస్సీ, ఎస్టీ వర్గీకరణ హామీలు నెరవేరలేదని అన్నారు. రేవంత్ విమర్శించారు.

కాంగ్రెస్ హయాంలో పాలమూరు పచ్చగా మారుతుంటే కేసీఆర్కు దుఃఖం వస్తోందని అన్నారు. 2034 వరకు పాలమూరు బిడ్డ తెలంగాణకు ముఖ్యమంత్రిగా ఉంటాడని కేసీఆర్ గుర్తు పెట్టుకోవాలని అన్నారు. దీనిని కేసీఆర్ తన గుండెల మీద రాసుకోవాలని పేర్కొన్నారు.

# ఖమ్మం ఆస్పత్రిలో దొంగలు పడ్డారు..

ఖమ్మం, జూలై 18, ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో రెండు ఐసీయూ వెంటిలేటర్లు మాయమయ్యాయి. కరోనా సమయంలో రూ.22 లక్షలు వెచ్చించి కొనుగోలు చేసిన ఈ వెంటిలేటర్లు కనబడకుండా పోవడంతో ఆసుపత్రి సిబ్బందిలో కలకలం రేగింది. ఈ ఘటనపై అధికారులు విచారణ ప్రారంభించారు. ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. దీనితో పాటు ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పూర్తి విచారణ జరిపి బాధ్యులపై చర్యలు తీసుకుంటామని కలెక్టర్ తెలిపారు.కాదేది కవితకు అనర్హం అన్నట్లు.. కొందరు దొంగలు తమ చేతివాటానికి కూడా ఎలాంటి హద్దులు లేవని ఫిక్సవుతారు. ఇళ్లు, బళ్లు, బ్యాంకులు, ఆలయాలు మాత్రమే కాక ఆఖరికి ఆస్పత్రులను కూడా వదలడం లేదు. తాజాగా ఖమ్మంలో ఇదే సంఘటన వెలుగు చూసింది. జిల్లాలోని ప్రభుత్వ ఆస్పత్రిలో దొంగలు పడ్డారు. ఏకంగా 22 లక్షల రూపాయల విలువైన సొత్తు దోచుకెళ్లారు. అయితే ఇది జరిగటి సుమారు రెండు నెలల పైనే అవుతోంది. కానీ ఇప్పుడు బయట పడింది. మరీ ఇంతకు వారు చోరీ చేసిందేంటంటే..

ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రిలో దొంగలు పడ్డారు. కరోనా సమయంలో లక్షల రూపాయలు పెట్టి కొన్న రెండు వెంటిలేటర్లు మాయమయ్యాయి. ఐసీయూ, కార్డియాక్ ఐసీయూ వింగ్‌లో ఉండాల్సిన వెంటిలేటర్లు చోరీకి గురైనట్లు తెలిసింది. ఇది ఆసుపత్రిలోని వ్యక్తుల పనే అయి ఉంటుందని అనుమానిస్తున్నారు. మెషీన్లు పోయినట్లు తెలియడంతో అధికారులు విచారణ మొదలుపెట్టారు. రూ.22 లక్షల విలువైన వెంటిలేటర్లు కనిపించకుండా పోవడం కలకలం రేపుతోంది.కరోనా వ్యాప్తి సమయంలో కేంద్ర ప్రభుత్వం రూ.22 లక్షలు నిధులు విడుదల చేసింది. ఆ డబ్బుతో రెండు వెంటిలేటర్లను కొన్నారు. హైదరాబాద్‌కు చెందిన గ్రీన్ యాపిల్ మెడికల్ సిస్టమ్స్ అనే కంపెనీ వీటిని సరఫరా చేసింది. రూల్ ప్రకారం మెషీన్ల సర్వీసింగ్, మెయింటెనెన్స్ కూడా ఆ కంపెనీనే చూసుకోవాలి. ఈ సంవత్సరం మే నెలలో సర్వీసింగ్ కోసం కంపెనీ వాళ్లు వచ్చారు. అప్పుడు రెండు మెషీన్లు కనిపించలేదు. వెంటనే ఆసుపత్రి సూపరింటెండెంట్‌కు ఫిర్యాదు చేశారు. జీజీహెచ్ మెడికల్ సూపరింటెండెంట్ గత నెల అనగా జూన్ 19న డీసీహెచ్ఎస్, కలెక్టర్‌కు ఫిర్యాదు చేసినట్లు బుధవారం తెలిసింది.ఈ రెండు వెంటిలేటర్లు ఎక్కడికి వెళ్లాయి.. వాటిని ఎప్పుడు, ఎవరు, ఎలా తీసుకెళ్లారు.. కంపెనీ వాళ్లు వచ్చి చెప్పే వరకు సిబ్బంది ఏం చేస్తున్నారు అనే ప్రశ్నలు ఇప్పుడు వినిపిస్తున్నాయి. ప్రభుత్వ మెడికల్ కాలేజీ రాకముందు ఈ ఆసుపత్రి వైద్య విధాన పరిషత్ పరిధిలో ఉండేది. కాలేజీ వచ్చిన తర్వాత ఆసుపత్రిని డీఎంఈ పరిధిలోకి మార్చారు. ఈ మార్పు జరిగిన సమయంలోనే రెండు వెంటిలేటర్లు కనిపించకుండా పోయాయని గుర్తించారు. వెంటిలేటర్లు మాయం కావడానికి కారణమైన వారి గురించి విచారిస్తున్నారు. పూర్తి స్థాయిలో విచారించి వెంటిలేటర్లు తీసుకెళ్లిన వారిని పట్టుకుంటామని జిల్లా కలెక్టర్ తెలిపారు.వెంటిలేటర్లతో పాటుగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు కూడా మాయమయ్యాయా అనే అనుమానాలు వస్తున్నాయి. కరోనా సమయంలో చాలా స్వచ్ఛంద సంస్థలు, అమెరికాకు చెందిన తానా, నాటా వంటి సంస్థల వాళ్లు ఖమ్మం ఆసుపత్రికి చాలా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఇచ్చారు. ఒక సంస్థ రూ.2 కోట్ల విలువైన 250 మెషీన్లు ఇచ్చింది. వాటిని ఆసుపత్రిలో, ఇంటి దగ్గర ట్రీట్‌మెంట్ తీసుకుంటున్న పేషెంట్లకు కూడా ఇచ్చారు. ఖమ్మం ఆసుపత్రిలో 500కు పైగా ఆక్సిజన్ కాన్సంట్రేటర్లు ఉండాలి. కానీ చాలా వరకు కనిపించకుండా పోయాయని అంటున్నారు. కొన్నింటిని ఇళ్లల్లో వాడుకున్న పేషెంట్లు తిరిగి ఇవ్వలేదని తెలుస్తోంది. కొన్నింటిని జిల్లాలోని పీహెచ్‌సీలకు పంపామని అధికారులు చెబుతున్నారు. వెంటిలేటర్లు పోవడంతో ఇప్పుడీ విషయాలు వెలుగులోకి వచ్చాయి. దీనిపై అధికారులు దర్యాప్తు చేస్తున్నారు

# భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

## గ్రేటర్ హైదరాబాద్ నగర ప్రజలకు మేయర్ సూచన

## వర్ష ఫిర్యాదులపై వేగంగా స్పందించాలి. అధికారులకు మేయర్ ఆదేశం.



**హైదరాబాద్, జులై 18, 2025:** భారీ వర్షాల నేపథ్యంలో నగర ప్రజలు జాగ్రత్తగా ఉండాలని, అవసరమైన సాయం కోసం %+ఎవీజ% నీ ఆశ్రయించాలని మేయర్ గద్వాల్ విజయలక్ష్మి సూచించారు.

గురువారం సాయంత్రం మొదలైన వర్షం గ్రేటర్ హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో కురిసింది. ఈ నేపథ్యంలో మేయర్ విజయలక్ష్మి గురువారం నగరవాసులను అప్రమత్తం చేయడంతోపాటు, అధికారులకు పలు ఆదేశాలు జారీ చేశారు. భారీ వర్షాలు ఉన్నాయని, అత్యవసరమైతేనే బయటకు రావాలని లేదంటే ఇంటికే పరిమితం కావాలని సూచించారు. నగరవ్యాప్తంగా భారీ వర్షాల నేపథ్యంలో అధికారులు అప్రమత్తంగా ఉండాలని, మాన్‌సూన్ ఎమర్జెన్సీ, హైడ్రా బృందాలు ఫిర్యాదులపై సత్వరమే స్పందించాలని ఆమె ఆదేశించారు.

# రాయలసీమ ద్రోహి చంద్రబాబు...

**సీఎంగా సుదీర్ఘకాలం పనిచేసి కూడా 'సీమ'ను నిర్లక్ష్యం చేశారు..**

**ఒక్క సాగునీటి ప్రాజెక్ట్ అయినా బాబు చేపట్టారా.?**

**1998లో హంద్రీనీవా ను తాగునీటి కోసమే వాడుకోవాలని జీఓ ఇచ్చిన ఘనుడు**

**కాంగ్రెస్ ప్రభుత్వాల హయాం లోనే శ్రీశైలం, సాగర్ ప్రాజెక్ట్‌లు..**

**వైయస్ఆర్ హయాంలోనే సీమ ప్రాజెక్ట్‌లకు మోక్షం**

**నేడు సిగ్గు లేకుండా తాను సీమకు న్యాయం చేసినట్లు బాబు మాట్లాడుతున్నారు**

**కర్నూలు జిల్లా వైయస్ఆర్‌సీపీ కార్యాలయం లో పార్టీ జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డి తో కలిసి మీడియాతో మాట్లాడిన పార్టీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి**

కడప ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో సుదీర్ఘకాలం సీఎంగా పనిచేసిన చంద్రబాబు రాయలసీమ ను పూర్తిగా నిర్లక్ష్యం చేసి, రాయలసీమ ద్రోహిగా చరిత్రలో మిగిలిపోయారని వైయస్ఆర్ సీపీ ప్రధాన కార్యదర్శి గడికోట శ్రీకాంత్‌రెడ్డి మండిపడ్డారు. కర్నూలు జిల్లా పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు ఎస్వీ మోహన్‌రెడ్డితో కలిసి ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు చేసిన అన్యాయానికి రాయలసీమ పేరు ఎత్తే అర్హత కూడా ఆయనకు లేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీమలో సాగు, తాగునీటి అవసరాలను తీర్చడం కోసం చంద్రబాబు రాజకీయ ప్రస్థానంలో కనీసం ఒక్క ప్రాజెక్ట్‌ను అయినా సాధించారా అని ప్రశ్నించారు. నేడు రాయలసీమను రతనాల సీమ చేస్తానంటూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేసేందుకు సిద్దమయ్యారని ధ్వజమెత్తారు. 1998 లో హంద్రీనీవా ప్రాజెక్ట్‌ను కేవలం తాగునీటికే వాడుకోవాలంటూ చంద్రబాబు జీఓ ఇచ్చిన విషయం మరిచిపోయారా అని ప్రశ్నించారు. ఇంకా ఆయనేమన్నారంటే...రాష్ట్రానికి సుదీర్ఘకాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన చంద్రబాబు వ్యవసాయ, నీటి పారుదల రంగాలపై ఏమాత్రం దృష్టి పెట్టకుండా కేవలం కాలం వెళ్లదీసే మాటలతో రైతులను మభ్యపెడుతూ వస్తున్నాడు. ఇప్పటికీ అదే పంథాను అవలంభించి లబ్ధిపొందాలన్న ప్రయత్నం చేస్తున్నట్టుగా నిన్నటి చంద్రబాబు కర్నూలు పర్యటనతో రైతులందరికీ అర్థమైపోయింది. ఇప్పటివరకు 16 ఏళ్లు సీఎంగా చేసిన చంద్రబాబు ఆయన మొదలుపెట్టి పూర్తి చేసిన ప్రాజెక్టు ఒక్కటీ లేదు. ఇప్పటికీ రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని మభ్యపెట్టి మోసం చేసే మాటలు చెబుతున్నాడు. ఉమ్మడి రాష్ట్రంలో ఎన్టీఆర్ హయాంలో తెలుగు గంగ ప్రాజెక్టును మొదలుపెట్టి హంద్రీనీవా గాలేరు-నగరి సుజల స్రవంతి ప్రాజెక్టులకు నామకరణం చేసి శంకుస్థాపనతోనే వదిలేశారే కానీ ముందుకు తీసుకెళ్లలేకపోయారు. ఆ తర్వాత ఎన్టీఆర్‌ని వెన్నుపోటు పొడిచి ముఖ్యమంత్రి అయిన చంద్రబాబు పదేళ్లు అధికారంలో ఉన్నప్పటికీ సాగునీటి ప్రాజెక్టులను పట్టించుకోకుండా వ్యవసాయం దండగ, ఉచిత కరెంట్ దండగ అని ఆత్మకథలు రాసుకుంటూ కాలక్షేపం చేశాడు. తెలుగు గంగను అలాగే వదిలేశాడు. హంద్రీనీవా, గాలేరు నగరి ప్రాజెక్టులు అసలే వద్దని చెప్పాడు. బ్రిజేష్ ట్రిబ్యునల్ ఏర్పాటు కాకమునుపు ఆరోజుల్లో ఈ ప్రాజెక్టును చంద్రబాబు కనీసం 5 శాతం పూర్తి చేసి ఉన్నా ఈరోజు మిగులు జలాల కోసం కాకుండా నికర జలాలే ఆ ప్రాజెక్టుకి కేటాయించబడేవి. ఆ విధంగా రాయలసీమకు ద్రోహం చేసిన చంద్రబాబు, హంద్రీనీవా ప్రాజెక్టును నేనే మొదలుపెట్టి పూర్తి చేశానని చెప్పుకోవడం కన్నా దారుణం మరోటి ఉండదు.

హంద్రీనీవాను 40 టీఎంసీలతో చేయాలని దివంగత ఎన్టీఆర్ జీవో ఇస్తే, చంద్రబాబు సీఎం అయ్యాక 1998 మే 6న హంద్రీనీవా సాధ్యపడే ప్రాజెక్టు కాదని చెబుతూ దాన్ని తాగునీటి ప్రాజెక్టు కిందకి మారుస్తూ ప్రాజెక్టు సామర్థ్యాన్ని కూడా 5 టీఎంసీలకు కుదించి ఎన్నికలకు ముందు జీవో ఇచ్చాడు. 1999లో ముఖ్యమంత్రి అయ్యాక పనులు మొదలుపెడతామని మళ్లీ శంకుస్థాపన చేసి ఒక్క తట్ట మట్టి కూడా ఎత్తలేదు. హంద్రీనీవా ప్రాజెక్టు కోసం ఒక్క రూపాయి కూడా ఖర్చు చేయలేదు. దివంగత వైయస్సార్ 2004 లో సీఎం అయ్యాక ఎన్టీఆర్ ప్రారంభించిన తెలుగుగంగ ప్రాజెక్టును పూర్తి చేయడమే కాకుండా హంద్రీనీవా గాలేరు నగరి ప్రాజెక్టులను మొదలు పెట్టాలనే ఉద్దేశంతో 1998లో తాగునీటి ప్రాజెక్టుగా మారుస్తూ చంద్రబాబు ఇచ్చిన జీవోను రద్దు చేశారు. ప్రాజెక్టును 5 టీఎంసీల నుంచి 40 టీఎంసీలకు పెంచుతూ ఫేజ్-1కి రూ.1400 కోట్లు ఫేజ్-2కి 1500 కోట్లు కేటాయిస్తూ ముఖ్యమంత్రి అయిన రెండు నెలల్లోనే యుద్ధప్రాతిపదికన పనులు ప్రారంభించారు. ఈ ప్రాజెక్టు ద్వారా కుప్పంకి కూడా నీళ్లివ్వాలని వైయస్సార్ ఆరోజే నిర్ణయించారు. అనంతపురం ఎడారిగా మారిపోతున్న దుస్థితి నుంచి జిల్లాను గట్టెక్కించారు. కర్నూలు జిల్లాలోని పత్తికొండ, ఆలూరు వంటి మెట్టప్రాంతాలతోపాటు కడప, చిత్తూరు జిల్లాల్లోని ఎగువ ప్రాంతాలను ఈ ప్రాజెక్టుతో సస్యశ్యామలం చేశారు. కరువు ప్రాంతంగా ఉన్న అనంతపురం జిల్లా నేడు దేశంలోనే హార్టీకల్చర్‌లో మొదటిస్థానంలో ఉందంటే అది వైయస్సార్ చలవే. వైయస్సార్ కట్టిన గొల్లపల్లి రిజర్వాయర్ కారణంగానే కియా పరిశ్రమ ఏర్పాటైన విషయం మర్చిపోకూడదు. రాయలసీమలో సాగునీటి ప్రాజెక్టులను మొదలుపెట్టి పరుగులు పెట్టించిన వైయస్సార్ ని స్మరించకుండా నేనే చేశానని చంద్రబాబు చెప్పుకోవడం సిగ్గుచేటు. రాయలసీమ కోసం ఆనాడు వైయస్సార్ పోతిరెడ్డిపాడు ప్రాజెక్టు పనులు మొదలుపెడితే తన పార్టీకి చెందిన దేవినేని ఉమతో ప్రకాశం బ్యారేజీ మీద జలదీక్ష పేరుతో కార్యక్రమం ఏర్పాటు చేసి ప్రాజెక్టును అడ్డుకోవాలని చూశాడు. వైయస్సార్ చేసిన పనులను తర్వాత ముఖ్యమంత్రిగా వచ్చిన కిరణ్‌కుమార్ రెడ్డి కొంతవరకు నిధులు కేటాయించి ముందుకు తీసుకెళ్లారు.

'మల్లెల' నుంచి నీరు వదిలిన తర్వాత వైయస్సార్ దాన్ని ప్రారంభోత్సవం చేద్దామనుకునే లోపల చనిపోయారు. ఆయన తిరుపతికి పోతూ శ్రీశైలం ప్రాజెక్టుకి నీరు ఎంతవరకు వచ్చాయి. రాయలసీమకి నీరు ఎలా ఇవ్వొచ్చు చూసి వెళదామని పైలెట్‌కి ఆదేశాలిచ్చారు. ఆ క్రమంలో జరిగిన ప్రమాదంలో ఆయన మరణించారు. అంత గొప్ప వ్యక్తి సేవలను చంద్రబాబు కనీసం స్మరించుకోకుండా తానే చేశానని చెప్పడం కన్నా విడ్డూరం ఇంకోటి ఉండదు. 2012లో అనంత వెంకట్రామిరెడ్డి, రఘువీరారెడ్డి మల్లెల నుంచి నీరు వదిలి గొల్లపల్లి వరకు నీరు ఇవ్వాలనే ఉద్దేశంతో జీడిపల్లి వరకు నడుచుకుంటూ వెళ్లారు. నిన్న ఢిల్లీ నుంచి వచ్చిన చంద్రబాబు నీరు విడుదల చేసి మల్లెల నేనే పూర్తి చేశానని చెబుతున్నాడు. చంద్రబాబుకి సాగునీటి రంగంమీద అవగాహన ఉంటే 2004లో వైయస్సార్ ఇచ్చిన జీవోకి 1998లో ఆయనిచ్చిన జీవోలకు దమ్ముంటే ఆయన కానీ ఆయన పార్టీ నాయకులు కానీ సమాధానం చెప్పాలి. రాష్ట్రం విడిపోయిన తర్వాత వైయస్సార్ చేసిన పనులను ముందుకు తీసుకెళ్లకుండా బిల్లుల చేసి జేబులు నింపుకోవడానికి కేవలం మట్టి పనులు మాత్రమే చేశాడు. వైయస్ జగన్ హయాంలో రూ.

**40 వేల కోట్లతో 33 ప్రాజెక్టులు**

వైయస్ జగన్ సీఎం అయ్యాక వైయస్సార్ చేపట్టిన ప్రాజెక్టులను ముందుకు తీసుకెళ్లారు. రాయలసీమను దుర్భిక్ష పరిస్థితులను పారద్రోలాలనే లక్ష్యంతో రాయలసీమ డ్రౌట్ మిటిగేషన్ అనే కార్పొరేషన్‌ని మొదలుపెట్టారు. స్పెషల్ పర్పస్ వెహికల్ కింద 33 ప్రాజెక్టులను చేపట్టి వాటికోసం రూ. 40,300 వేల కోట్లు ఖర్చు చేయాలి నిర్ణయించారు. అందులో భాగంగా మొదలుపెట్టిందే రాయలసీమ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు. దానికి రూ.800 కోట్లు ఖర్చు పెట్టి పనులు దాదాపూ పూర్తి చేశారు. కేంద్రంలో భాగస్వామిగా ఉండి కూడా పర్యావరణ అనుమతులు ఇవ్వలేదనే కారణంతో ఈ ప్రాజెక్టును పక్కనపెట్టిన చంద్రబాబుని ఏమనాలి? పోలవరం- బనకచర్ల అనే కొత్త కాన్సెప్టు తీసుకొస్తున్నాడు. రాయలసీమ ప్రాంతానికి ఎంతో ముఖ్యమైన రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్‌ను మూలనపడేశారు. అమరావతికి రూ. లక్ష కోట్లు ఖర్చు పెడుతున్నాడని రాయలసీమ వాసులు నిలదీయకుండా రూ.90 వేల కోట్లతో బనకచర్ల ప్రాజెక్టును చేపడతానని చంద్రబాబు కబుర్లు చెబుతున్నాడు. మొబిలైజేషన్ అడ్వాన్సుల పేరుతో కమిషన్లు తీసుకోవడానికే చంద్రబాబు బనకచర్ల గురించి మాట్లాడుతున్నాడు. ఆనాడు అన్ని అనుమతులుంటేనే వైయస్సార్ ప్రాజెక్టులను మొదలుపెట్టారా.? ప్రాజెక్టులను కట్టాలంటే సంకల్పం కావాలి. మొదలుపెడితే అనుమతులు వాటికవే వస్తాయని వైయస్సార్ నిరూపించారు. రాయలసీమ ప్రాజెక్టుల మీద చంద్రబాబుకి చిత్తశుద్ధి ఉంటే గుండ్రేవుల, వేదావతి, హెచ్ఎన్ఎస్ఎస్- జీఎన్ఎస్ఎస్ కలిపే లింకు ప్రాజెక్టును చేపట్టాలి. రాయలసీమ లిఫ్టు ఇరిగేషన్ బ్యాలెన్స్ వర్కు పూర్తి చేయడంతోపాటు హెచ్ఎన్ఎస్ఎస్ 6 వేల క్యూసెక్కులకు తీసుకెళ్లాలి.

**కుప్పానికి నీరిచ్చిన ఘనత వైయస్ జగన్‌దే**

2400 క్యూసెక్కుల నీటిని తరలించడానికి కాలువల సామర్థ్యం సరిపోవడం లేదని వాటిని పెంచాలని 2021లో 6 వేల క్యూసెక్కులకు పెంచుతూ రూ.6 వేల కోట్లు విడుదల చేస్తూ వైయస్ జగన్ జీవో ఇచ్చారు. కుప్పానికి కూడా నీరిచ్చిన ఘనత వైయస్ జగన్‌కే దక్కుతుంది. ఇరిగేషన్ అనేది వైయస్ కుటుంబానికి బ్రాండ్. మాటలు చెప్పుకున్నంత మాత్రాన చంద్రబాబు చేసినట్టు కాదు. హెచ్ఎన్ఎస్- జీఎన్ఎస్ఎస్‌లో చంద్రబాబు పాత్ర ఏంటో చెప్పాలి. పోలవరం ప్రాజెక్టును కూడా వద్దన్న మహానుభావుడు చంద్రబాబు. పోలవరం ప్రాజెక్టు కోసం ప్రకాశం జిల్లాలో ఉద్యమాలు చేస్తే కేసులు పెడతామని చంద్రబాబు బెదిరించాడు. పోలవరం ప్రాజెక్టుకు 24 అనుముతులు కావాల్సి ఉంటే 23 అనుమతులు దివంగత వైయస్సారే సాధించుకొచ్చారు. కుడి, ఎడమ కెనాల్‌ల తోపాటు స్పిల్ వే కూడా ఆయనే మొదలుపెట్టారు. చంద్రబాబు సీఎం అయ్యాక కేంద్రం చేపట్టాల్సిన ప్రాజెక్టును తెచ్చుకుని కమిషన్లు దండుకోవడమే కాకుండా పోలవరం ప్రాజెక్టును నాశనం చేశాడు. రాయలసీమకు వైయస్ జగన్ కేటాయించిన హైకోర్టు, లా యూనివర్సిటీలను తరలించుకుపోయి, కర్నూలు ప్రజలను మోసం చేసి రాయలసీమను సస్యశ్యామలం చేస్తానని పచ్చి అబద్ధాలు చెబుతున్నాడని అన్నారు.

# మార్కూక్ మండల కేంద్రంలో జిల్లా కలెక్టర్ కె. హైమావతి పర్యటన

సిద్దిపేట మండల కేంద్రం లో ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను జిల్లా కలెక్టర్ కె. హైమావతి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. 67 శాంక్షన్ 33 గ్రౌండింగ్ అయ్యాయని అధికారులు కలెక్టర్ కి తెలిపారు. ఇల్లు మొదలు పెట్టని వారితో సమావేశం ఏర్పాటు చేసి కట్టుకొని ఎడల నోటీస్ ఇవ్వాలని వేరొక లబ్ధిదారునికి ఇవ్వాలని ఎంపీడీవో కి తెలిపారు. మోదుసు రాజిరెడ్డి, లక్కరాజు బాలమనీ, ములుగు లత లబ్ధిదారుల ఇండ్లను పరిశీలించి వేగంగా నిర్మాణం పూర్తి చేస్తే అంతే త్వరగా ప్రభుత్వం మీ అకౌంట్ లో నిధులు విడుదల చేస్తుందని తెలిపారు.గ్రామంలో ఓపెన్ డ్రైనేజ్ అక్కడక్కడ మురికి కాలువల తియ్యకుండా అపరిశుభ్రంగా ఉన్నందున 2 రోజుల్లో పూర్తి పరిశుభ్రంగా చేసి అంటువ్యాధులు రాకుండా స్ప్రే చెయ్యాలని పంచాయతీ కార్యదర్శి నీ ఆదేశించారు. మండల తహసిల్దార్ కార్యాలయం లో భూ భారతి అప్లికేషన్ ప్రక్రియ గూర్చి క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. భూ భారతి అప్లికేషన్ లలో డైలీ ప్రోగ్రెస్ కనిపించాలి. ఎక్కడ ఎలాంటి సమస్యలు తలెత్తకుండా అప్లికేషన్స్ పరిష్కరించాలని ఆదేశించారు. కొత్త రేషన్ కార్డ్స్ ఎన్ని సభ్యుల చేర్చినవి ఎన్ని రేషన్ కార్డ్స్ ఉన్నాయో వివరాలను అడిగి తెలుసుకున్నారు.మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మరియు ప్రాథమిక పాఠశాల లో మధ్యాహ్న భోజనాన్ని జిల్లా కలెక్టర్ క్షేత్ర స్థాయిలో పరిశీలించారు.కూరను మెనూ ప్రకారం నాణ్యమైన ఆహార పదార్థాలు వాడుతూ రుచికరంగా వండాలని వంట సిబ్బందిని ఆదేశించారు. పాఠశాల ప్రాంగణం మొత్తం తిరిగారు. వాలీబాల్ ఆడుతున్న విద్యార్థుల వద్దకు వెళ్ళి మాట్లాడారు.ఇష్టమైన ఆట పూర్తిగా నేర్చుకోవాలని, ఆట ఒక స్ఫూర్తి మరియు లీడర్ షిప్ క్వాలిటీ నేర్పిస్తుంది బాగా ఆడాలనీ విద్యార్థులకు సూచించారు. అటెండెన్స్ రిజిస్టర్ వెరిఫై చేశారు. ఉపాధ్యాయుల లీవ్ లెటర్ లు చూశారు. విధుల్లో అలసత్వం ప్రదర్శిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.10 వ తరగతి లోని వెళ్ళి తెలుగులో పోతన పద్యం అడిగారు. పద్యం చదవడమే కాకుండా బావం కూడా అర్థం చేసుకోవాలని మాతృభాష లో ఎన్నో ధర్మ సూక్తులు ఉంటాయనీ వాటి ద్వారా మన జీవితం లో ఎన్నో నేర్చుకోవచ్చు. అందుకే తెలుగు తప్పనిసరిగా చదవడం రాయడం అర్థం నేర్చుకోవాలని నిత్య జీవితం లో ఎంతో ఉపయోగ పడుతుందని విద్యార్థులకు తెలిపారు.ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ జిల్లా కలెక్టర్ క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఓపి ఎంత, సాధారణంగా ఎలాంటి కేస్ లు వస్తాయని సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. సీజనల్ వ్యాధులు వివిధ అంటూ వ్యాధులకు సంబంధించిన అన్ని మెడికల్ పరికరాలు అన్ని పిఎచ్సి లో తప్పనిసరిగా ఉంచుకోవాలని ఆదేశించారు. రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.మార్కూక్ మండల సమీకృత ఆఫీస్ కాంప్లెక్ ను జిల్లా కలెక్టర్ సందర్శించి లోపల మొత్తం శుభ్రం చెయ్యాలనీ మంత్రుల ఆధ్వర్యంలో ప్రారంభానికి సిద్ధం చెయ్యాలని తెలిపారు.కలెక్టర్ వెంట తహసీల్దార్ ప్రవీణ్, ఎంపీడీవో, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నునుసురాళ్ళ గ్రామంలో నూతనంగా పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయాలి

## తహసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన గ్రామ ప్రజలు.

తుగ్గలి: నునుసురాళ్ళ గ్రామం నందు నూతనంగా పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేయాలని నునుసురాళ్ళ గ్రామ ప్రజలు తహసిల్దార్ కార్యాలయం నందు తుగ్గలి తహసీల్దార్ రవి కు శుక్రవారం రోజున వినతిపత్రాన్ని అందజేశారు.ఈ సందర్భంగా గ్రామ ప్రజలు మాట్లాడుతూ తుగ్గలి మండలం బొందిమడుగుల మజార నునుసురాళ్ళ గ్రామపంచాయతీ నందు 450 మందికి పైగా ఓటర్లు కలరని, కానీ శాసనసభ ఎన్నికలు ఓట్లు వేయడానికి మా గ్రామానికి నాలుగు కిలోమీటర్ల దూరం గల బొందిమడుగుల రెవెన్యూ గ్రామంలో ఓటు వేస్తున్నామని వారు తెలియజేశారు.ఈ రెండు గ్రామాల మధ్యలో పెద్ద వాగు,చిన్న వాగు లు ఉన్నాయని ఎన్నికల సమయంలో అధిక వర్షాల కారణంగా వాగులు ఉధృతంగా ప్రవహిస్తే ఓటర్లు బొందిమడుగుల గ్రామానికి వెళ్లి ఓటు వేయాలంటే కష్టతరమవుతుందని వారు తెలియజేశారు.కావున నునుసురాళ్ళ గ్రామం నందు నూతనంగా పోలింగ్ బూత్ ను ఏర్పాటు చేసి ఓటర్లకు ఇబ్బందులు లేకుండా చూడాలని వారు తహసిల్దార్ రవి కు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగారెడ్డి, మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు,దేవదాసు,రాజన్న,రాముడు తదితరులు పాల్గొన్నారు.

# రేవంత్ తో ముఖా ముఖి రావాలంటే కేసీఆర్ భయపడతాడు

## జగ్గారెడ్డి

పదేళ్లలో కెసిఆర్ సీఎం గా ఉన్నప్పుడు ఏం జరిగింది అనేది ప్రజలకు తెలుసు
. అందుకే రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ కి పట్టం గట్టారు.
. పదేళ్లలో కేసీఆర్ సచివాలయం రాలేదు .. ప్రజల మధ్య తిరగలేదు
డిల్లీకి వెళ్ళి కేంద్రాన్ని కలిసింది లేదు కేసీఆర్
. అధికారం పోయే సరికి.. షాక్ లో ఉన్నారు
. పదేళ్లు రాజభోగాలు అనుభవించి... ఇప్పుడు లేకపోయేసరికి షాక్ లో ఉన్నారు
. సీఎం రేవంత్..కేంద్రం తో నిధులు సమకూర్చుకోవాలి.
సీఎం గా వాళ్ళ బాధ్యత వాళ్ళు నెరవేర్చడం తప్పా..?
. సీఎం తో పాటు ఉత్తం..శ్రీధర్ బాబు కూడా ఉన్నారు
.brs వాళ్లకు కళ్ళు దొబ్బినయా..?
కండ్లు కనపడటం లేదనిపిస్తుంది
మీకు బాధ్యత లేదు... బరువు లేదు
మాపై ప్రజలు పెట్టిన బరువు..బాధ్యతలు తీర్చే పనిలో ఉన్నాం
మీరు ఫార్మ్ హౌస్ లో పడుకున్నారు అని...మమ్మల్ని కూడా ఫార్మ్ హౌస్ లో ఉండాలి అంటారా..ఏంది..?
. మీ హయం లో సెక్రటేరియర్ ఎక్కడ ఉందో వెతుక్కోవడానికి సమయం సరిపోయింది
బావ బామ్మర్దులది రోజు ఏడుపే
ఇద్దరు సీఎం లు కూర్చొని మాట్లాడుకుంటే తప్పా..?
చదివేస్తుంటే ఉన్న మతి పోయినట్టు...
కేటీఆర్..హరీష్ ల మతి చెడింది
మీరు సాటు మాటు గా వెళ్ళి కలిస్తే తప్పు లేదు
కాంగ్రెస్ ది ప్రజా పాలన... కేసీఆర్ ది ఫార్మ్ హౌస్ పాలన
ప్రజలు గమనించండి
సీఎం రేవంత్...మంత్రులు ఢిల్లీ కి వెళ్తుంది తెలంగాణ వాటా నిధులు తేవటానికే..?
. కేటీఆర్..హరీష్ లకు తెలంగాణ పై సోయి లేదు
Brs కి స్ట్రోక్ ల మీద స్ట్రోకులు పడుతున్నాయి
. ఆ పంచాయితీ లో వాళ్ళు ఉన్నారు
. హరీష్ రావు కి... ఎవరిని ఎట్లా పట్టుకుందాం..? అనే ఆలోచనే
మాకు అలాంటి ఆలోచన లేదు
నిఘా పెట్టి చేసేది ఏముంది
మాకేం పని లేదా
మేము తొక్కాలి అనుకుంటే డైరెక్ట్ తొక్కుతం
పోలీసులను అడ్డం పెట్టుకుని చేయం..వాళ్ళ లెక్క
రేవంత్... కేసీఆర్ కి ఇమేజ్ ఉంది అంటే ఒప్పుకుంట
మీకు మీరు సంకలు గుద్దుకోవడం ఎందుకు..?
కేసీఆర్..రేవంత్ lb స్టేడియం వస్తె ఇద్దరి క్రేజ్ ఉంటది
కేసీఆర్ ఉన్నంత కాలమే కేటీఆర్..హరీష్ ఉనికి
అనుభవజ్ఞ నాయకుడు కేసీఆర్
రేవంత్ తో ముఖా ముఖి రావాలంటే కేసీఆర్ భయపడతాడు
అందుకే అసెంబ్లీ కి రాడు కేసీఆర్
రేవంత్ రెడ్డి తెలంగాణ అనడం లేదు అనే హరీష్
. నీ మామ %తీం% అని.. %ఎతీం% గా మారాడు
మీ పార్టీ పేరులోనే తెలంగాణ అనే పదమే తీసేసి.
ఇప్పుడు ప్రశ్నించే అర్హత నీకు లేదు
ముందు నువ్వు తెలంగాణ పదం తీసేసినందుకు క్షమాపణ చెప్పు
ఆ తరువాత నువ్వు...రేవంత్ నీ ప్రశ్నించు
హరీష్ రావు కి ఉన్నంత యాక్టింగ్ మా ఉత్తం కి రాదు
హరీష్ లాగా ఉత్తం యాక్టర్ కాదు..
యుద్ధ విమానం నడిపిన ఫైటర్.. ఉత్తం
నువేమో యాక్టర్
బండి సంజయ్ కి తోక తెలవదు ..తొండం తెలియదు
మీ కేంద్ర మంత్రే ఇద్దరు సీఎం లను పిలిచారు
మీకే రిపోర్ట్ వస్తది
. వివరాలు బయట పెట్టు అని సంజయ్ అడగడం విడ్డూరం
అచానక్ ల లీడర్స్ అయ్యారు బండి సంజయ్.. కేటీఆర్ లు
ఏపీ ఇరిగేషన్ మంత్రి..మొదటి సారి మంత్రి అయినట్టు ఉంది
చంద్రబాబు నాయుడు కొంచె తెలివి కల్లోన్ని పెట్టుకుంటే బాగుంటది
. అజెండా లో లేని దాన్ని ఉన్నది అని ఎట్లా చెప్తారు
కేంద్రమే షెడ్యూల్ ఇచ్చింది కదా
రేవంత్..పూర్తిగా స్టడీ చేసి మీటింగ్ కి పోయాడు..
రేవంత్ కి చంద్రబాబు గురువు అంటున్నావు కేటీఆర్..హరీష్



మీ నాన్న..చంద్రబాబు కేబినెట్ లో మంత్రి చేశాడు కదా
నీకు రేవంత్ నీ విమర్శించే హక్కు ఎక్కడిది
తెలంగాణ రాష్ట్రం కోసమే రాజకీయాల్లోకి వచ్చి పార్టీ పెట్టాడా..?
. కేసీఆర్...కాంగ్రెస్ లో పని చేసాడు..
బాబు కేబినెట్ లో మంత్రి చేసి.. ఇప్పుడు ఏదేదో మాట్లాడితే ఎట్లా..?
రేవంత్ రెడ్డి కంటే ముందే కేసీఆర్ టీడీపీ లో ఉన్నాడు కదా..?
కేసీఆర్.. మూడు సార్లు టీడీపీ నుండి mla అయ్యాడు..మంత్రి అయ్యాడు
టీడీపీ లో ముందు mla అయ్యింది ఎవరు.. కేసీఆరా.. రేవంతా..?

# హరీష్ రావును బిఆర్ ఎస్ నేతలే పట్టించుకునే స్థితిలో లేరు

## గాంధీ భవన్‌లో ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్ మీడియా సమావేశం




**నాంపల్లి గాంధీభవన్ ప్రజాబలం ప్రతినిధి:** తన్నీరు హరీష్ రావు మీకు కన్నీరే మిగిలింది
సమానం కన్నా అంతకుమించి కాంగ్రెస్ పార్టీ, సీఎం రేవంత్ రెడ్డి అంటున్నారు
డ్రగ్స్ నాటకాలు బంద్ చెయ్ అంటే డ్రగ్స్ ఆఫీసియల్ చేయమంటున్నారా?
కేసిఆర్ ను గద్దదించి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యారని హరీష్ రావు మరిచిపోవడం ఆయన ఫ్రస్టేషన్ కి పరాకాష్ట
ఎన్ని పుకార్లు సృష్టించిన, చిలుక పలుకులు పలికిన మామ కేసిఆర్ నిన్ని అసలు పట్టించుకోరు హరీష్ రావు
హరీష్ రావును బిఆర్ ఎస్ నేతలే పట్టించుకునే స్థితిలో లేరు
డ్రగ్స్ టెస్టుకు రమ్మని కాంగ్రెస్ నేతలు కేటీఆర్ కి సవాల్ విసిరితే తోక ముడిచి పారిపోయారు
బిఆర్ఎస్ నేతలు పట్టించుకునే స్థితిలో లేరని హరీష్ రావు నానా హైరానా పడుతున్నారు
పంచాయితీ ఎన్నికల్లో బిఆర్ ఏస్ పార్టీకి వచ్చే సీట్లు గుండు సున్నా
వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో సైతం బిఆర్ఎస్ పార్టీకి గాడిద గుడ్డు( గుండు సున్నా) సీట్లు రావడం తథ్యం
ఏ రాష్ట్రం అయిన వెళ్ళు ఫ్లైట్ చార్జీలు మేము ఇస్తాం సీఎం రేవంత్ రెడ్డి స్థాయి ఏంటో తెల్సుకో హరీష్ రావు
బిఆర్ఎస్ నేతల మాదిరి చిల్లర పనులు,ప్రభుత్వ ఆస్తులు కొల్లగొట్టం
సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ప్రజా సంక్షేమం ధ్యేయంగా ముందుకెళ్తం
సీఎం రేవంత్ రెడ్డి స్ట్రేచర్ కి మీరు మీ బావ కవిత సరిపోరు
నిజాలు మాట్లాడుకోవడం బిఆర్ ఎస్ నేతలకు ఉన్న రోగం.. అబద్దాలకు కేరాఫ్ అడ్రస్ బిఆర్ఎస్ పార్టీ
అవాస్తవాలను నిజమని ప్రచారం చేయడం బిఆర్ఎస్ నేతలకు వెన్నతో పెట్టిన విద్య
మాటిమాటికీ అబద్ధాలు ప్రచారం చేస్తే తెలంగాణ ప్రజలు చెంప చెళ్లుమనిపిస్తారు
నీటి వాటాను తాకట్టు పెట్టింది బిఆర్ఎస్ హయంలో కదా?
అప్పుడు మంత్రి హోదాలో ఉన్నది హరీష్ రావు కదా?
సీఎం రేవంత్ రెడ్డి ఓ ఫైటర్
తెలంగాణ హక్కుల కోసం కొట్లాడంలో సీఎం రేవంత్ రెడ్డికి సాటి ఎవరు రారు

## గడ్డలో పడి యువకుడు గల్లంతు

### రెండు రోజుల తర్వాత మృతదేహం లభ్యం

అరకులోయ మండలం చొంపి గ్రామానికి చెందిన కొర్ర.సుధాకర్ (30) ఈనెల 16 తారీఖున గడ్డ ప్రవాహంలో గల్లంతయ్యాడు. చోంపి గ్రామము నుండి అరకులోయ తన నిత్యవసర సరుకుల కోసం బయలుదేరి వచ్చాడు. నిత్యవసర సరుకులు కొనుగోలు చేసిన తర్వాత సాయంకాలము 7 గంటల సమయంలో తిరిగి ప్రయాణము అయ్యాడు. ఇటీవల కురుస్తున్న వర్షం గడ్డలు పొంగిపొర్లుతున్న చొంపి గ్రామానికి వెళ్లే గడ్డ వరద ఉద్రిక్తత ఎక్కువగా ఉండడంతో చీకట్లో దారి కనిపించకపోవడంతో కాలుజారి గడ్డలో గల్లంతయ్యాడు. 16వ తేదీన గల్లంతైన సుధాకర్ ఆచూకీ కోసం బంధువులు తల్లితండ్రులు వెతుకులాట ప్రారంభించారు. 18వ తేదీన ఉదయం ఎండపల్లి వలస రైల్వే స్టేషన్ కూత వేటు దూరములో గడ్డ లో విగిత జీవిగా కనిపించాడు. మృతదేహాన్ని చూసిన బంధువులు తల్లితండ్రులు కన్నీరు మున్నీరయ్యారు. సుధాకర్ పైనే జీవన ఆధారమని తండ్రి మరణంతో భార్య పిల్లలు అనాధలయ్యారు. సుధాకర్ కూలి పని చేసి కుటుంబ పోషణ జరుగుతూ ఉండేదని చని పోయిన సుధాకర్ పిల్లలను భార్యను తక్షణమే ప్రభుత్వము ఆదుకోవాలని గిరిజన సంఘాలు, బంధువులు కోరుతున్నారు

## జూలై 23 న విద్యసంస్థల బంద్ ను జయప్రదం చేయండి

### వామపక్ష విద్యార్థి సంఘాలు

జగిత్యాల, రాష్ట్రంలో నెలకొన్న విద్యారంగా సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 23న తలపెట్టిన రాష్ట్ర వ్యాప్తంగా బందు జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ కోరారు. శుక్రవారంఎస్ఎఫ్ఐ జగిత్యాల జిల్లా కార్యాలయంలో వామపక్ష విద్యార్థి సంఘాలు ఎస్ఎఫ్ఐ, ఏఎస్ఎఫ్ నాయకుల సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశానికి ఎస్ఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు ఎస్.రజినీకాంత్, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి అక్రమాలిక్ హాజరై వారు మాట్లాడుతూ. గత ప్రభుత్వం విద్యార్థి వ్యతిరేక విధానాలు,ప్రజా వ్యతిరేక విధానాలు తీసుకోడం కారణంగా అధికారాన్ని కోల్పోయింది.కేసిఆర్ ను గద్దే దించే పోరాటల్లో ఈ వామపక్ష విద్యార్థి సంఘాలు ప్రధాన పాత్ర పోషించాయిన్నారు.

గత ప్రభుత్వం చేసిన తప్పిదలు మేము చేయము పేద విద్యార్థులకు ఇవ్వాల్సిన ఫీజు బకాయిలను పెండింగ్ పెట్టకుండా ఎప్పటికప్పుడు చెల్లిస్తామని,విద్య రంగానికి 15% నిధులు కేటాయిస్తామని,నిరుద్యోగ సమస్య తీరుస్తామని తెలంగాణ రాష్ట్రంలో ప్రజా పాలనా అందిస్తామని అధికారంలోకి వచ్చిన ఈ రేవంత్ రెడ్డి సర్కార్ 2 సంవత్సరలు కావొస్తున్న కూడ ఇప్పటి వరకు పెండింగ్ బకాయిలను విడుదల చేయకపోగ కనీసం విద్య రంగం ఎదురకొంటున్న సమస్యలపై ఒక సమిక్షా సమావేశం నిర్వహించకుండా కాలయాపన చేస్తుందన్నారు.ఇప్పటివరకు విద్య శాఖ మంత్రిని నియమించకుండా,ప్రభుత్వ విద్యను ధ్వంసం చేస్తూ ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలకు కొమ్ము కాస్తూ విచ్చలవిడిగా ప్రైవేట్ యూనివర్సిటీలకు అనుమతులిస్తూ పేద,మధ్య తరగతి విద్యార్థులను విద్యకు దూరం చేసే కుట్రకు తెరలేపుతూన్నరన్నారు.ప్రజా పాలనా అని మాటల్లో చెపుతూ,ఆచరణలో అప్రజాస్వామ్య పాలనా కొనసాగుతుందన్నారు.ఇచ్చిన ఆరు గ్యారంటీలు గాలికి వదిలేసి ప్రశ్నించే వారిపైన అక్రమ కేసులు పెడుతున్నారన్నారు.ఒకవైపు ధనిక రాష్ట్రం అంటూనే మరో వైపు ఖజానా ఖాళీగా ఉందని నిస్సిగ్గుగా మాట్లాడుతున్న తీరు చేతగాని తనానికి నిదర్శనమన్నారు.ఇప్పటికైనా సిగ్గు తెచ్చుకొని ఇచ్చిన హామీలను అమలు చేస్తూ,ఎలాంటి పెండింగ్ బకాయిలు పెట్టకుండా,విద్య రంగంలో ఉన్నా అన్ని ఉద్యోగ ఖాళీలను భర్తీ చేస్తూ, ఫీజు నియంత్రనా చట్టం తీసుకోస్తు, విద్యార్థులందరికి ఉచిత బస్సు పాసులు ఇవ్వాలని మరియు జాతీయ నూతన విద్య విధానాన్ని రద్దు చేస్తూ అసెంబ్లీలో తీర్మానం చేయాలనీ డిమాండ్ చేస్తూ తెలంగాణ రాష్ట్ర వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈ నెల 23 న తలపెట్టిన విద్య సంస్థల బంద్ కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొని బంద్ ను విజవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో నాయకులు ఏఐఎస్ఎఫ్,ఎస్ఎఫ్ఐ నాయకులు కో కన్వీనర్ చంద్,రాకేష్ ప్రేమ్ కుమార్, రహీమ్, రామచంద్ర, సంజయ్, విగ్నేష్, శ్రీకాంత్, నాయకులు పాల్గొన్నారు.

## బోధన, పరిశీలన...క్రమశిక్షణతోనే విద్యా వికాసం..

### ప్రిన్సిపల్, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రొఫెసర్ కె. రామకృష్ణ,

జగిత్యాల, నిపుణులైన, అనుభవజ్ఞులైన ప్రభుత్వ అధ్యాపకులచే అందుకునే బోధన, నేర్చుకున్న విషయాలను పరిశీలిస్తూ, క్రమం తప్పకుండా క్రమశిక్షణతో అభ్యాసం చేయడం ద్వారా విద్యార్థుల విద్యా వికాసం సాధ్యమవుతుందని, తద్వారా వారు ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని, ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల జగిత్యాల, ప్రిన్సిపల్, ప్రొఫెసర్ కె. రామకృష్ణ అన్నారు. శుక్రవారం కళాశాల ఓరియంటేషన్ కార్యక్రమంలో భాగంగా ప్రథమ సంవత్సరం విద్యార్థులకు సందేశాన్నిచ్చారు.స్వయం ప్రతిపత్తి సాధించిన తరువాత కళాశాల జగిత్యాల జిల్లా డిగ్రీ ప్రవేశాలలో మొదటి స్థానంలో నిలిచిందని, ఇటీవలే విడుదల చేసిన ద్వితీయ సెమిస్టర్ పరీక్షలలో ఉత్తమమైనటువంటి ఫలితాలను సాధించిందన్నారు. ప్రథమ సంవత్సరం విద్యార్థుల ఉత్సాహాన్ని దృష్టిలో పెట్టుకొని త్వరలోనే కళాశాలకు ఏకరూప దుస్తులు (యూనిఫాం), బేసిక్ బ్యూటీషియన్ కోర్స్ సర్టిఫికెట్ కోర్సుని ప్రవేశపడతామన్నారు. నూతనంగా చేరిన విద్యార్థులందరికీ కళాశాలకు స్వాగతం పలికారు.అంతర్గత విద్యా నాణ్యత హామీ విభాగం,ఇంటర్నల్ క్వాలిటీ అస్యూరెన్స్ సెల్ పక్షాన సమన్వయకురాలు డా. యన్. వాసవి నిర్వహించిన ఈ ఓరియంటేషన్ కార్యక్రమంలో కళాశాల ఉప ప్రధానాచార్యులు జి చంద్రయ్య, అకాడమిక్ సమన్వయాధికారి జి. రామచంద్రం, స్వయం ప్రతిపత్తి పరీక్ష విభాగం అదనపు నియంత్రణ అధికారి డాక్టర్ వాసాల వర ప్రసాద్, స్టాఫ్ సెక్రటరీ సంగీత తదితరులు అటానమస్ కళాశాలలో గల ప్రత్యేకతలను వివరిస్తూ, ఇంటర్మీడియట్ విద్యకు, డిగ్రీ కళాశాల విద్యకు గల ముఖ్యమైన తేడాలను తెలిపారు. క్లాస్ రూమ్ తరగతులతో పాటు వివిధ నైపుణ్యాలను పెంపొందించే జాతీయ సేవ పథకం, తెలంగాణ స్కిల్ నాలెడ్జ్ సెంటర్, లైబ్రరీ, జిజ్ఞాస తదితర అదనపు నైపుణ్య శిక్షణ కార్యక్రమాల సదుపాయాల గురించి వివరించారు. అంతే కాకుండా పరీక్ష విభాగం వారు కళాశాలలో నిర్వహించే వివిధ ఇంటర్నల్, సెమిస్టర్ పరీక్షల కనీస ఉత్తీర్ణత వివరాలు, గత సంవత్సరం కళాశాల ప్లేస్మెంట్ విభాగం ద్వారా క్యాంపస్ ప్లేస్మెంట్ లలో ఐఫోన్ సంస్థలో 62 మందికి వచ్చిన ఉద్యోగ అవకాశాలను గురించి ప్రథమ సంవత్సరం విద్యార్థులకు వివరించారు.ఈ కార్యక్రమంలో టి.యస్. కె.సి. సమన్వయకులు జి.నీరజ, అధ్యాపకులు ఎంఏ రహీమ్, ఎస్. మల్లికార్జున్, డాక్టర్ జమున, సత్యం, సుజాత, సునీత, జ్యోత్స్న, సంగీత, సుష్మిత, మల్లేశం, ఖాసిం అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి పర్యటనలో భాగంగా ముందస్తు భద్రత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్ తో కలిసి పర్యవేక్షిస్తున్న తిరుపతి జిల్లా కలెక్టర్

తిరుపతి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు జూలై 19 వ తేదీన తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో తిరుపతిలో పర్యటించనున్నారని పర్యటన ఏర్పాట్లను కట్టుదిట్టంగా ఏర్పాటు చేయాలని తిరుపతి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ అధికారులను ఆదేశించారు.శుక్రవారం ఉదయనీ ముఖ్యమంత్రి తిరుపతి జిల్లా పర్యటనలో భాగంగా తూకివాకు వేస్ట్ మేనేజ్మెంట్ ప్లాంట్ , అలిపిరి, పోలీస్ పెరేడ్ గ్రౌండ్ ప్రదేశాలలో పర్యటన భద్రత ఏర్పాట్లపై ముఖ్యమంత్రి కార్యక్రమాల కోఆర్డినేటర్ పెందుర్తి వెంకటేష్, ఎమ్మెల్యే ఆరని శ్రీనివాసులు, ఎస్పీ హర్షవర్ధన్ రాజు, మున్సిపల్ కమిషనర్ మౌర్య తో కలిసి పర్యవేక్షిస్తున్న జిల్లా కలెక్టర్.. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గౌ.రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటన ఈ నెల జూలై 19 న ఉదయం రేణిగుంట విమానాశ్రయం చేరుకుని అక్కడి తిరుపతి లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారని, భద్రత ఏర్పాట్లలో ఎలాంటి లోటుపాట్లు ఉండకూడదని కట్టుదిట్టంగా ఉండాలని తెలిపారు. విధులు కేటాయించబడిన అధికారులు ఎలాంటి అలసత్వం లేకుండా పకడ్బందీగా ఏర్పాట్లు చేయాలని సూచించారు.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులతో పేదలకు లబ్ది చేకూరుస్తున్నాం ప్రణవ్

- కౌశిక్ రెడ్డికి రేవంత్ రెడ్డి అంటే భయం,అందుకే సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ.
- పదేళ్ల నిరీక్షణ తర్వాత కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో రేషన్ కార్డుల పంపిణీ.
- జమ్మికుంట పట్టణ, వీణవంక, జమ్మికుంట మండలాల పరిధిలోనీ లబ్ధిదారులకు చెక్కుల పంపిణీ.
- ఏకే 47 అయి జనాలను హింసిస్తావా?
- కాంగ్రెస్ లో ఉన్నప్పుడే కౌశిక్ రెడ్డిపై అనేక కేసులు..



**హుజురాబాద్ అసెంబ్లీ నియోజకవర్గం ప్రజాబలం ప్రతినిధి జూలై 18** జనాల సమస్యలు పట్టించుకోవడానికి సమయం లేదు కానీ,నాపై కన్ను పెడితే ఏకే 47 గన్ను అవుతానని సోషల్ మీడియాలో రీల్స్ చేసుకుంటూ,ఆ గన్ను ప్రజలపై గురి పెట్టడానికి తిరుగుతున్నాడని కౌశిక్ రెడ్డిపై మండిపడ్డారు హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్.శుక్రవారం నాడు జమ్మికుంట పట్టణంలోని వినాయక గార్డెన్స్ లో సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు.జమ్మికుంట మండలానికి సంబంధించి 17 చెక్కులు, పట్టణానికి 18,వీణవంక మండలానికి సంబంధించి 26 మందికి 23 లక్షల విలువ చేసే చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు.చెక్కులు అందుకున్న లబ్ధిదారులు వెంటనే బ్యాంకులో డిపాజిట్ చేసుకోవాలని కోరారు.అనంతరం మీడియా సమావేశంలో మాట్లాడుతూ బీఆర్ఎస్ పార్టీ పదేళ్ళలో చేయలేని అభివృద్ధిని కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన 18 నెలల్లో చేసి చూపెట్టామని,పదేళ్ళు అధికారంలో ఉండి రేషన్ కార్డులు ఇవ్వలేకపోయారని తమ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 18 నెలల్లోనే హుజురాబాద్ నియోజవర్గానికి నూతనంగా 8,700 రేషన్ కార్డులు ఇచ్చామని,12 వేల మందికి రేషన్ కార్డులో నెంబర్ ఆడిషన్స్ ఇచ్చామని ఇది ప్రజా ప్రభుత్వమని అన్నారు.కాంగ్రెస్ పాలనలో రైతు భరోసా,రైతు రుణమాఫీ,సన్నవడ్లకు బోనస్,సన్నబియ్యం,200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్,మహిళలకు ఉచిత బస్ సౌకర్యం లాంటివి పథకాలు ప్రవేశపెట్టమని ఇది చరిత్ర మరువని నిజం అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటివరకు కౌశిక్ రెడ్డిపై కక్ష్యపూరితంగా వ్యవహరించలేదని తన ప్రవర్తన వలన కేసులు అవుతున్నాయని,కౌశిక్ రెడ్డి కాంగ్రెస్ లో ఉన్నప్పుడే టిఆర్ఎస్ పార్టీ కేసులు పెట్టారని గుర్తు చేశారు.



సీఎం రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయం..

సీఎం రేవంత్ రెడ్డి అంటే ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డికి భయమని అందుకే సీఎం రిలీఫ్ ఫండ్ ఇచ్చే సమయంలో రేవంత్ రెడ్డి ఫోటో తీసి పంపిణీ చేస్తున్నారని, ప్రోటోకాల్,ప్రోటోకాల్ అని చెప్పుకుంటూ తిరిగే కౌశిక్ రెడ్డికి సీఎం ఫోటో లేకుండా చెక్కుల పంపిణీ చేయడం ప్రోటోకాల్ ఆ అని ప్రశ్నించారు?.సమయానికి చెక్కులు ఇవ్వకుండా ప్రజలను ఇబ్బంది పెడుతున్నాడని,వచ్చిన చెక్కులను ఎందుకు దాచిపెట్టుకుంటున్నాడనీ, ఏం నొప్పి వస్తుందని ప్రశ్నించారు.లబ్ధిదారులను ఇబ్బంది పెట్టొద్దని చెక్కులు వచ్చిన వెంటనే అందజేయాలని అధికారులకు సూచించారు.

# ఆటల పోటీలు క్రీడల తోటే విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం అవుతారు.

## హంసిని డిజి స్కూల్ కరస్పాండెంట్ నరాల సంతోష్



**వేములవాడ జూలై 18 ( ప్రజా బలం దినపత్రిక)**వేములవాడ పట్టణంలోని హంసిని డీజీ స్కూల్, ధార్మిక లిటిల్ జూనియర్స్ స్కూల్ పిల్లలకు శుక్రవారం రోజున మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం పొందడానికి క్రీడలతో పాటు ఆటలు ఎంతో ముఖ్యమైనవి అని వేములవాడ పట్టణంలోని భీమేశ్వర గార్డెన్ లో పిల్లలకు బాక్స్ క్రికెట్ ,షటిల్, ఫుట్ బాల్ , స్విమ్మింగ్, వంటివి అనేక రకాల ఆటలతో విద్యార్థులు ఆడుకున్నారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ నరాల సంతోష్ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు మానసిక ఆనందాన్ని పెంపొందించుటకు ప్రతి విద్యార్థి శారీరక సామర్థ్యాన్ని రూపొందించుకునే విధంగా మా పాఠశాల విద్యార్థులు అన్ని ఆట పాటలతో పాటు క్రీడల్లో రాణించి వారి యొక్క ప్రతిభను చాటే విధంగా తీర్చిదిద్దుతామని చదువుతో పాటు క్రీడలు కూడా ఎంతో ముఖ్యమైనది అని ఇలాంటి క్రీడలతో విద్యార్థులు మరింత అభివృద్ధి చెందుతారని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులతోపాటు పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



కబుర్తార్ ఖానా మహంకాళీ అమ్మవారి మందిరాన్ని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు నిర్మల్ కుమార్ యాదవ్ కృష్ణ కుమార్,సంజయ్ కుమార్ యాదవ్,బాల్ పోచయ్య,రవి కుమార్

# కాంగ్రెస్ ప్రభుత్వం దివ్యంగులకు,వృద్ధులకు,వితంతువులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలి.

దివ్యంగుల, పెన్షన్ల పెంపు కై మరో పోరాటానికి సిద్ధం కండి

ఈనెల 28న సంగారెడ్డికి పద్మశ్రీ మందకృష్ణ మాదిగ రాక



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 18(ప్రజాబలం)**సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/అంబేద్కర్ భవన్లో ఎమ్మార్పీఎస్ విహెచ్పిఎస్ అనుబంధ సంఘాల జిల్లా కార్యవర్గ సమావేశం ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ అధ్యక్షతన జరిగింది,ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా వి ఎస్ రాజు మాదిగ ఎంఎస్పి రాష్ట్ర నాయకులు మరియు రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పాల్గొన్నారు,వి ఎస్ రాజు మాదిగ ఎమ్మెస్పీ రాష్ట్ర నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం వికలాంగులు వృద్ధులు, వితంతువులకు, మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలు నిలబెట్టుకోవాలని, వికలాంగులకు 6000, వృద్ధులకు 4000, వితంతువులకు 4000, కండరాల క్షీణితో నడవలేని పరిస్థితిలో ఉన్న వారికి 15000, హెచ్ఐవి బాధితులకు,గీత కార్మికులకు ప్రభుత్వం మేనిఫెస్టోలు ఇచ్చిన హామీ నిలబెట్టుకొని న్యాయం చేయాలని డిమాండ్ చేశారు,రామారావు శ్రీనివాస్ మాదిగ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 28న సంగారెడ్డిలో జరగబోయే జిల్లా సన్నాహక సదస్సుకు విచ్చేయుచున్నారు.కావున జిల్లాలో ఉన్న దివ్యంగులు, వృద్ధులు, వితంతువులు, హెచ్ఐవి బాధితులు,గీతా కార్మికులు, కండరాల క్షీణితతో ఉన్న బాధితులు జిల్లా సన్నాక సదస్సుకు భారీగా తరలివచ్చి సదస్సును విజయవంతం చేయాలని కోరారు,ఈ కార్యక్రమంలో మైసగళ్ళ బుచ్చేంద్ర మాదిగ ఎం ఆర్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు సంగారెడ్డి,పెద్ద గీత మాదిగ ఎమ్మెస్ రాష్ట్ర నాయకురాలు, రామ్ చందర్ మాదిగ ఏం ఇ ఎఫ్ జిల్లా అధ్యక్షులు,సడకుల కృష్ణ మాదిగ ఎమ్మెస్ పి సీనియర్ నాయకులు, ఫోట్టోల్ల వెంకటేష్ మాదిగ,పటాన్చెరు నియోజకవర్గం ఇంచార్జ్,తుమ్మల యాదగిరి వీహెచ్పీఎస్ సంగారెడ్డి డివిజన్ ఇన్చార్జి, నల్లోల్ల ప్రవీణ్ కుమార్ ఎమ్మార్పీఎస్ నాయకులు, మల్లెపల్లి శ్రీకాంత్ మాదిగ ఎమ్మార్పీఎస్ సంగారెడ్డి టౌన్ ఇంచార్జ్, కొంగేరి కృష్ణ మాదిగ,నటరాజ్ మాదిగ, ఎర్రోళ్ల రమేష్ మాదిగ,మెల్లి నవీన్ మాదిగ, మోహన్ మాదిగ,ప్రమోద్ మాదిగ, జంగం రాములు మాదిగ, ముక్కెర లింగం మాదిగ,రవికుమార్ మాదిగ,రాములు మాదిగ,జంగం నవీన్ మాదిగ,ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# పుట్టపర్తి అభివృద్ధికి ప్రతి ఒక్కరి సహకారం తప్పనిసరి

పుట్టపర్తి:18 పుట్టపర్తి అభివృద్ధికి ప్రజల సహకారం ఎంతో అవసరమని నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపల్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశానికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సత్యసాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా అందరి సహకారంతో పుట్టపర్తికి నూతన శోభ తీసుకొద్దామని ఎమ్మెల్యే పిలుపునిచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీకి ఆదాయాన్ని పెంచి ప్రజల అవసరాలు తీర్చాలని సూచించారు. అందులో భాగంగా ప్రజల నుంచి రావాల్సిన పన్నులు వసూలు చేయకపోతే అభివృద్ధి ఎలా సాధ్యమని అధికారులను పాలకవర్గాన్ని ప్రశ్నించారు. మున్సిపల్ పన్నుల వసూళ్లలో పుట్టపర్తి మున్సిపాలిటీ చాలా వెనుకబడిందని ఇకపై అధికారులు పన్నుల వసూలు పై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు.ప్రస్తుతం మున్సిపాలిటీలో ఎక్కువ పెండింగ్ ఉన్న మున్సిపల్ టాక్స్ బకాయిలను త్వరగా వసూలు చేసే విధంగా ప్రత్యేక టీంలు ఏర్పాటు చేసి పాలకవర్గ సభ్యుల సహకారంతో మున్సిపాలిటీ అభివృద్ధికి ఆదాయాన్ని పెంచాలనీ అధికారులను కోరారు. అంతేకాకుండా ప్రపంచ ప్రసిద్ధిగాంచిన సత్యసాయి జిల్లా కేంద్రమైన పుట్టపర్తిలో ప్లాస్టిక్ ను పూర్తిగా నిషేధించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు. ఈ విషయంలో మున్సిపల్ అధికారులు రాజీ పడొద్దు అని అందుకు తన సహకారం తప్పకుండా ఉంటుందని హామీ ఇచ్చారు. సత్య సాయి బాబా 100వ జయంతోత్సవాల సందర్భంగా దేశ విదేశాల నుంచే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న బాబా భక్తులు పుట్టపర్తికి విచ్చేస్తున్న సందర్భంగా ప్రశాంతి నిలయమైన పుట్టపర్తి నగరాన్ని అత్యంత సుందరంగా తీర్చిదిద్దాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. అందుకు అనుగుణంగా మున్సిపల్ అధికారులు త్రాగునీరు, విద్యుత్తు పారిశుద్ధ్యం, వీధిలైట్లు ఏర్పాటు చేయాలని,నగర రహదారులను ఎంతో అందంగా తీర్చిదిద్దాలని చేయాలని ఎమ్మెల్యే ప్రత్యేకంగా ప్రస్తావించారు. పుట్టపర్తి అభివృద్ధి విషయంలో మున్సిపల్ పాలకవర్గం తో పాటు అధికారులకు ప్రజల భాగస్వామ్యంతో పాటు సహాయ సహకారాలు ఎంతో అవసరమన్నారు. గత మున్సిపల్ స్టాండింగ్ కమిటీ సమావేశాల్లో తీసుకున్న నిర్ణయాలను తక్షణం వాటి పరిష్కారానికి పాలకవర్గం మరియు అధికారులు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మున్సిపల్ చైర్మన్ ఓబుల పతికి , కమిషనర్ క్రాంతికుమార్ కు సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రతి ఒక్కరు ఎంతో బాధ్యతాయుతంగా పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. పుట్టపర్తి పడమర గేటు రోడ్డు నిర్మాణ పనులకు 88 లక్షల వ్యయంతో పనులు జరుగుతున్నాయన్నారు. ఇప్పటికే ఆ రోడ్డు నిర్మాణ పనులకు 40 లక్షలు మంజూరు అయ్యాయని మరో 48 లక్షలు మంజూరుకు ప్రత్యేక చర్యలు తీసుకుంటామని వెల్లడించారు . ప్రజల త్రాగునీటి అవసరాలు తీర్చేందుకు ఇప్పటికే ఆ ప్రాంతంలో నూతన బోరు మంజూరు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా ఇటీవల కొత్తచెరువుకు విచ్చేసిన రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుని కలిసి పుట్టపర్తి సత్యసాయి జయంతోత్సవాలకు ప్రభుత్వం ద్వారా రూ.105 కోట్ల నిధులు మంజూరు చేయాలని ప్రత్యేకంగా కోరామని అందుకు ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే పాలక వర్గ సభ్యులకు వెల్లడించారు. అదేవిధంగా పుట్టపర్తి పుడా పార్కులో ఓపెన్ జిమ్ ,ప్లాంటెన్ , చిల్డ్రన్స్ పార్క్ వంటి అభివృద్ధికి జాయ్ లుక్కాస్ కంపెనీ ద్వారా రూ.1కోటి 20 లక్షలు నిధులు మంజూరు చేసినందుకు ఆ కంపెనీ యాజమాన్యానికి ఎమ్మెల్యే ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. మున్సిపాలిటీ నిధులతో పట్టణంలో వివిధ ప్రాంతాల్లో నిర్మాణం చేపట్టిన మరుగుదొడ్లను ప్రజలకు ఉపయోగపడేలా చూడాలని మున్సిపల్ అధికారులకు ఎమ్మెల్యే ఆదేశించారు .వాటిని నిరుపయోగంగా మార్చుకుండా ప్రజలకు ఉపయోగంలోకి తీసుకురావాలని కోరారు. బాబా జయంతోత్సవాలకు పుట్టపర్తి మున్సిపాలిటీకి అదనంగా సిబ్బందిని భర్తీ చేయాలని లేదా ఇతర ప్రాంతాల నుంచి డిప్యూషన్ మీద తీసుకొచ్చేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. పుట్టపర్తి మున్సిపాలిటీలో పనిచేస్తూ మృతి చెందిన స్థానాల్లో వారి కుటుంబీకుల్లో ఒకరికి కారుణ్య నియామకం కింద ఐదు మందికి కొత్తగా మున్సిపాలిటీలో ఉద్యోగ నియమకాలు చేపట్టామని అందుకు అత్యంత కృషి చేసిన ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డికి మరియు మాజీ మంత్రి పల్లె రఘునాథ్ రెడ్డి కి పాలకవర్గం తరపున మరియు మున్సిపల్ యంత్రాంగం తరఫున పుట్టపర్తి మున్సిపల్ కమిషనర్ క్రాంతి కుమార్ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. పుట్టపర్తి అభివృద్ధికి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి ప్రోత్సాహంతో పాలకవర్గం మరియు ప్రభుత్వ మున్సిపల్ అధికారుల సహకారం కార్మికుల కృషితో పుట్టపర్తి మున్సిపల్ అభివృద్ధికి శాయ శక్తుల కృషి చేస్తామని అందుకు ప్రజల సహకారం కూడా ఎంతో అవసరమని కమిషనర్ క్రాంతికుమార్ ఈ సందర్భంగా కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్మన్ తుంగా ఓబులపతి ,కమిషనర్ క్రాంతి కుమార్ , కౌన్సిలర్లు ,లక్ష్మీనరసమ్మ,, సాయిలీల , పి.వెంకటరమణమ్మ ,నాగమణి ,గంగుల జయప్ప, ఇతర కౌన్సిలర్లు మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# తిరుపతికి ముఖ్యమంత్రి రాక

కడప (బ్రహ్మంగారిమఠం) రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తిరుపతి వస్తున్నారు . అనంతరం స్వచ్ఛాంధ్ర కార్యక్రమంలో పాల్గొననున్నారు.అంతకుముందు రేణిగుంట విమానాశ్రయం నుంచి నేరుగారేణిగుంటలో ఘనవ్యర్థాల నిర్వహణ కేంద్రాన్ని పరిశీలించనున్నారు.ఆ తర్వాత తిరుపతి, కపిలతీర్థంలో కపిలేశ్వరస్వామిని చంద్రబాబు దర్శించుకుంటారు. అనంతరంముఖ్యమంత్రి చంద్రబాబు కపిలతీర్థంలో స్వచ్ఛాంధ్ర ప్రతినిధులతో భేటి కానున్నారు. ఆ తరువాత పోలీస్ పరేడ్ మైదానంలో సిఎం చంద్రబాబు ప్రజావేదిక నిర్వహించనున్నట్లు తెలుస్తోంది. అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుఅలిపిరిలో కంచికామకోటి మహామండపాన్ని సందర్శిం చుకోనున్న ట్లు తెలుస్తోంది. సాయంత్రం తిరిగి అమరావతి వెళ్ళనున్న సీఎం చంద్రబాబు.

# లయన్ జిమ్ లో స్టెరాయిడ్స్ లభ్యం

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో లయన్ జిమ్ లో స్టెరాయిడ్స్ మాత్రలు (డ్రగ్స్),ఇంజెక్షన్లు లభించడం కలకలం రేపాయి. వన్ టౌన్ పోలీసుల తనికీలో స్టెరాయిడ్స్ బయటపడ్డాయి. కొన్ని ట్యాబ్లెట్స్ , గుండె వేగం తగ్గించే ఇంజెక్షన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో కేసు నమోదు చేసారు. పూర్తి స్థాయి విచారణ చేపట్టారు.

## కురుమ సంఘం మండల కమిటీ ఎన్నికలు ఈనెల 25న.

### కుల బాంధవులు భారీ సంఖ్యలో పాల్గొనాలని పిలుపు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలో శుక్రవారం రోజున పూర్వ జిల్లా కురుమ సంఘం కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన పత్రిక సమావేశంలో పూర్వ జిల్లా అధ్యక్షులు ఏనుగుల కనకయ్య మాట్లాడుతూ గత కూర్మ సంఘం కమిటీ యొక్క కాలపరిమితి పూర్తయిన నేపథ్యంలో, కొత్త జిల్లా కార్యవర్గం మరియు మండల కమిటీలను ఎన్నుకునే ప్రక్రియ ప్రారంభమైందని తెలిపారు. ఈ ప్రక్రియలో భాగంగా వేములవాడ రూరల్ మండలం మరియు వేములవాడ పట్టణ సంఘాలకు చెందిన క్రియాశీల సభ్యత నమోదు మరియు మండల కమిటీ ఎన్నికలు ఈనెల అనగా జులై 25 శుక్రవారం రోజున నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మండల కమిటీల అభ్యున్నతికి, సంఘ పరిపాలన బలోపేతానికి ఎన్నికలు కీలకమని తెలిపారు.

ఈ సమావేశంలో కురుమ సంఘానికి చెందిన ప్రముఖులు నాగం కుమార్, గుంటి శంకర్, జక్కుల తిరుపతి, ఏనుగుల శ్రీనివాస్, మేకల గణేష్, చీమల మల్లేశం, వల్లెం నాగరాజు, కిషన్, ముత్త మహేష్, రాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో పూర్వ వైభవానికి అడుగులు వేస్తున్న తెలుగుదేశం పార్టీ. మోతే రాజిరెడ్డి.

### టీటీడీ ధర్మకర్త నన్నూరి నర్సిరెడ్డి, బక్కని నరసింహులను సన్మానించిన రాజిరెడ్డి.




**కరీంనగర్, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున తెలుగుదేశం పార్టీ కరీంనగర్ పార్లమెంటు కార్యాలయంలో పార్లమెంట్ అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన కరీంనగర్ పార్లమెంటు ముఖ్య నాయకుల సమావేశానికి అత్యధిక విచ్చేసిన తెలుగుదేశం పార్టీ తెలంగాణ రాష్ట్ర మాజీ అధ్యక్షులు, జాతీయ అధికార ప్రతినిధి టీటీడీ బోర్డు మెంబర్ నన్నూరి నర్సిరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా, గ్రామ, మండల కమిటీల ఏర్పాటు, పార్టీకి పూర్వ వైభవం తీసుకురావడానికి అలాగే రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయడం వంటి వాటిపై తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడు దృష్టి సాధించారని ఆనాడు బడుగు బలహీన వర్గాలకు రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పాటు ఇచ్చిన ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని అన్నారు. పార్టీ కమిటీలలో మరియు రానున్న ఎన్నికల్లో యువతకు ప్రాధాన్యం ఇవ్వాలని జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేసిన సూచన ప్రకారం అవకాశం కల్పిస్తూ పార్టీ బలోపేతానికి నాంది పలకాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో సిరిసిల్ల నియోజకవర్గం మాజీ ఇంచార్జి ఆవునూరు దయాకర్ రావు, వేములవాడ హడాక్ కమిటీ సభ్యులు మోతే రాజిరెడ్డి, చింతలకోటి రామస్వామి గౌడ్, మాలోతు సూర్య నాయక్, చిట్కురి నారాయణ గౌడ్, వెంకటేశం, జెట్టి కొమురయ్య, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు వ్యాపార రంగంలోనూ రాణించాలి.

### ఇందిరా మహిళా శక్తి పథకం కింద ఫర్టిలైజర్ దుకాణాల ఏర్పాటు.

### రాష్ట్రంలోని మొట్టమొదటగా జిల్లాలో 23 దుకాణాల కేటాయింపు.

### కలెక్టర్ సందీప్ కుమార్ ఝ.

### ముస్తాబాద్, ఎల్లారెడ్డిపేట మండలాలలో మూడు దుకాణాలు ప్రారంభం.







**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, ఎల్లారెడ్డిపేట, ( ప్రజాబలం ),** మహిళలు వ్యాపారం లోను రాణించాలని కలెక్టర్ సందీప్ కుమార్ ఝ ఆకాంక్షించారు. ఇందిరా మహిళా సంబరాలు భాగంగా రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు కలెక్టర్ సందీప్ కుమార్ ఝ రాజన్న సిరిసిల్ల జిల్లాలోని ముస్తాబాద్ మండలం ఆవునూరు గాయత్రి గ్రామైక్య సంఘం, ఎల్లారెడ్డిపేటలో చైతన్య గ్రామైక్య సంఘం, కోరుట్ల పేటలో భాగ్యశ్రీ గ్రామైక్య సంఘం ఆధ్వర్యంలో ఎరువుల, పురుగు మందుల దుకాణాలను ఏర్పాటు చేసి శుక్రవారం వాటిని కలెక్టర్ ప్రారంభించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ లక్ష మేరకు ఇందిరా మహిళా శక్తి కింద జిల్లాలోని మహిళా సంఘాలకు ఇప్పటికే క్యాంటీన్లు, డైరీ యూనిట్, కోడి పిల్లల పెంపకం, ఆర్టీసీ బస్సులు ఇతర స్వయం ఉపాధి యూనిట్లను అందజేసే అని తెలిపారు.

త్వరలో రైస్ మిల్లు, పెట్రోల్ బంక్, సోలార్ ప్లాంట్ ఏర్పాటు చేయనున్నట్లు వివరించారు. రైతన్నలకు ఉత్తమ సేవలు అందించేలా మహిళా సంఘాలకు ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు చేసుకునే అవకాశం కల్పించామని తెలిపారు.

జిల్లాలో మొత్తం 23 దుకాణాలు మహిళా సంఘాల ఆధ్వర్యంలో ఏర్పాటు చేయనున్నామని, ఇందులో భాగంగా ముందుగా మూడు దుకాణాలు ప్రారంభించామని, ఎరువులు, పురుగు మందుల దుకాణాలు ఏర్పాటు రాష్ట్రంలోనే ప్రథమమని వెల్లడించారు. మహిళా సంఘాల బాధ్యులు ప్రణాళిక ప్రకారం నిర్వహించి రైతులకు ఉత్తమ సేవలు అందించాలని నాణ్యమైన విత్తనాలు, ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని సూచించారు.

రైతులు తమ పరిధిలోని మహిళా సంఘాల ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఎరువులు, పురుగు మందుల దుకాణాలలో విత్తనాలు,ఎరువులు, పురుగు మందులు కొనుగోలు చేసి మహిళలకు ఆర్థికంగా మద్దతు పలకాలని రైతులకు పిలుపునిచ్చారు. మహిళా సంఘాల బాధ్యులు ఐక్యంగా తమ దుకాణాలను సమర్థవంతంగా నిర్వహించే ఆర్థికంగా మరింత ఉన్నత స్థానాలకు ఎదగాలని కలెక్టర్ ఆకాంక్షించారు. రాష్ట్రంలోని కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డిఆర్డిఓ శేషాద్రి, జిల్లా వ్యవసాయ అధికారి అబ్జల్ బేగం, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, స్థానిక నాయకులు, మహిళా సంఘాల సభ్యులు, రైతులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన, చెన్నమనేని వికాస్ రావు.





**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** వేములవాడ రూరల్ మండలం నూకలమర్రి గ్రామానికి చెందిన పెద్దవేని రాజ్ కుమార్ అనే వ్యక్తిని సౌదీ దేశంలో హౌస్ డ్రైవర్ పని ఉంది అని ఏజెంట్ నమ్మకలికి పంపించగా అక్కడ డ్రైవర్ పని కాకుండా ఎడారిలో ఒంటెలు, గొర్ల కాపరిగా పంపి సమయానికి తిండి, మంచినీరు లేకుండా పోవడంతో అక్కడ ఎండలకు తట్టుకోలేక అనారోగ్యానికి గురి అయ్యి ఏజెంట్ ఆశ్రయించగా వారు నిర్లక్ష్యంగా వ్యవహరించగా ఆరోగ్యం విషమించడంతో సౌదీ వాసులు తిరిగి ఇంటికి పంపియగా అక్కడ నుండి వచ్చిన తెల్లవారే రాజ్ కుమార్ మృతి చెందడం జరిగింది. ఇట్టి విషయాన్ని తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ రాజేందర్ సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు రెడ్డబోయిన గోపి, వేములవాడ అసెంబ్లీ ఇన్చార్జి చెన్నమనేని వికాస్ రావు మృతుని కుటుంబాన్ని పరామర్శించడం జరిగింది. ఇట్టి విషయాన్ని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కు తెలియజేయగా ఆయన రాజు తల్లి తో మాట్లాడి వారికి తగిన న్యాయం చేస్తానని భరోసా కల్పించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో వేములవాడ రూరల్ మండల అధ్యక్షుడు బూరుగుపల్లి పరమేష్, జిల్లా కౌన్సిల్ మెంబర్ జక్కుల తిరుపతి, వేములవాడ రూరల్ మాజీ ఎంపీపీ బండ మల్లేశం యాదవ్, ఎల్లారెడ్డిపేట మాజీ మండలాధ్యక్షులు పొన్నాల తిరుపతిరెడ్డి, అధికార ప్రతినిధి సుంకరి నరేందర్, మండల ప్రధాన కార్యదర్శులు వనపర్తి పరశురాములు, తోట శేఖర్, కార్యదర్శులు గుమ్మడి శ్రీనివాస్, మంద రాజేందర్, బూత్ అధ్యక్షులు లింగంపల్లి కిషోర్, జంగం నరేష్, ఆది జలంధర్, వంతడుపుల సుధాకర్, కొంపల్లి రాజేందర్, బండ గోపాల్, రెడ్ల మహేష్, కంకణాల రాజు, లక్కం తిరుపతి, సాగర్ల నరేష్, ముష్కం సంజీవ్, నందగిరి రాహుల్, మల్యాల రాజు, దానే తిరుపతి, శెట్టిపల్లి రవి కిషోర్, ఉప్పుల గౌతం తదితరులు పాల్గొన్నారు.

## చలో గన్ పార్క్ జూలై 22న కార్యక్రమాన్ని విజయవంతం చేద్దాం.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం), తేదీ, 18-07-2025** శుక్రవారం రోజున తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం ప్రధాన కార్యాలయం వేములవాడ నందు జరిగిన సమావేశంలో ఉద్యమ కళాకారుల విభాగం రాష్ట్ర కన్వీనర్ ఎల్లా పోశెట్టి మాట్లాడుతూ తేదీ 22-07-2025 మంగళవారం రోజున మధ్యాహ్నం ఒంటిగంటకు హైదరాబాదులోని గన్ పార్క్ నందు జరుగు సమావేశమునకు 33 జిల్లాల ఉద్యమకారులు, ఉద్యమ కళాకారులు, కవులు, రచయితలు, సాహితీవేత్తలు, వివిధ జిల్లాల అధ్యక్షులు, కన్వీనర్లు, తెలంగాణ రాష్ట్రంలోని అన్ని మండలాల అధ్యక్షులు, కన్వీనర్లు, మహిళా కళాబృందాల అధ్యక్షురాలు, అందరూ పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన కోరడం జరిగింది. కళాకారుల, కల ప్రదర్శనలు ఏర్పాటు చేయనైనదని, కళాకారులు వారి కళలు ప్రదర్శించేవారు తేదీ,21-07-2025 సాయంత్రం లోపు కళాకారులు వారి కళాబృందల పేర్లు 9290093676 నెంబర్ కు వాట్సప్ ద్వారా తెలియజేసి నమోదు చేసుకోగలరని చెప్పారు. ఇట్టి కార్యక్రమాలు విజయవంతం చేయుటకు వివిధ జిల్లాల అధ్యక్షులు ప్రతి ఒక్కరు పూర్తి బాధ్యతలు తీసుకొని అందరూ పాల్గొని కృషి చేయవలసిందిగా ఆయన కోరారు.

ఈ కార్యక్రమంలో ఉత్తర తెలంగాణ కళాకారుల విభాగం కోఆర్డినేటర్ బొడ్డు రాములు, రాజన్న సిరిసిల్ల జిల్లా ఉద్యమకారుల జిల్లా అధ్యక్షులు బొజ్జ కనకయ్య, ఉద్యమ కళాకారుల న్యాయసలాదారుడు నేరెళ్ల తిరుమల గౌడ్, ఉద్యమ కళాకారుల రాజన్న జిల్లా అధ్యక్షుడు వారాల దేవయ్య, తెలంగాణ ఉద్యమ కళాకారుల విభాగం రాజన్న సిరిసిల్ల జిల్లా ఉపాధ్యక్షుడు కనపర్తి హనుమాన్, ప్రధాన కార్యదర్శి మానువాడ లక్ష్మీనారాయణ, నృత్య కళానికేతన్ ప్రధాన కార్యదర్శి వెంపటి సంతోష్ కుమార్, బుర్రి శంకరయ్య, గుమ్మడి రాజేశం, ఉద్యమ కళాకారుల విభాగం వివిధ మండలాల అధ్యక్షులు, కార్యదర్శులు పాల్గొన్నారు.

## శభాష్ పల్లి బ్రిడ్జిపై రోడ్డు ప్రమాదం, వేములవాడ యువకుడు మృతి.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం),** గురువారం రాత్రి శభాష్ పల్లి బ్రిడ్జిపై దారుణ రోడ్డు ప్రమాదం జరిగింది. గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు. మృతుడు వేములవాడ పట్టణంలోని భగవంతురావు నగర్ కు చెందిన అంబటి వెంకటేష్ గా గుర్తించారు. మృతుడు టిఫిన్ సెంటర్లో కూలి పని చేస్తున్న ఆయన ద్విచక్ర వాహనంపై శభాష్ పల్లి బ్రిడ్జి నుంచి వేములవాడ వైపు వస్తున్న సమయంలో గుర్తు తెలియని వాహనం వేగంగా ఢీ కొట్టడంతో అతని తలకు తీవ్ర గాయాలు అవడంతో అంబటి వెంకటేష్ అక్కడికక్కడే ప్రాణాలు వదిలాడు. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పరిశీలించి, ప్రమాదానికి కారణమైన వాహనం కోసం గాలింపు వేగవంతం చేశారు . పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించారు. వెంకటేష్ మృతితో కుటుంబంలో విషాదఛాయలాలుముకున్నాయి.



## తనకు రక్షణ కల్పించి... న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించిన ఒంటరి మహిళ

ఆళ్లగడ్డ పట్టణంలోని సద్దాం కాలనీకి చెందిన ఒంటరి మహిళ వరలక్ష్మి తన కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ పోలీసులను ఆశ్రయించారు. పట్టణంలోని ఒక చర్చి ఫాస్టర్ రత్నరాజు అనే వ్యక్తి మాయ మాటలు చెప్పి తనను అన్ని విధాలుగా మోసం చేశారని శుక్రవారం మీడియా ముందు ఆరోపించారు. తనకు జరిగిన అన్యాయంపై తాను పోలీసు ఉన్నతాధికారులకు ఫిర్యాదు చేయడం జరిగిందన్నారు. ఇది మింగుడు పడని స్థానిక చర్చి పాస్టర్ జేస్టాది రత్నరాజు, ఆయన భార్య మెర్సి ఒంటరి మహిళగా , చిన్న పాపతో పాటు జీవిస్తున్న తన ఇంటిపై తరచుగా రాళ్లతో దాడి చేయించడం వంటి అకృత్యాలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వారి దంపతులపై కేసు కూడా నమోదు కావడం జరిగిందని బాధితురాలు వరలక్ష్మి తెలిపారు.
ఇటీవల హైదరాబాదులోని ఒక న్యూస్ ఛానల్ వారు నిర్వహించే ఇది కథ కాదు జీవితం అనే ఎపిసోడ్లో తనకు జరిగిన అన్యాయాన్ని వెళ్ళి వివరించడం జరిగిందని తెలిపారు. అక్కడ కూడా పాస్టర్ రత్నరాజు మేనేజ్ చేసినట్లు తెలిసిందన్నారు. ఈనెల 11నహైదరాబాద్ కు వెళ్లి వచ్చిన తర్వాత తన ఇంటిపై మళ్ళీ రాళ్లు వేయడం, కేసును ఉపసంహరించుకోవాలని బెదిరింపులకు గురి చేయడం వంటివి చేస్తున్నారని వరలక్ష్మి ఆరోపించారు. తన కుటుంబానికి ప్రభుత్వం రక్షణ కల్పించి అలాగే తనకు తగు న్యాయం చేయాలని బాధిత మహిళ వరలక్ష్మి మీడియాకు తెలిపారు. సి. ఐ . వివరణ.... ఆళ్లగడ్డ సద్దాం కాలనీకి చెందిన ఒంటరి మహిళ వరలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు తమకు అందిందని టౌన్ సిఐ యుగంధర్ తెలిపారు. ఈ మేరకు తమకు ఉన్నతాధికారుల నుండి కూడా ఆదేశాలు రావడం జరిగిందని తెలిపారు. ఆమె తమ ఫిర్యాదుల పేర్కొన్న వ్యక్తులపై కేసు కూడా నమోదు చేయడం జరిగిందని సీ.ఐ యుగంధర్ తెలిపారు.

# బి.ఆర్.ఎస్ పార్టీ మణికొండ మున్సిపాలిటీపై మూకుమ్మడి దాడి.



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 జూలై 2025.** మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ స్థానిక నాయకులు సీతారాం ధూళిపాళ, కుంభగల్ల ధనరాజ్, గుట్టమీద నరేందర్, బొమ్ము ఉపేందర్నాథ్ రెడ్డి, అందె లక్ష్మణ్ రావు తది తరులు కలసి కట్టుగా బి.ఆర్.ఎస్ పార్టీ పట్ల కమిషనర్ చూపుతున్న పక్షపాత ధోరణి వైఖరిపై నిరసన తెలియ జేయడానికి, ప్రజా సమస్యలను అపరిస్కృతంగా వదిలి పెట్టడాన్నీకి విరుద్ధముగా శుక్రవారం రోజున స్థానిక మున్సిపాలిటీ కార్యలయమునకు మూకుమ్మడిగా ముట్టడి చేయడం జరిగినది. పుప్పాలగూడలో అంబేద్కర్ భవన్ నిర్మించాలని పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి నప్పటికీ ఇంతవరకు సానుకూల స్పందన రాలేదు. ఈ రకమైన దాటి వేత ధోరణిని మేము తీవ్రంగా ఖండిస్తున్నాం. పుప్పాలగూడ స్మశాన వాటిక రహదారిని ఈ.ఐ.పి.ఎల్ సంస్థ ఆక్రమించుకొని తమ ఆర్.ఎం.సి ప్లాంట్ ను నిర్వహిస్తున్నను పురపాలక సంఘం అధికారులు నిమ్మకు నీరెత్తిన్నట్టు విధానాన్ని నిరసిస్తున్నాం. గడచిన ఆరు నెలల నుంచి స్పెషల్ ఆఫీసర్ వ్యవస్థ నడుస్తున్నప్పటికీ స్పెషల్ ఆఫీసర్ అందుబాటులో లేకపోవడం మరియు పురపాలక సంఘం గత పాలక వర్గంపై ఆధారపడే విధానాన్ని ఖండిస్తున్నాం. స్పెషల్ ఆఫీసర్ కనీసం వారంలో ఒక రోజైనా మణికొండలో ప్రజా అవసరాల కోసం ఉండాలని డిమాండ్ చేస్తున్నాం. వీధి శునకాలు నుంచి ప్రజలకు రక్షణ కల్పించడం మరియు వాటి సంరక్షణ కొరకు షెల్టర్ హోమ్ నిర్మించడంపై చర్యలు చేపట్టకపోవడం విచారకరం. అధ్వానంగా తయారైన రోడ్లను మరియు ట్రైల్స్ గేటెడ్ కమ్యూనిటీ ఎదురుగా ఉన్న బాక్స్ డ్రెయిన్ మరియు రోడ్డును ప్రజావసరాలకు అందుబాటులోకి తీసుకు రానందుకు తీవ్ర నిరసన తెలియ జేస్తున్నాం. మణికొండ ముఖ్య కూడల్లలో ట్రాఫిక్ సమస్య పరిష్కరించ డానికి చర్యలు చేపట్టకపోవడం దురదృష్టకరం. ప్రస్తుత కాలమాన ప్రకారం క్లౌడ్ బర్స్ట్ లేక వాతావరణ మార్పుల కారణంగా కుండపోత వర్షాలు పడితే ప్రస్తుతం ఉన్న డ్రైనేజీ వ్యవస్థ సరిపోదు. కావున మణికొండకు పూర్తిస్థాయిలో మురుగునీటి నిర్వహణ వ్యవస్థను నెల కొల్పాల్సిన అవసరం ఎంతైనా ఉన్న దరిమిలా పూర్తిస్థాయి మురికినీటి వ్యవస్థను నెలకొల్పాలని డిమాండ్ చేస్తున్నాం, తదనంతరం మునిసిపల్ అధికారి మేనేజర్ శ్రీధర్ ను స్థానిక భారత రాష్ట్ర సమితి నాయకులు పెద్దఎత్తున కలసి వినతి పత్రం అందజేయడం జరిగినది.

# గండిపేట్ కాండూట్ పైప్ లైన్ మరమ్మత్తులు చేసిన జలమండలి.




**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 18 జూలై 2025.** భారత రాష్ట్ర సమితి పార్టీ మణికొండ మునిసిపాలిటీ నాయకులు గండిపేట్ కాండూట్ పైప్ లైన్ ద్వారా వృధాగా నీరు కారుతున్న విషయాన్ని గత కొన్ని నెలలుగా పలుమార్లు జలమండలి అధికారుల దృష్టికి తేవడం, అందు కొరకు తలపెట్టిన నిరసన కార్యక్రమం చేపట్టిన వెంటనే పర్యవసానంగా హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ వారు ప్రజా సౌకర్యార్థం దిద్దుబాటు చర్యలు చేపట్టడం సంతోషకరం. ఈ సమస్య పరిష్కారం కొరకు శ్రమకు మించి చూపిన ఔత్సాహిక సామాజిక కార్యకర్త చార్టెడ్ అకౌంటెంట్ పునీత్ తివారికి, మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులకు, హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ అధికారులకు, మున్సిపల్ అధికారులకు మరియు ముఖ్యంగా మీడియా మిత్రులందరికీ మనసారా ధన్యవాదములు తెలుపుకుంటూ మున్ముందు ఇలాగే అన్ని విషయాలలో సహకరించాలని కోరుకున్న మణికొండ బి.ఆర్.ఎస్ పార్టీ నాయకులు.

## అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్ లారీల స్వాధీనం

## జోగిపేట సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ పి,పాండు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 18, (ప్రజాబలం )** సంగారెడ్డి జిల్లా: అందోల్- జోగిపేట, మున్సిపాలిటీ పరిధిలోని బైపాస్ రోడ్డు సమీపంలో అందోల్ గ్రామ శివారులోని, నూతనంగా చేస్తున్న వెంచర్ లోకి, అక్రమంగా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్ లారీలను, స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు, జోగిపేట పట్టణ ఎస్సై పి,పాండు, తెలిపారు, చట్ట విరుద్ధంగా మట్టి తరలిస్తున్న నాలుగు టిప్పర్లతో సహా, వీటి నలుగురు డ్రైవరులు, మల్లేష్,లక్ష్మణ్, దేవానంద్, శివాజీ,లను అరెస్టు చేసి రిమాండ్ చేసి కేసు దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.....

# ప్రభుత్వ ఆసుపత్రుల్లో రోగులకు మెరుగైన సేవలు అందించాలి

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

## జిల్లా కలెక్టర్ ప్రావీణ్య

## అధికారులకు పలు సూచనలు



**అందోల్ నియోజకవర్గం ప్రతినిధి జులై 18 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా :** అందోల్ నియోజకవర్గం పరిధిలో గల మునిపల్లి మండల కేంద్రంలోని, ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని, జిల్లా కలెక్టర్ ప్రావీణ్య, ఆకస్మిక తనిఖీ నిర్వహించారు, ఈ సందర్భంగా ఆసుపత్రిలోని రోగులకు అందుతున్న, వైద్య సేవలపై ఆరా తీశారు, ప్రతి ఒక్క రోగికి మెరుగైన వైద్య సేవలు, అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు, ఆస్పత్రిలో జ్వరం, వ్యాక్సినేషన్, సర్వేను పరిశీలించి, మెడికల్ స్టాక్ వివరాలు అడిగి తెలుసుకున్నారు, అనంతరం మునిపల్లి తహసిల్దార్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు, అనంతరం మండలంలో భూభారతి ప్రోగ్రెస్, కొత్త రేషన్ కార్డుల మంజూరు, ఇందిరమ్మ ఇండ్ల ప్రోగ్రెస్ పై, మునిపల్లి తహసిల్దార్, ఎంపీడీవోలతో, సమీక్ష నిర్వహించారు, అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, భూభారతి రెవెన్యూ సదస్సులో తీసుకున్న దరఖాస్తులను, పరిశీలించి క్షేత్రస్థాయిలో విచారణ చేసి, ధ్రువీకరణ పూర్తి చేసి, దరఖాస్తులను త్వరితగతిన పరిష్కారం చేయాలని అధికారులను ఆదేశించారు, ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను వేగవంతం చేయాలని వారికి సూచించారు, ఈ సందర్భంగా కలెక్టర్ తహసిల్దార్ కార్యాలయం ఆవరణలో మొక్కలు నాటారు, హరితహారం లక్ష్యాన్ని చేరుకోవాలని, నాటిన ప్రతి మొక్కను, సంరక్షించేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా అధికారులకు కలెక్టర్ సూచించారు, ఈ కార్యక్రమంలో తహసిల్దార్ ఆశాజ్యోతి, వైద్య సిబ్బంది సంబంధిత అధికారులు పాల్గొన్నారు.....

# అమెరికాలో ప్రతిభను చాటిన తెలుగు యువ శాస్త్రవేత్త

## TACA అవార్డు విజేత | TxDOT ప్రాజెక్టుల్లో కీలక పాత్ర




హైదరాబాద్ లో జన్మించి పెరిగిన డాక్టర్ జ్యోతి నరసింహ సాయి నితేష్ కామిశెట్టి, యువవయస్సులోనే శాస్త్రీయ పరిశోధనలో గొప్ప ప్రతిభను చాటుతూ అంతర్జాతీయ గుర్తింపును పొందిన తెలుగు యువ శాస్త్రవేత్తగా నిలిచారు.

నితేష్, హైదరాబాద్ లోని గోకరాజు రంగారాజు ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ (GRIET) నుండి సివిల్ ఇంజినీరింగ్ లో బి.టెక్ పూర్తి చేసి, ఆపై GATE 2012లో దేశవ్యాప్తంగా 760వ ర్యాంకు సాధించి నేషనల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (Nlb), వారంగల్ లో పీజీ చేసి, అదే సంస్థలో సివిల్ ఇంజినీరింగ్ విభాగంలో అత్యంత తక్కువ వయస్సులో పీహెచ్ పూర్తిచేశారు.

అయన పరిశోధన ప్రధానంగా రిసైకిల్డ్ అగ్రిగేట్స్, స్టీల్ ఫైబర్స్ మరియు Self-Compacting Concrete (SCC) పై ఆధారపడింది. ఫైనైట్ ఎలిమెంట్ విశ్లేషణ (ATENA Software), SEM, XRD వంటి ఆధునిక పద్ధతులను వినియోగించి టోర్డనల్ బిహేవియర్ పై లోతైన అధ్యయనం చేశారు.

Texas State University TxDOT (Texas Department of Transportation) కు సంబంధించిన పలు ప్రాజెక్టుల్లో ప్రధాన పరిశోధకుడిగా పనిచేస్తున్నారు. ముఖ్యంగా, Early-Age Cracking తగ్గించే Overlay Mix Designs, జియోపాలిమర్ కాంక్రీట్, Rapid Hardening Cement, Fly Ash, Slag » Fiber Reinforced Concrete శాస్త్రీయ పరిష్కారాలపై పని చేస్తున్నారు.

, 20235 %Texas Aggregates and Concrete Association (TACA) సంస్థ నుండి ప్రతిష్ఠాత్మకమైన %Concrete Innovation Award% ను అందుకున్నారు. ఇది కాంక్రీట్ పరిశోధనలో అత్యుత్తమతకు ఇచ్చే గౌరవం.

నితేష్ ఇప్పటి వరకు అంతర్జాతీయ స్థాయిలో 10 పరిశోధనా పత్రాలను ప్రచురించారు. వాటికి గణనీయమైన %citations% లభించి, శాస్త్రీయ సమాజంలో ఆయన పరిశోధన ప్రాముఖ్యతను చాటుతున్నాయి.

నితేష్ మాట్లాడుతూ సందర్భంగా NITలో చేసిన పీహెచ్డీ నా పరిశోధనా జీవితానికి దిక్సూచి లాంటిది. %ఇఃణూ% ప్రాజెక్టులు నా విజ్ఞానాన్ని ప్రాక్టికల్ సొల్యూషన్స్ వైపు తీసుకెళ్తున్నాయి. చిన్న

వయసులో ఇలా అర్హతలు సాధించడం యువతకు ప్రేరణనివ్వాలనే నా ఆశ" అన్నారు.

అలాగే, ఆయన తన పీహెచ్డీ ప్రయాణం, అభ్యాసం తర్వాత అవకాశాల పై విశ్లేషణాత్మకంగా పంచుకున్న వీడియో VG Academy YouTube%ఛానెల్ లో అందుబాటులో ఉంది.

తన విద్యా స్థాయి, పరిశోధనా కృషి, అమెరికాలో అందుకున్న అవార్డులుall కలిపి నితేష్ ప్రయాణం తెలుగు యువ శాస్త్రవేత్తలకు ఒక మార్గదర్శిగా నిలుస్తోంది.

## గురుకుల పాఠశాలలో టైం టేబుల్ మార్చాలి

## ఉపాధ్యాయులకు పదోన్నతుల షెడ్యూల్ ఇవ్వాలి

## టిఎస్ యు టిఎఫ్ సంగారెడ్డి



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 18(ప్రజాబలం)** సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/టీఎస్ యుటిఎఫ్ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా శుక్రవారం నాడు సంగారెడ్డి పట్టణంలోని బీసీ రెసిడెన్షియల్ మరియు మైనారిటీ రెసిడెన్షియల్ ఇతర పాఠశాలలను సందర్శించడం జరిగింది,ఈ సందర్భంగా టిఎస్ యుటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి.సాయిలు మాట్లాడుతూ గురుకుల పాఠశాలల్లో విద్యార్థులను ఒత్తిడికి గురి చేసే విధంగా టైం టేబుల్ ఉన్నందున వెంటనే టైం టేబుల్ మార్చాలని, పనిచేస్తున్న ఉపాధ్యాయులకు హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని, నైట్ డ్యూటీ చేసిన టీచర్లకు తెల్లవారి ఉదయమే విధుల నుండి సెలవు తీసుకునే అవకాశం కల్పించాలని,పాఠశాలల్లో వార్డెన్ మరియు కేర్ టేకర్ పోస్టులు మంజూరు చేయాలని, హెల్త్ కార్డ్స్ ఇవ్వాలని డిమాండ్ చేశారు,ప్రభుత్వ పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత తీర్చడానికి గతంలో మిగిలిపోయిన 700 పైచిలుకు హెడ్మాస్టర్ పోస్టులను మరియు ఖాళీగా ఉన్న సబ్జెక్టు టీచర్ల పోస్టులను పదోన్నతుల ద్వారా వెంటనే భర్తీ చేయాలని, సంబంధిత పదోన్నతుల షెడ్యూల్ వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఉపాధ్యాయుల పెండింగ్ బిల్లులను వెంటవెంటనే మంజూరు చేయాలని, జీవో నెంబర్ 25 ప్రకారం చేస్తున్న సర్దుబాటు సరైన విధంగా లేనందున జీవో నెంబర్ 25 ను మార్చాలని,40 మంది విద్యార్థుల సంఖ్య దాటిన పాఠశాలలకు ఐదు మంది టీచర్లను కేటాయించాలని,పి ఆర్ సి నివేదికను వెంటనే బహిర్గతపరిచి సంఘాలకు చర్చలకు పిలిచి పిఆర్సి అమలకు చొరవ తీసుకోవాలని, ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు సిపిఎస్ విధానం రద్దు చేసి పాత పెన్షన్ పథకాన్ని పునరుద్ధరించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు,ఈ కార్యక్రమంలో టిఎస్ యుటిఎఫ్ సంగారెడ్డి మండల ఉపాధ్యక్షులు ఎ.బసవరాజ్ ఆయా పాఠశాలల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసిని అందజేసిన మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 18 :** వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసిని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. శుక్రవారం ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ డిసిసి అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ మాట్లాడుతూ...మంచిర్యాల నియోజకవర్గ శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అన్నా నాకు ఆపద ఉంది అనగానే నేనున్నాను అనే భరోసానిస్తూ కన్నెపల్లి గ్రామానికి చెందిన లశెట్టి సుజాత అనారోగ్యం కారణంగా హైదరాబాదులోని నిమ్స్ ఆస్పత్రిలో చేరడం జరిగింది. అందుకు గాను వారి కుటుంబ సభ్యులకు ఈరోజు వైద్య చికిత్స నిమిత్తం ఎల్ఓసిని మంచిర్యాల జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖమ్మ చేతుల మీదుగా అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో కంన్నెపల్లి గ్రామ నాయకులు చుంచు నగేష్,నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## గ్రీన్ జోన్,ఆరెంజ్ జోన్ లో వచ్చే పరిశ్రమలు ఏర్పాటు చేస్తాం

### టిజిఐఐసి జోనల్ మేనేజర్



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సదాశివపేట్/** మండల పరిధిలోని ఆరూర్ గ్రామంలో టిజిఐఐసి శాఖ ఆధ్వర్యాంలో ఏర్పాటు చేయబోయే పారశ్రామిక పార్కు కొరకు సర్వే. నెం. 224, 263 మరియు 268 లలో విస్తీర్ణం 193.14 ఎకరాలకు ప్రాథమిక ప్రకటన జూన్ 18,2025 నాడు జారీ అయినది. ఇట్టి సందర్భంగా భూసీకరణ చట్టం%-% 2013 లోని సెక్షన్ 11(2) ప్రకారం ఆరూర్ గ్రామంలో ప్రజాభిప్రాయ సేకరణకు గ్రామసభ నిర్వహించడం జరిగింది,ఇట్టి గ్రామసభకు భూసేకరణ అధికారి మరియు సంగారెడ్డి రెవెన్యూ డివిసిజనల్ అధికారి అధ్యక్షత వహించారు ఈ కార్యక్రమంలో టిజిఐఐసి జోనల్ అధికారి,తహశీల్దార్,సదాశివపేట్ మరియు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది, గ్రామ పంచాయతీ కార్యదర్శి,ఆరూర్ మరియు గ్రామ రైతులు పాల్గొనడం జరిగింది,ఇట్టి సభలో గ్రామ ప్రజాప్రతినిధులు మరియు రైతులు తమ అభిప్రాయాలను తెల్పడం జరిగింది,రైతులకు సంతృప్తికరంగా సమ్మతమైన నష్ట పరిహారం చెల్లించాలని కాలుష్యరహిత పరిశ్రమలను మాత్రమే ఏర్పాటు చేయాలని గ్రామ అవసరాలకు అదనంగా దేవాలయాలు, పాఠశాల, స్మశాన వాటిక, ఇతర అవసరాలకు కొంత భూమి కేటాయించాలని కోరడం జరిగింది,సాగులో ఉన్న భూములను మినాహాయించాలని విన్నపించారు,పై విషయాలపై టిజిఐఐసి జోనల్ మేనేజర్ మాట్లాడుతూ గ్రీన్ జోన్,ఆరెంజ్ జోన్ లో వచ్చే పరిశ్రమల ఏర్పాటు చేస్తామని, తయారీ ఎంఎస్ఎంఇ పరిశ్రమల ఏర్పాటు చేస్తామని,యువతకు వారి సమర్థాన్ని బట్టి అవకాశాలు కల్పిస్తామని తెలిపారు,ఇట్టి విషయాలపై భూసేకరణ అధికారి మరియు ఆర్డీఓ సంగారెడ్డి వివరణ ఇచ్చారు,భూములు కోల్పోతున్న రైతులకు నష్టపరిహారం విషయంలో వారికి న్యాయమైన పరిహారం దక్కడానికి కృషి చేస్తామని తెలిపారు, గ్రామ అవసరాలకొరకు భూమి కేటాయించడం గురించి పరిశీలిస్తామని తెలిపారు,అదేవిధంగా కాలుష్య రహిత పరిశ్రమలు మాత్రమే ఏర్పాటు చేస్తామని అట్టి పరిశ్రమలో స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గ్రామస్తులకు అవగాహన కల్పించారు,ఆర్డీఓ, సంగారెడ్డి రవీందర్ రెడ్డి మాట్లాడుతూ రైతుల సమ్మతి మేరకే భూసేకరణ జరుగుతుందని,ఎటువంటి మధ్యవర్తులకు అవకాశం ఇవ్వద్దని గ్రామ అభివృద్ధికి గ్రామస్తులు సహకరించాలని,ఏ సందేహాలున్న రెవిన్యూ,టిజిఐఐసి అధికారులను సంప్రదించవచ్చని వివరించారు.



## అమ్మవారి దయా అందరిపైనా ఉండాలి: జిల్లా న్యాయమూర్తి

### సంగారెడ్డి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బోనాల పండుగ



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 18(ప్రజాబలం)సంగారెడ్డి జిల్లా:సంగారెడ్డి/**బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఎఫ్ ఆర్ ఎస్ లోని అమ్మవారికి బోనాల సమర్పించారు, కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి భవాని చంద్ర హాజరయ్యారు,విష్ణువర్ధన్ రెడ్డి మరియు మహిళా ప్రతినిధి మంజులా రెడ్డి నాయకత్వంలో జరిగాయి,ఈ కార్యక్రమంలో ఇతర జిల్లా న్యాయమూర్తులు మెజిస్ట్రేట్లు శ్రీమతి సునీత రవీందర్ రెడ్డి లావణ్య బాల్రెడ్డి మరియు మెజిస్ట్రేట్లు పాల్గొన్నారు,ఈ సందర్భంగా సంఘ సభ్యులు ఎఫ్ఆర్ఎస్ లోని అమ్మవారికి బోనాలు సమర్పించారు,అనంతరం జిల్లా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ ఈ సంవత్సరం అమ్మవారి దయవల్ల అందరూ సుఖ శాంతులతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు,ఈ కార్యక్రమంలో సంఘ కార్యదర్శి బి మహేష్ ఉపాధ్యక్షులు,భూపాల్ రెడ్డి తో పాటు పలువురు మహిళా న్యాయవాదులు న్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఇబ్బందులు లేకుండా సౌకర్యాలు కల్పించాలి

### జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్





**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి జూలై 18 :** ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా పూర్తి స్థాయిలో సౌకర్యాలు కల్పించి నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని బెల్లంపల్లి మండల కేంద్రంలోని కస్తూరిభా గాంధీ బాలికల విద్యాలయం,తెలంగాణ ప్రభుత్వ రెసిడెన్షియల్ పాఠశాల,బాలుర జూనియర్ కళాశాల(ఇ/మీ) లను మండల పరిషత్ అభివృద్ధి అధికారి మహేందర్,జాడి పోచయ్య లతో కలిసి సందర్శించి విద్యార్థులకు అందిస్తున్న ఆహారం నాణ్యత, త్రాగునీరు,వంటశాల, భోజనశాల,వసతి గృహంలో వసతులు,పడకలు,మూత్రశాలలు, గదులను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థులకు సకల సౌకర్యాలను కల్పించడం జరిగిందని తెలిపారు. ప్రతి పాఠశాలలో త్రాగునీరు, విద్యుత్,మూత్రశాలలు, ప్రహారీగోడ,వంటశాల ఇతర అన్ని మౌళిక,సదుపాయాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. మెనూ ప్రకారం విద్యార్థులకు సకాలంలో పౌష్టికాహారాన్ని అందించాలని,ఆహారం తయారీ సమయంలో నిబంధనలు పాటించాలని,తాజా కూరగాయలు,నాణ్యమైన నిత్యవసర సరుకులను వినియోగించాలని,శుద్ధమైన త్రాగునీటిని అందించాలని తెలిపారు.విద్యార్థుల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించాలని, వర్షాకాలం కావడంతో పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణ పకడ్బంధీగా చేపట్టాలని తెలిపారు.పాఠశాలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని,బడి బయట పిల్లలు,మధ్య బడి మానివేసిన పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులతో మాట్లాడి తిరిగి పాఠశాలకు వచ్చే విధంగా ఉపాధ్యాయులు కృషి చేయాలని తెలిపారు.6,7వ తరగతుల విద్యార్థులతో మాట్లాడి వారి పఠనా సామర్థ్యాలను పరిశీలించారు.పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, అందిస్తున్న పోషక ఆహారంపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.నూతనంగా నిర్మిస్తున్న భవన నిర్మాణ పనులను వేగవంతం చేసి త్వరగా పూర్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. విద్యార్థులకు అర్థమయ్యే రీతిలో నాణ్యమైన విద్యాబోధన అందించాలని, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సత్వరమే పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. అనంతరం అమృత్ 2.0 పథకంలో భాగంగా కొనసాగుతున్న నీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. మిషన్ భగీరథతో పాటు అమృత్ 2.0 పథకం క్రింద నివాసాలకు త్రాగునీరు అందించే విధంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. మున్సిపల్ కార్యాలయాన్ని సందర్శించి మున్సిపల్ పరిధిలో కొనసాగుతున్న అభివృద్ధి పనుల పురోగతిని పరిశీలించారు.ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు,ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా అభివృద్ధికి సంకల్పబద్ధంగా చర్యలు దిశ సమావేశంలో ఈటెల రాజేందర్







**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జూలై 18:** కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అమలు పరుస్తూ బలహీనవర్గాల ప్రజలకు చేయూత నందించడంతో పాటు, జిల్లాను అభివృద్ధి దిశగా నడిపించడమే కాకుండా సమస్యలను చర్చించడానికి కాకుండా పరిష్కరించడానికి సమావేశమవ్వాలని మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు.

మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ కమిటీ దిశ సమావేశానికి మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ సభ్యులు, జిల్లా అభివృద్ధి సమన్వయ మరియు పర్యవేక్షణ దిశ కమిటీ ఛైర్మన్ ఈటెల రాజేందర్ హాజరై అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి కమిటీ సభ్యులు మేడ్చల్ ఎంఎల్ఎ మల్లారెడ్డి, మల్కాజిగిరి ఎంఎల్ఎ మర్రిరాజశేఖర్ రెడ్డి, ఉప్పల్ ఎంఎల్ ఎ బండారి లక్ష్మారెడ్డి, మెంబరు సెక్రటరీ జిల్లా కలెక్టరు మను చౌదరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఛైర్మన్ ఈటెలరాజేందర్ జిల్లాలోని అన్ని శాఖల ద్వారా కేంద్ర, రాష్ట్ర పథకాల అమలును, పురోగతిని సమీక్షించారు. జిల్లాలో సంక్షేమ శాఖల వారీగా నిర్వహిస్తున్న పథకాల లబ్దిదారుల ఎంపికలో పారదృకత పాటించాలన్నారుఅధికారులు చేసే పనుల ద్వారా వ్యవస్థ పై ప్రజలకు విశ్వాసం కల్పించాలన్నారు. ఎక్కువగా పరిష్కారం కాని సమస్యల పై దృష్టి కేంద్రీకరించి పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పథకాలు అనే వ్యత్యాసం చూపకుండా ప్రజలకు సత్ఫలితాలు చేకూరేలా చూడాలన్నారు. జిల్లాలోని జవహార్ నగర్, బాలాజీ నగర్ లలో డబుల్ బెడ్ రూం ఇళ్ల సముదాలలో త్రాగునీరు, విద్యుత్తు,రోడ్లు,రవాణ, డ్రైనేజీ వంటి మౌళిక వసతుల కొరత ఉన్నదని, అక్కడ నివసించే ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఛైర్మన్ కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. వారికి అన్ని సౌకర్యాలు కల్పించేందుకు వీలైనంత త్వరగా చర్యలు తీసుకోవాలన్నారు. అదేవిధంగా డబుల్ బెడ్ రూం ఇళ్ల దగ్గర ఒక అంగన్ వాడీ సెంటర్, వైద్య సదుపాయం కల్పించాలన్నారు.

జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ద్వారా మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టం పథకం ద్వారా జీల్లాలో గ్రామణ పేదలకు 17911జాబ్ కార్డులు అందించి 19322 మందికి రూ. 10.89 లక్షల వేతనలు అందించామని డిఆర్డిఎ ఇంఛార్జి పిడి కాంతమ్మ వివరించారు. దీన్ దయాల్ అంత్యోదయ యోజన జాతీయ గ్రామీణ జీవనోపాధుల మిషన్ కింద 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో మొత్తం 3498 ఎస్ హెచ్ జి గ్రూపుల ద్వారా 821 యూనిట్లకు 4930.79 కోట్ల లక్ష్యం కాగా జూలై 2025 నాటికి 618యునిట్లకు గాను 38.85 కోట్లతో 75.27 శాతం లక్ష్యాన్ని సాధించామన్నారు. దీన్ దయాళ ఉపాధ్యాయ గ్రామీణ కౌశల్యయోజన క్రింద జిల్లాలో ఇప్పటి వంకు 2598 మంది అభ్యర్థులకు వివిధ కోర్సులలో శిక్షణ అందించి 1804 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించడం జరిగిందిన్నారు.

జాతీయ సామాజక సహాయ పథకం కింద వృద్దాప్య, వితంతు, వికలాంగుల వంట 11 కేటగిరిలకు గాను కేంద్ర ప్రభుత్వం ద్వారా ప్రతి నెల 1,42,873 మంది కి రూ. 34,43,43,184/- ఫించన్లు అందించడం జరుగుతుందన్నారు. జిల్లాలో ఇప్పటి వంకు పపూరైన ప్రధాన మంత్రి ఆవాస్యోజన పథకం కిందరెండు పడక గదులు ఇళ్ల నిర్మాణంలో 30068 పూర్తి కాగా, అందులో 29094 ఇళ్లను లబ్దిదారులకు కేటాయించడం జరిగిందని, ఇంకా 974 ఇళ్లు కేటాయించవలసి ఉన్నాయన్నారు. జాతీయ పట్టణ జీవనోపాధ మిషన్ కింద మెప్మా ద్వారా పట్టణ పేదల పేదరికం తగ్గించేందుకు వీధి వ్యాపారాల పథకం లో 3273 మందికి ఉపాధికల్పించడం జంగిందన్నారు.

సమగ్ర శిక్షా అభియాణ్ పథకం కింద జల్లాలో 507 ప్రాథమిక, ప్రాథమికోన్నత, ఉన్నత పాఠశాలలలో 87,054 మంది విద్యార్థులు చదువుతున్నారని వీరికి మధ్యాహ్న భోజనుం, యూనిఫాం అందంచడం జరుగుతుందన జిల్లా విద్యాశాఖ అధాకారి తెలిపారు.

జిల్లాలోని వివిధ శాఖల పథకాల పురోగతి వివరాలు తెలిపిన అనంతరం ఛైర్మన్ వారి వారి శాఖలకు సంబంధించిన సలహాలు సూచనలు అందజేస్తూ ఏలాంటి సమస్యలు ఉన్న కలెక్టరు ద్వారా తన దృష్టికి తీసుకురావాలని, అవసరమైన నిధులకు, పనులకు ప్రతిపాదనలు సమర్పించాలని జల్లా అధకారులకు సూచించారు. అదే విధంగా ప్రభుత్వ పథకాల ద్వారా ప్రతి పేదవారికి లబ్ది చేకూర్చేందుకు జల్లాయంత్రాంగం అన్ని వేళల కృషి చేయాలని అందుకు అవసరమైన పూర్తి సహాకారం అందిస్తామని ఛైర్మన్ ఈటెల రాజేందర్ తెలిపారు. ఎంపల్ఎలు తమ తమ నియోజకవర్గాల సమస్యలను ఛైర్మన్, కలెక్టరు దృష్టికి తెస్తూ తగిన సలహాలను సూచనలను వివరించారు. ప్రజా ప్రతినిధుల సలహాలను, సూచనలను తప్పక పరిగణిస్తూ, సమస్యలను పరిష్కరిస్తామని జిల్లాను అభివృద్ధి దిశలో ముందుకు తీసుకెళతామని జిల్లా కలెక్టరు మను చౌదరి తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి విద్యా ఉద్యోగాల్లో ముందుండాలి

### విద్యార్థులు ఉన్నత శిఖరాలకు ఎదగాలి

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 18 :** ప్రతి విద్యార్థి ఉన్నత శిఖరాలకు ఎదగాలని, విద్య ఉద్యోగాల్లో ముందుండాలని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి అజ్మీరా పురుషోత్తం నాయక్ పేర్కొన్నారు.శుక్రవారం పట్టణంలోని మోడల్ డిగ్రీ కళాశాలలో చదువుతున్న విద్యార్థినిలకు చదువు పట్ల ఆసక్తి కలిగించడానికి తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ...విద్యార్థులు అత్యంత శ్రద్ధ తో చదువుకుని మంచి స్థానం పొందాలని అన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధి గా వచ్చిన వెలగపూడి పాండురంగారావు హాజరై విద్యార్థులతో చదువుకోవడానికి అవసరమైన సూచనలు సలహాలు మెలకువలు తెలియజేశారు.కష్టపడి చదువుకున్నట్లయితే మిగతా జీవితమంతా సుఖంగా బ్రతకవచ్చు అన్నారు.తప్పనిసరిగా ప్రతి విద్యార్థిని చదువుపై ఇష్టంతో ప్రతిరోజు క్రమం తప్పకుండా అధ్యాపకులు బోధించిన అంశాలను చదవాలని సూచించారు. అంతేకాకుండా పాఠ్యాంశాలతో పాటు పోటీతత్వాన్ని పెంపొందించే ఇతర పుస్తకాలను చదవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వెల్ఫేర్ అధికారిని కేజీయారాణి,జి సూర్యకుమారి,బ్రహ్మజా, బొడ్డు శ్రీనివాస్,కొ%శీ%డు జనార్ధన్,ఎం.సుమన్ లు పాల్గొన్నారు.

### ఛత్తీస్‌గఢ్‌లో ఎన్‌కౌంటర్.. ఆరుగురు మావోయిస్టులు మృతి

ఛత్తీస్‌గఢ్ జూలై 18 ఛత్తీస్‌గఢ్ లోని నారాయణ్‌పూర్ జిల్లాలో మావోయిస్టుల కు, భద్రతాబలగాల కు మధ్య ఎదురుకాల్పులు జరుగుతున్నాయి. ఈ కాల్పుల్లో ఇప్పటికే ఆరుగురు మావోయిస్టులు మృతిచెందారు. సంబంధిత పోలీస్ అధికారులు ఈ విషయాన్ని మీడియాకు వెల్లడించారు.అంబూజ్‌మడ్ రీజియన్‌లోని అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలు ఉన్నాయని సమాచారం అందడంతో శుక్రవారం ఛత్తీస్‌గఢ్ పోలీసులు, భద్రతాబలగాలు కూంబింగ్ ఆపరేషన్ చేపట్టాయి. ఈ సందర్భంగా మధ్యాహ్నం మావోయిస్టులు తారసపడటంతో ఇరువర్గాల మధ్య ఎదురు కాల్పులు మొదలయ్యాయి.ఈ కాల్పుల్లో ఇప్పటివరకు ఆరుగురు మావోయిస్టులు మరణించారు. కాల్పులు ఇంకా కొనసాగుతున్నాయి.

## మృతురాలు కుటుంబానికి ఆర్థిక సహాయం



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి జూలై 18 ( ప్రజాబలం )** వికారాబాద్ జిల్లా: మర్పల్లి మండలం సీరిపురం గ్రామంలో బిజెపి కార్యకర్త మైసగళ్ల నర్సిములు గారి మాతృ మూర్తి స్వర్గస్తులైన విషయం తెలుసుకుని వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు .

మర్పల్లి మండల అధ్యక్షుడు రామేశ్వర్ రెడ్డి ఆదేశానుసారం బిజెపి మండల శాఖ తరుపున వారికి 5000 /- రూపాయలు బిజెపి నాయకులు అందచేశారు . ఈ కార్యక్రమంలోజంగం జైపాల్ నాగన్న, లక్ష్మన్ పాల్గొన్నారు

## నిరుద్యోగ యువతకు ఉచిత శిక్షణ కార్యక్రమం

### జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం



**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 18 :** జిల్లాలోని వెనుకబడిన తరగతులకు చెందిన నిరుద్యోగ యువతకు వెనుకబడిన తరగతుల స్టడీ సర్కిల్ ద్వారా గ్రూప్ 1,2,3,4, ఆర్.ఆర్.బి.,ఎస్.ఎస్.సి., బ్యాంకింగ్ రిక్రూట్మెంట్ ఫౌండేషన్ కోర్సులలో ఉచిత శిక్షణ అందించేందుకు అర్హత గల అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి అధికారి ఎ.పురుషోత్తం,బి.సి.స్టడీ సర్కిల్-ఆదిలాబాద్ సంచాలకులు జి.ప్రవీన్ కుమార్ ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు ఎస్.ఎస్.సి., ఇంటర్మీడియట్,డిగ్రీ ధృవపత్రాలు కలిగి ఉండాలని,కుల,ఆదాయ ధృవీకరణ పత్రాలు (01-01-2025 తరువాత జారీ అయి ఉండాలి), ఆధార్కార్డు కలిగి ఉండాలని,ప్రతి అభ్యర్థికి నెలకు స్టైఫండ్ క్రింద 1 వేయి రూపాయలు (బుక్ ఫండ్ సహా) చెల్లించబడుతుందని,ప్రతి నెల 75శాతం హాజరు ఉండి,గరిష్టంగా 5 నెలలు ఉండాలని తెలిపారు. డిగ్రీలో ఉత్తీర్ణత పొందిన శాతం,రిజర్వేషన్,సదరు స్టడీ సర్కిల్లో ఖాళీల ఆధారంగా ఎంపిక జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం రెగ్యులర్లో విద్య ఉన్నవారు,ఇప్పటి వరకు టి.జి.బి.సి.స్టడీ సర్కిల్ లో ఉచిత శిక్షణ పొందిన వారు, ఏదైనా ఉద్యోగంలో పని చేస్తున్న వారు అర్హులు కాదని తెలిపారు. అభ్యర్థులు ఆగస్టు 11వ తేదీ లోగా ఆన్లైన్లో %www.tgbcstudycircle.cgg.gov.in% వెబ్ సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవాలని, అభ్యర్థి తల్లిదండ్రులు వార్షిక ఆదాయం గ్రామీణ ప్రాంతాల వారికి 1లక్షా 50 వేల రూపాయలు,పట్టణ ప్రాంతాల వారికి 2 లక్షల రూపాయల లోపు ఉండాలని,మహిళలకు 33 1/3 శాతం,దివ్యాంగులకు శాతం,బి.సి.వర్గాల కేటాయింపు ఉంటుందని, ఎస్.సి15 శాతం,ఎస్.టి.5 శాతం,ఇతరులు (ఈ.బి.సి.,అనాథలు) 5 శాతం కల్పించడం జరుగుతుందని తెలిపారు. ఎంపికైన వారికి ఆగస్టు 25వ తేదీ నుండి 150 రోజుల పాటు శిక్షణ ఉంటుందని తెలిపారు. ఇతర వివరాలకు 08732-221280 నంబర్లో సంప్రదించాలని,ఆసక్తి, అర్హత గల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రధాన మంత్రి అవస్ యోజన కింద పేద ప్రజల కోసం మంజూరైనా ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు మార్చి ప్రజలను మోసం

### బిజెపి మండల అధ్యక్షుడు రవి గౌడ్





**ప్రజాబలం మంచిర్యాల నియోజకవర్గం రిపోర్టర్ జూలై 18 :** మంచిర్యాల జిల్లాలోని దండేపల్లి మండలంలోని కన్నెపల్లి గ్రామం లో మోదీ 11 సంవత్సరాల సూపరిపాలన సందర్భంగా గడప గడప కు పోయి బీజేపీ చేసిన అభివృద్ధి వివరించడం జరిగింది,ప్రధాన మంత్రి అవస్ యోజన కింద పేద ప్రజల కోసం మంజూరైనా ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు మార్చి ప్రజలను మోసం

బిజెపి మండల అధ్యక్షుడు రవి గౌడ్ అన్నారు.శుక్రవారం ఈ సందర్భంగా దండేపల్లి మండల అధ్యక్షుడు రవిగౌడ్ బందెల మాటాడుతూ...కాంగ్రెస్ అంటేనే 420 పార్టీ 6 గ్యారంటీ లు అని చెప్పి ఆటకెక్కించిడ్లు.తులం బంగారం అన్నారు ఎవరికి ఇవ్వలేదు.500 లకే సిలిండర్ అన్నారు అది పత్త లేదు.కన్నెపల్లి గ్రామం లో ప్రధాన మంత్రి అవస్ యోజన కింద పేద ప్రజల కోసం మంజూరైనా ఇండ్లను రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు అని పేరు మార్చి ప్రజలను మోసం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం.వచ్చే స్థానిక ఎన్నికల్లో బీజేపీ జెండా ఎగరావేయడమే మా ధ్యేయం అని అన్నారు.ఈ కార్యక్రమం లో పాల్గొన్నవారు.మాజీ ఉపసర్పంచ్ దుమ్మని సత్తయ్య,సీనియర్ నాయకులు గడికొప్పుల సురేందర్,సీనియర్ నాయకులు ఎంబడి దిలీప్,సొసైటీ డైరెక్టర్ ముత్తే మల్లేష్,బూత్ అధ్యక్షులు ముత్తే శ్రీనివాస్,బూత్ ప్రధాన కార్యదర్శి చుంచు వెంకటేష్, బూత్ కన్వీనర్ గంగాధరి సతీష్, గడికొప్పుల రవి తదితరుల పాల్గొన్నారు.

## వేములవాడ పట్టణంలో మళ్లీ మొదలైన భవనాల కూల్చివేత పనులు.



**వేములవాడ టౌన్, ( ప్రజాబలం ),** రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో రాజన్న ఆలయం ముందు నుండి బ్రిడ్జి వరకు గల దుకాణ సముదాయాలు, నివాస గృహాలను శుక్రవారం ఉదయం నుండి కూల్చివేత పనులను మొదలుపెట్టినరు. రహదారి విస్తరణలో కోర్టు స్టే ముగిసిన భవనాలను అధికారులు తొలగిస్తున్నారు. వేములవాడ ప్రధాన రహదారి విస్తరణలో 243 మంది నిర్వాసితులుగా గుర్తించిన అధికారులు. హైకోర్టును ఆశ్రయించి స్టేట్ పొందిన 84 మందిని మినహాయించి, మిగిలిన వాటిని గత నెల 16వ తేదీన కూల్చివేయడం జరిగింది. ఇందులో నలుగురు జూలై 23 వరకు కోర్టులో స్టే ఉండగా వారిని మినహాయించి 80 మంది భవనాలను అధికారులు శుక్రవారం ఉదయం నుండి కూల్చి వేస్తున్నారు. భారీ పోలీసు బందోబస్తు మధ్య ప్రధాన రహదారి భవనాల కూల్చివేతలు జరుగుతున్నాయి.

## నిఘా నేత్రం నీడలో కిష్టంపేట గ్రామం.

### నేరాల నియంత్రణ, కేసుల చేదనలో సీసీ కెమెరాల పాత్ర కీలకం.

### గ్రామాలలో అనుమానిత వ్యక్తుల సమాచారం పోలీసు వారికి అందించాలి.

### సీసీ కెమెరాల ఏర్పాటుకు గ్రామ ప్రజలు ముందుకు రావడం అభినందనీయం.

### రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.











**రాజన్న సిరిసిల్ల ప్రతినిధి, చందుర్తి, ( ప్రజాబలం ),** శుక్రవారం రోజున రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని కిష్టంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన 09 సీసీ కెమెరాలను, పోలీస్ అధికారులు, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులతో కలిసి ప్రారంభించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే.

ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడానికి గ్రామస్తులు ముందుకు రావడం అభినందనీయమని, మిగిలిన గ్రామ ప్రజలు కూడా స్వీయ రక్షణ కోసం గ్రామాలలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. సీసీ కెమెరాల వల్ల ఎన్నో ఉపయోగాలు ఉన్నాయని, గ్రామంలో ఏ చిన్న సంఘటన జరిగినా సీసీ కెమెరాలు ద్వారా వెంటనే తెలుసుకోవచ్చని, గ్రామాలలో సీసీ కెమెరాలు మరింత భద్రత కల్పిస్తాయని, సీసీ కెమెరాల ద్వారా ఈ మధ్యకాలంలో చాలా కేసులు చేదించడం జరిగింది అని తెలిపినారు. కేసుల చేదన సమయంలో సీసీ కెమెరాలు సాక్ష్యంగా ఉపయోగపడతాయని తెలిపారు. గ్రామంలో రాత్రింబవళ్లు 24 గంటలు ప్రజలకు రక్షణగా నిలుస్తాయని, పోలీస్ స్టేషన్ పరిధిలోని సీసీ కెమెరాలు లేని గ్రామాల ప్రజలు సీసీ కెమెరాలు ఏర్పాటు గురించి ముందుకు వచ్చి పోలీస్ శాఖకు సహకరించాలని కోరారు. ప్రతి ఒక్కరు సీసీ కెమెరాలు ఏర్పాటుకు ముందుకు రావడం ద్వారా నేర రహిత సమాజ నిర్మాణం సాధ్యమని ఆయన అన్నారు. గ్రామాలలో అనుమానంగా సంచరించే వ్యక్తుల సమాచారం, గ్రామాల్లో అసాంఘిక కార్యకలాపాల సమాచారం పోలీసువారికి అందించాలన్నారు. ప్రజలు, యువకులు ప్రతి ఒక్కరు ట్రాఫిక్, రోడ్డు భద్రత నియమ నిబంధనలు పాటించాలన్నారు.

సనుగుల గ్రామంలో గల గోవిందరాజుల స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించిన జిల్లా ఎస్పీ.

ఎస్పీ వెంట సి ఐ వెంకటేశ్వర్లు, ఎస్సై రమేష్, గ్రామ ప్రజలు, ప్రజా ప్రతినిధులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వార్షిక తనిఖీల్లో భాగంగా చందుర్తి సర్కిల్ కార్యాలయం, పోలీస్ స్టేషన్ తనిఖీ.

### పారదర్శకంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలి.

### రౌడీ షీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలి.





**రాజన్న సిరిసిల్ల జిల్లా, చందుర్తి, ( ప్రజాబలం ),** పోలీస్ అధికారులు, సిబ్బంది పారదర్శకంగా వ్యవహరిస్తూ ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని, స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీషీటర్ల ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పీ అధికారులకు సూచించారు.

పోలీస్ స్టేషన్ తనిఖీల్లో భాగంగా పోలీస్ సిబ్బంది నిర్వహించిన పరేడ్, కిక్ ఆర్టికల్స్ తనిఖీలతో పాటు పోలీస్ స్టేషన్ రిసెప్షన్, సి సి టి ఎన్ ఎస్ విభాగాల పనితీరు, పలు రికార్డులను, పెండింగ్ కేసులు, కోర్టు కేసులు, ప్రస్తుతం దర్యాప్తులో ఉన్న కేసులపై రివ్యూ చేసి పోలీస్ స్టేషన్ అధికారులు, సిబ్బంది పనితీరు బేషుగ్గా ఉందని అభినందించిన జిల్లా ఎస్పీ.

చందుర్తి సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేసి సర్కిల్ ఇన్ఫర్మేషన్ బుక్, క్రైమ్ రికార్డ్, ప్రాపర్టీ రిజిస్టర్, పిటిషన్ రిజిస్టర్ లను పరిశీలించి, సర్కిల్ పరిధిలోని అన్ని పోలీస్ స్టేషన్లలో శాంతి భద్రతల పరిరక్షణకు ఆయన ఎస్ఐల గారి చర్యలు తీసుకోవాలని సిఐకి సూచించారు. తరచుగా సర్కిల్ పరిధిలోని పోలీస్ స్టేషన్లో తనిఖీ చేస్తూ సిబ్బంది పనితీరును పర్యవేక్షిస్తుండాలన్నారు.

ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉంటూ ప్రజలకు సమర్థవంతమైన సేవలందించాలని, గ్రామాల్లో తరచు పర్యటిస్తూ ప్రజలతో మంచి సంబంధాలు కొనసాగిస్తూ గ్రామాలలో జరిగే శాంతి భద్రతల విషయాలను ముందస్తుగా తెలిసేలా ఇన్ఫర్మేషన్ వ్యవస్థ ఏర్పాటు చేసుకోవాలన్నారు. స్టేషన్ పరిధిలోని రౌడీషీటర్లు, హిస్టరీ హీటర్ల పై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి పెట్రోలింగ్ సమయంలో సిబ్బంది, అధికారులు తనిఖీ చేస్తూ వారి కదలికలను ఎప్పటికప్పుడు గమనించాలని, చట్ట వ్యతిరేకమైన కార్యక్రమాలు నిర్వహించే వారిపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రజలకు యువతకు గంజాయి డ్రగ్స్ ఇతర మత్తు పదార్థాలపై నిగా కఠినతనం చేస్తూనే వాటి వలన కలుగు అనర్థాలపై, సైబర్ నేరాల నియంత్రణపై, చైతన్య పరచాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాల నివారణకు స్టేషన్ పరిధిలో వాహనాల తనిఖీలు, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపట్టాలన్నారు. పోలీస్ స్టేషన్ ఆవరణలో అధికారులతో కలిసి మొక్కలు నాటిన మాత్రం పోలీస్ అధికారులు, సిబ్బంది కోసం ఏర్పాటు చేసిన షటిల్ కోర్టు ప్రారంభించి వారితో కలిసి షటిల్ ఆడిన ఎస్పీ. ఎస్పీ వెంట సీఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు రమేష్, ప్రశాంత్ రెడ్డి, శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## ఏపీలో 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్ల నియామకం...

కడప( బ్రహ్మంగారిమఠం) ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏఎంసీ నియాకమాలపై కూటమి ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నది. 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లు నియామకం పూర్తి జాబితాను విడుదల చేసింది.తెలుగుదేశం పార్టీ నుంచి 53, జనసేన నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురికి చాన్స్ దక్కింది.సామాజిక సమీకరణాలు అనుసరించి కూటమి సర్కారు నిర్ణయం తీసుకున్నది.ఆంధ్రప్రదేశ్లోని కూటమి ప్రభుత్వం వ్యవసాయ మార్కెట్ కమిటీల (ఏఎంసీ) నియామకాలపై కీలక నిర్ణయం తీసుకుంది. మొత్తం 66 వ్యవసాయ మార్కెట్ కమిటీలకు చైర్మన్లను ఖరారు చేసింది. ఈ నియామకాల్లో టీడీపీ నుంచి 53 మంది, జనసేన పార్టీ నుంచి 9 మంది, బీజేపీ నుంచి నలుగురు చైర్మన్లుగా అవకాశం పొందారు.ఈ 66 చైర్మన్ పదవుల్లో సామాజిక వర్గాల ప్రాతినిధ్యాన్ని పరిగణనలోకి తీసుకున్నారు. బీసీ సామాజిక వర్గాల నుంచి 17 మంది, షెడ్యూల్డ్ కులాల (ఎస్సీ) నుంచి 10 మంది, షెడ్యూల్డ్ తెగల (ఎస్టీ) నుంచి ఐదుగురు, మైనారిటీల నుంచి ఐదుగురు చైర్మన్లుగా నియమితులయ్యారు. ఈ నియామకాలు రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీలను బలోపేతం చేయడంతో పాటు, స్థానిక నాయకత్వానికి అవకాశం కల్పించే లక్ష్యంతో జరిగాయి.ఈ చైర్మన్ల నియామకం ద్వారా వ్యవసాయ రంగంలో సమర్థవంతమైన నిర్వహణ, రైతులకు మెరుగైన సేవలు అందించేందుకు కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉన్నట్లు తెలిపింది.

Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com